
**వైదిక శాస్త్ర విజ్ఞాన సంపద** పేజి: 07 · **ఉడుపి** పేజి: 42 · **అందరికీ ఆరోగ్యం** పేజి: 56

MESSAGE OF THE ABSOLUTE WORLD FOR THE MODERN AGE

# హరే కృష్ణ వాణి

సంపుటి 1, సంచిక 5
అక్టోబర్ 2017, వెల: రూ. 25/-



# హరే కృష్ణ వాణి

సంపుటి 1 * సంచిక 5 * అక్టోబర్ 2017


## విశేషాలు


18 హరి కథామృతం
గోవర్ధన ఉత్సవము








34 ముఖచిత్ర కథనము
'బ్లూ వేల్' వద్దు
'బ్లూ బాయ్' ముద్దు
మానసిక పరిపుష్టి ఆవశ్యకతపై ప్రత్యేక కథనం

42 తీర్థ యాత్ర
ఉడుపి





07 వేదిక్ సైన్స్
వైదిక శాస్త్ర విజ్ఞాన సంపద



29 భక్త శిరోమణి
శ్రీల నరోత్తమ దాస ఠాకూర




04 **గురు ముఖ పద్మ వాఖ్య**
లౌకికవాద రాజ్యం

13 **ఆచార్యుల భాగవతోపన్యాసము**
**భగవంతుని నామం మోక్షానికి మార్గం**
శ్రీమద్భాగవతం 1.16.7

16 **ధారావాహిక - సువర్ణావతారం**
**శ్రీ చైతన్య మహాప్రభు బాల్యలీలలు**

22 **ఉపదేశ ఉపాఖ్యానం**
శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి సందేశాత్మక కథలు

24 **ఆబాల గోపాలం**
చిన్నారులతో చిన్ని కృష్ణుడు

28 **గీతోపదేశము**
శ్రీమద్భగవద్గీత 2.20

40 **బ్రహ్మ జిజ్ఞాస**
పాఠకుల ఆధ్యాత్మిక సందేహాలకు సమాధానాలు

50 **భాగవత కథలు**
పరీక్షిత్ మహారాజు


55 **కృష్ణామృతం**
మాల్పోవ

56 **అందరికీ ఆరోగ్యం**
**విశిష్ట ఔషధ గుణాల భాండారం గోమూత్రం**

58 **ప్రభుపాద స్మృతి**
శ్రీల ప్రభుపాదుల వారితో శిష్యుల మధుర జ్ఞాపకాలు

60 **సంపాదకీయం**
హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాదు
అధ్యక్షుల సందేశం

61 **గ్రంథ సమీక్ష**
'ఉత్తమ ప్రశ్నలు ఉత్తమ సమాధానాలు' సంక్షిప్త సమీక్ష

**అంకితం**

**ఆచార్య ఏ.సి. భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాద**
అంతర్జాతీయ హరే కృష్ణ ఉద్యమ సంస్థాపకాచార్యులు

# హరే కృష్ణ వాణి

హరే కృష్ణ ఉద్యమ వైదిక సారస్వత మాస పత్రిక


**ముఖ్య సంపాదకులు:** శ్రీ సత్య గౌర చంద్ర దాస (M.Tech, IIT Chennai)
అధ్యక్షులు, హరే కృష్ణ మూవ్‌మెంట్, హైదరాబాదు
**గౌరవ సలహాదారులు:** మహా విష్ణు దాస, నిష్కించన భక్త దాస
**ఉప సంపాదకులు:** బిందు మాధవ దాస (NIT-W), యజ్ఞేశ్వర దాస
**ఎడిటోరియల్ టీమ్:** సుదర్శన నరసింహ దాస (NIT-Calicut),
రాజా రామ దాస
**ప్రూఫ్ రీడింగ్:** ప్రేమ భక్తి దాస
**మీడియా కన్సల్టెంట్:** మందలపర్తి కిషోర్
**గ్రాఫిక్స్ / చిత్రాలు:** సతీష్, ప్రదీప్, గ్రాఫిక్స్ డిజైనింగ్ టీమ్
**సర్క్యులేషన్ మేనేజర్:** రాధాకృష్ణ మూర్తి (ఫోన్: 98495 88913)
**సంపాదక కార్యాలయ చిరునామా:** ప్రధాన సంపాదకుడు, హరే కృష్ణ వాణి మాస పత్రిక, హరే కృష్ణ మూవ్‌మెంట్, H.No. 8-2-684/250, MLA కాలనీ, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, హైదరాబాదు - 500034.
ఫోన్: 9133107700, ఈ-మెయిల్: harekrishnavani@gmail.com


**చందాదారులకు విజ్ఞప్తి:** 'హరే కృష్ణ వాణి' ఆధ్యాత్మిక పత్రిక ప్రతి మాసం ప్రచురించబడుతుంది. చందాదారులుగా కావాలనుకున్న వారు ఈ పత్రికలోని అభ్యర్థన పత్రాన్ని పూరించి పై చిరునామాకు పంపగలరు. చందాదారులు తమ చిరునామాను మార్చుకోవాలంటే పైన తెలుపబడిన దూరవాణి సంఖ్యను గాని లేదా ఈ-మెయిల్ ద్వారా గాని తెలుపగలరు.


Printed and Published by J. Veera Venkata Satyanarayana on behalf of Hare Krishna Movement. Printed at Sai Likhita Printers, #6-2-959/2, DB Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyderabad-04. Published at Hare Krishna Movement, H.No. 8-2-684/250, Road No. 12, Banjara Hills, Hyderabad - 34.
Editor - J. Veera Venkata Satyanarayana

## గురు ముఖ పద్మ వాక్య

# లౌకికవాద రాజ్యం

### 1973 సంవత్సరంలో శ్రీల ప్రభుపాద మరియు భారతదేశపు స్వీడన్ రాయబారి మధ్య స్టాక్‌హోమ్ నగరంలో జరిగిన సంభాషణ

**శ్రీల ప్రభుపాద:** అమెరికా, భారత్ ఇంకా ప్రపంచంలోని పలు దేశాలు లౌకికతత్త్వాన్ని సమర్థించే దేశాలే. దేశ నాయకులు తాము ప్రత్యేకంగా ఏ ఒక్క మతాన్నీ సమర్థించమని అంటుంటారు. కాని నిజానికి అది అధర్మాన్ని ప్రోత్సహించడమే అవుతుంది.

**రాయబారి:** ఇది మాకున్న ఓ సమస్య. సమాజంలో ఎన్నో మతాలను అవలంబించేవారున్నారు కాబట్టి ప్రభుత్వం చాలా జాగ్రత్త వహించాలి. ప్రభుత్వం ఏ ఒక్క మతం పక్షాన ప్రత్యేకంగా వ్యవహరించకూడదు.

**శ్రీల ప్రభుపాద:** కాదు.. కాదు. ప్రభుత్వం ఒక ధృఢమైన సంకల్పాన్ని కలిగుండాలి. తన విధిగా దేశంలోని ప్రామాణిక మత



ధర్మాలపై ఖచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవరించాల్సిందే. కాని అదే సమయంలో దేశ ప్రజలు సరైన ధర్మాచారణను కలిగున్నారా అని చూసే బాధ్యత కూడా ప్రభుత్వానిదే. "లౌకిక వాదం" అన్న పేరుతో బాధ్యతారహితంగా ప్రజలను వారి ఇష్టానుసారం జీవించమని వదిలేయకూడదు.

**రాయబారి:** అవును. అది నిజమే.

**శ్రీల ప్రభుపాద:** అవును. మీరు ఒక మొహమ్మదీయుడైతే, మీరు నిజంగా మొహమ్మదీయ ధర్మాన్ని అనుసరిస్తున్నారా లేదా అని చూసే బాధ్యత ప్రభుత్వానిదే. మీరు హిందువైతే, హైందవ ధర్మాన్ని అనుసరిస్తున్నారా లేదా అని చూడటం ప్రభుత్వం బాధ్యత. అదే మీరు ఒక క్రైస్తవుడైతే, సరైన క్రైస్తవ ధర్మాన్ని అనుసరిస్తున్నారా లేదా అని చూడటం కూడా ప్రభుత్వం బాధ్యత. ప్రభుత్వం మత ధర్మాలను విస్మరించకూడదు. 'ధర్మేన హీన పశుభిః సమానః', అంటే ధర్మాన్ని అనుసరించని వాడు పశువుతో సమానమేనని. కాబట్టి, ప్రజలు పశువుల్లా మారకుండా చూసే బాధ్యత ప్రభుత్వానితే. వివిధ ప్రజలు వివిధ మత ధర్మాలను అనుసరిస్తుండవచ్చు. అది సమస్య కాదు. కాని ప్రతిఒక్కరూ ధర్మాన్ని అనుసరించాలి. "లౌకిక రాజ్యం" అంటే ప్రభుత్వం ఇక ఏదీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ ప్రజలు ఏమైనా అయిపోనీ అని వదిలివేయడం కాదు. అలా చేస్తే, ఆ ప్రభుత్వం సరైనది కాదని అర్థం.



**రాయబారి:** మీరు చెప్పిన మాటల్లో చాలా విశేషముంది. కాని రాజకీయాలంటే సాధ్యమయ్యేది మాత్రమే చేయటం కదా!

**శ్రీల ప్రభుపాద:** కాదు. రాజకీయమంటే ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించడం, ముఖ్యంగా ఆధ్యాత్మికంగా పురోగతి సాధించేలా చూడటం. అంతేకాని, ప్రజలను భ్రష్టుపట్టించడం కాదు.

**రాయబారి:** అవును. మీరు చెప్పినదానితో నేను ఏకీభవిస్తాను. కాని అంతకన్నా ముఖ్యంగా మీవంటి ఆధ్యాత్మిక గురువులకు సరైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన విధి అని నేను భావిస్తాను. ప్రభుత్వం అంతకన్నా ఎక్కువగా తలదూరిస్తే వివిధ మత సంఘాలను సైతం కలుషితం చేయవచ్చు. నాకు తెలిసి, ఒక ఆటలోని నిష్పాక్షిక న్యాయనిర్ణేత ఎలా వ్యవహరిస్తారో, ప్రభుత్వం కూడా అలా వ్యవహరిస్తూ అందరికీ తగిన సదుపాయాలను, వాక్ స్వాతంత్రాన్ని ఇవ్వగలగాలి.

**శ్రీల ప్రభుపాద:** కాదు. ప్రభుత్వం ఇంకా పెద్ద పాత్రను పోషించాలి. ఉదాహరణకు ప్రభుత్వానికి వాణిజ్య శాఖ ఉంది. వివిధ పరిశ్రమలు వాణిజ్య వ్యాపారాలను సరైన మార్గంలో నిర్వహిస్తున్నయా లేదా అని వారు చూస్తారు. అందుకు కావలసిన పరిమితులను కూడా ప్రభుత్వమే అందజేస్తుంది. పనులను పర్యవేక్షించే అధికారులు ఉంటారు. లేదా విద్యాశాఖనే తీస్కోండి. విద్యార్థులు సరిగ్గా చదువుతున్నారా లేదా అని పర్యవేక్షించే అధికారులుంటారు. అదే విధంగా, వివిధ మత ధర్మాలను అవలంబిస్తున్న ప్రజలను కూడా పర్యవేక్షించే అధికారులు ప్రభుత్వం కలిగుండాలి. మత ధర్మాలపై ప్రభుత్వం పట్టీ పట్టనట్టుగా వ్యవహరించకూడదు. ప్రజలు ఏ మత ధర్మాన్ని అనుసరించినా నిష్పక్షపాతంగానే వ్యవహరించాలి. కాని ప్రజలు సరిగ్గా ఆచరిస్తున్నారా, లేదా మోసం చేస్తున్నారా అని కూడా సరిచూడాలి.

**రాయబారి:** ఖచ్చితంగా.. సమాజంలో నైతిక విలువలకు ఎవ్వరూ విఘాతం కలిగించకుండా ప్రభుత్వం చూడాలి. కాని, అంతకన్నా ఎక్కువగా చూడటం ఎలా సాధ్యం?

**శ్రీల ప్రభుపాద:** ముందు మీరు తెలుసుకోవాల్సిన విషయమేమిటంటే, మత ధర్మాన్ని అనుసరించని వాడు, సరైన నైతిక విలువలను కూడా కలిగుండలేడు అని!

**యస్యాస్తి భక్తి ర్భగవత్యకించనా**
**సర్వైర్గుణై స్తత్ర సమాసతే సురాః |**
**హరావభక్తస్య కుతో మహాద్గుణాః**
**మనోరథేనాసతి ధావతో బహిః ||**

"దేవదేవుడైన శ్రీకృష్ణుని యందు అకుంఠితమైన భక్తి గలవాడు దేవతల సర్వ శుభలక్షణములను కలిగియుండును.

కాని అభక్తుడైనవాడు నిత్యం వివిధ లౌకిక కార్యకలాపాలలో పరితపిస్తూనే ఉంటాడు. అట్టి అభక్తుడు కేవలము తుచ్ఛములైన లౌకిక యోగ్యతలనే కలిగియుండును. "
– శ్రీమద్భాగవతము 5 .18 .12

భగవంతునిపై మీకు భక్తి విశ్వాసాలు ఉన్నంతవరకూ ఏ మతధర్మమైనా సరే. వాస్తవానికి భగవంతుడు ఒక్కడే. భగవంతుడు హిందువో, క్రైస్తవుడో లేదా మొహమ్మదీయుడో కాదు. భగవంతుడు ఒక్కడనే విషయాన్నే వైదిక శాస్త్రాలు సైతం ఉపదేశిస్తున్నాయి –

**స వై పుంసాం పరో ధర్మో యతో భక్తిరధోక్షజే**
**అహైతుక్యప్రతిహతా యయాత్మా సుప్రసీదతి**

"సమస్త ధర్మముల చరమ లక్ష్యము ఆ దేవాదిదేవుని యందు భక్తియుత సేవయే. అట్టి ఏ కల్మషము లేని, నిరంతరాయమైన భక్తియుత సేవయే పరిపూర్ణమైన ఆత్మానందాన్ని ప్రసాదించగలదు."
– శ్రీమద్భాగవతము 1.2.6

కాబట్టి, ప్రతిఒక్కరూ ధర్మాన్ని అనుసరించాలి. ధర్మాన్ని అనుసరించని వాడు ఎన్నటికీ సంతృప్తిని పొందలేడు. ప్రపంచంలో అస్పష్టత, అసంతృప్తి అన్నవి ఎందుకు ఇంతలా పెరిగిపోయాయి? ఎందుకంటే ప్రజలు తమ ధర్మాలను విస్మరిస్తున్నారు కాబట్టి.

**రాయబారి:** మాస్కో నగరంలో ప్రజలకు మత ధర్మాలపై ఆసక్తిలేదు. వాళ్ళు మతధర్మాలకు పూర్తిగా వ్యతిరేకం


ప్రభుపాద: మాస్కో లోనే కాదు. ఎక్కడ చూసినా అలాగేఉంది. కనీసం మాస్కో ప్రజల్లో నిజాయితీ ఉంది. "మేము భగవంతుణ్ణి విశ్వసించం" అనైనా నిజాయితీగా చెబుతున్నారు.

**రాయబారి:** అవును.. అవును. అది నిజం.

**శ్రీల ప్రభుపాద:** అదే వేరే ప్రదేశాల్లో "నేను హిందువును, నేను మొహమ్మదీయుడను, నేను క్రైస్తవుడను... నేను భగవంతుణ్ణి నమ్ముతాను" అని చెబుతారు, కాని వారి మతం బోధిస్తున్న ధర్మం గురించి మాత్రం ఏమీ తెలియదు. అనుసరించవలసిన ధర్మాన్నీ అనుసరించరు.

**రాయబారి:** మనలో చాలా మంది కూడా అటువంటి వారే..! అది నిజం.

**శ్రీల ప్రభుపాద:** (నవ్వుతూ..) ఆ విధంగా పోలిస్తే కనీసం మాస్కో వాసులు నిజాయితీ పరులనే నేనంటాను. ధర్మంపై వారికి సరైన అవగాహన లేని కారణాన "మేము దాన్ని నమ్మము" అని వారంటారు. కాని ఈ మూఢులు "మేము భగవంతుణ్ణి విశ్వసిస్తాము" అని అంటూనే హేయమైన కృత్యాలను నిర్వహిస్తున్నారు. చాలాసార్లు నేను క్రైస్తవులను "మీ బైబిల్ 'జీవహింస చేయకు' అని బోధిస్తుంది కదా, మరెందుకు మీరు చంపుతున్నారు?" అని అడిగినప్పుడు ఎవ్వరూ సంతృప్తికరమైన సమాధానం చెప్పలేకపోయారు. "జీవహింస చేయకు" అన్ని సుస్పష్టంగా ఉపదేశించబడినా పెద్ద పెద్ద వధశాలలను నడుపుతున్నారు. దీన్నేమంటారు?



# వైదిక శాస్త్ర విజ్ఞాన సంపద

మానవుని పురోగతికి ఆధునిక ఆవిష్కరణలు, సాంకేతికత ఒక నిదర్శనంగా భావిస్తాం. అయితే ఒకప్పటి మానవుని ఇప్పుడు మనకున్నంత విషయ పరిజ్ఞానం నిజంగా ఉండేది కాదా? గత 200 సంవత్సరాలుగా పారిశ్రామిక విప్లవమనే పేరుతో ప్రకృతి వనరులకు జరుగుతున్న హాని నిజంగా మన పురోగతికి సూచకమా? ఆధునిక ఆవిష్కరణలలో అంతగా పేరొందని భారత దేశం వాస్తవంగా ఎన్ని వైజ్ఞానిక విషయాలకు నెలవో ఈ వ్యాసం ద్వారా తెలుసుకోండి.




మానవుని పురోగతికి ఆధునిక ఆవిష్కరణలు, సాంకేతికత ఒక నిదర్శనంగా భావిస్తాం. నేడు మనకున్న సాంకేతిక సౌలభ్యాలు, ప్రయాణ సదుపాయాలు ఇవాళ ఉన్నట్టుగా ఒకప్పుడు ఖచ్చితంగా ఉండేవి కావు. ఈ విశ్వం గురించి నేటి మానవునికి తెలిసినంతగా గతంలో ఎన్నడూ మానవునికి అంతటి పరిజ్ఞానం లేదు. ప్రపంచాన్నంతటా ఒక్కటిగా కలిపుతున్న నేటి సామాజిక మాధ్యమాల వంటి అపూరూప ఆలోచనలు అనాగరిక మానవునికి ఎలా ఉంటాయి? ఇంకా చెప్పాలంటే ఎన్నో.. ఎన్నెన్నో...!!

ఇలాంటి పై ఆలోచనలు నేటి ఆధునిక విద్యావిధానాన్ని అవలంబించే ప్రతి విద్యార్థికి సహజంగా వచ్చేవే. పారిశ్రామిక విప్లవం గత 200 సంవత్సరాలుగా ఎంతో మార్పును సృష్టించింది. మరి అంతకు ముందు సమాజం ఎలా ఉండేది? ఒకప్పటి మానవుడు అనాగరీకుడా? అసలు అప్పటి విద్యావిధానం ఎలా ఉండేది?

ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన గ్రంథం ఋగ్వేదమని ప్రపంచమంతటా అంగీకరించింది. వేద పురాణాలను అధ్యయనం చేస్తే అవి కనీసం 5000 సంవత్సరాలనాటివని అర్థమవుతుంది. ఇటువంటి వివిధ పురాతన గ్రంథాల్లో పొందుపరచిన కొన్ని విషయాలను పరిశీలిస్తే ఒకప్పటి నాగరికత, మానవుని పరిజ్ఞానం ఎంతటిదన్న విషయాలు సుస్పష్టంగా అర్థమవుతాయి. వాటిలోని కొన్నిటిని ఇక్కడ చూద్దాం.

## సౌర కేంద్రీకృత సిద్ధాంతం

మన వివిధ ఆలయాల్లో ప్రతిష్ఠించి ఉండేటి నవగ్రహాలను ప్రతిఒక్కరూ దర్శించే ఉంటాం. ఆ నవగ్రహ అధిష్ఠాన దేవతలను అమర్చిన తీరును గమనించినట్లయితే మధ్యలో సూర్యభగవానుడు ఉండి, సూర్యుని చుట్టూరా మిగిలిన గ్రహాలను అమర్చబడి ఉంటుంది. చరిత్రను పరిశీలిస్తే 15వ శతాబ్దం వరకు భూమి చుట్టూ అన్ని ఇతర గ్రహాలు తిరుగుతాయి అనే భూకేంద్రీకృత సిద్ధాంతమే ప్రాచుర్యంలో ఉండేది. భారతదేశం నుండి తరలి వెళ్ళిన




కొద్ది రాజులు ఏర్పాటు చేసుకున్న గ్రీకు సామ్రాజ్యంలో కొద్దిపాటి శాస్త్ర రచనలు కూడా అందుబాటులో ఉండేవి. వాటి ఆధారంగా కాపర్నికస్ మొదలగు శాస్త్రజ్ఞులు అసలైన సౌర సిద్ధాంతాన్ని ప్రతిపాదించేంత వరకు ఇతర ప్రపంచ దేశాలన్నీ భూకేంద్రీకృత సిద్ధాంతమే సత్యమని భావించేవారు. కాని వేద శాస్త్రాల్లో ఉన్న సౌర కేంద్రీకృత సిద్ధాంతం అంతకు కొన్ని వేల సంవత్సరాల ముందే పొందుపరచడం జరిగిందంటే అనాగరికులైన మానవునికి అది సాధ్యపడుతుందా? ఎంతటి ప్రజ్ఞాపాటవాలు కలిగిన మేధావులు ఆనాడు జీవించి ఉండేవారో, వారికున్న సదుపాయాలు ఎటువంటివో ఆలోచించవచ్చు!

## భూ'గోళం'

శ్రీకృష్ణుని సుప్రసిద్ధ దశావతారాలలో వరాహావతారం గురించి అందరూ వినేవుంటారు. భూమిని రక్షించి తన కోరలపై భూగోళాన్ని నిలిపిన పురాతన శిల్పాలను వివిధ ఆలయాల్లో చూస్తూనే ఉంటాము. ఇక్కడ ఒక విషయాన్ని గమనించినట్లయితే, స్వామి తన కోరలపై



ఉంచిన భూమి గోళాకారంలో ఉండటం. భూమికి ఉన్న ఆకారాన్ని బట్టే 'భూగోళం' అని శాస్త్రాల్లో సైతం పేర్కొన్నారు. అసలు భూమి చదరంగా ఉందనే కొన్ని శతాబ్దాల క్రితం వరకు వివిధ తత్త్వవేత్తలు సైతం భావించారు. ఆ తర్వాతి కాలంలో వెలుగుచూసిన సత్యం పురాణ ఇతిహాసాల్లో అంతకు పూర్వమే తెలియపరచడం వాటి ప్రామాణికతకు అద్దం పడుతున్నాయి.

## అరుంధతీ నక్షత్రం

సప్తఋషి మండలం (Ursa Major) చివర వశిష్ఠుడి (Mizor) వెనకగా కొంచం చిన్నగా కనిపిస్తుంది అరుంధతీ నక్షత్రం. దక్షిణ భారత దేశ వివాహాల్లో సప్తపది తర్వాత వధూవరులను అరుంధతీ నక్షత్రాన్ని దర్శించమని చెబుతారు. అరుంధతి నక్షత్రాన్ని చూడాలనుకుంటే జాగ్రత్తగా ఆకాశం వంక చూడండి. '?' మార్కు ఆకారంలో నక్షత్రాలు ఉంటాయి. ఖచ్చితంగా కాకపోయినా దాదాపుగా ఆ ఆకారంలో ఉంటుంది. అదే సప్తర్షి మండలం. అందులో పక్కపక్కనే ఉండే నక్షత్రాలే అరుంధతి, వశిష్ఠులవారివి. అరుంధతి నక్షత్రం చిన్నగా ఉంటుంది. అసలు కంటితో అవి రెండు నక్షత్రాలని గుర్తించడమే చాలా కష్టం. అటువంటిది, పురాణాల్లో వశిష్ఠ అరుంధతి నక్షత్ర ఇతిహాసమే వర్ణించబడిందంటే అప్పటి మానవులకు ఎటువంటి విషయ పరిజ్ఞానం, విశ్వంలో ఎక్కడి వరకు ప్రయాణించగలిగి ఉండేవారో అన్న విషయాలపై ఒక అవగాహన ఏర్పడుతుంది.


## జ్యేష్ఠ నక్షత్రం (Antares)

శాస్త్రాలు తెలిపే 27 నక్షత్రాల్లో జ్యేష్ఠ నక్షత్రమొకటి. దీన్ని ఆకాశంలో పరిశీలిస్తే దీనికన్నా ఎంతో ప్రకాశవంతమైన,



పెద్దదైన నక్షత్రాలు సులభంగానే మనకు గోచరిస్తాయి. ప్రకాశవంతమైన నక్షత్రాలతో పోలిస్తే ఈ నక్షత్రం 15 లేదా 16 వ స్థానంలో నిలుస్తుంది. కాని ఈ నక్షత్రానికి మన పురాణాల్లో 'జ్యేష్ఠ' అన్న పేరును పెట్టారు. అన్నిటికన్నా పెద్దదై, లేదా అత్యంత ప్రకాశవంతమైనదైనప్పుడు 'జ్యేష్ఠ' అన్న పేరుతో పిలిస్తే అది సమంజసమని అనుకోవచ్చు. మరి ప్రకాశంలోనూ, పరిమాణంలోనూ పెద్దదికాని ఈ నక్షత్రానికి 'జ్యేష్ఠ' అన్న పేరెందుకు? అంతరిక్ష శాస్త్రజ్ఞులు వివిధ నక్షత్రాలను పరిశీలించినప్పుడు, వాస్తవానికి 'ఆంటారెస్' అన్న ఈ నక్షత్రం సూర్యునికన్నా 40,000 రెట్లు పెద్దదని, తక్కిన 26 నక్షత్రాల కన్నా అత్యంత విశాలమైనదని అత్యంత శక్తివంతమైన టెలిస్కోపుల ద్వారా వీక్షించి గణాంకాలు లెక్కిస్తే గాని స్పష్టంగా తెలియలేదు. ఇప్పటి వరకు మానవునికి తెలిసిన అత్యంత పెద్ద నక్షత్రం కూడా ఇదే కావడం గమనార్హం. మరి ఈ విషయం తెలియకుండానే ఈ నక్షత్రానికి 'జ్యేష్ఠ' నక్షత్రంగా పేర్కొన్నారని అంటారా?!!

**వివిధ నక్షత్రాల పరిమాణం**





### 'జింక్' లోహ పరిశుద్ధ విధానం

'జింక్' లోహాన్ని ముడి పదార్థం నుండి శుద్ధిచేసే విధానం ఎంతో ప్రత్యేకమైనది. 997 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ద్రవరూపంలోనికి మారే ఈ లోహం, 1000 డిగ్రీల వద్ద వాయురూపంలోనికి మారిపోతుంది. అంటే ఈ మూడు డిగ్రీల వ్యత్యాసంలోనే ఆ లోహాన్ని పట్టుకోగలగాలి. ప్రపంచం మొత్తంలో జింక్ లోహాన్ని శుద్ధిచేయగలిగింది ఒకప్పుడు కేవలం భారతదేశమే. వివిధ దేశాల నుంచి వచ్చే వర్తకులు మన దేశంలోనే ఈ లోహాన్ని కొనుగోలు చేసేవారు.

సాధారణంగా లోహాన్ని ఒక కొలిమిలో ఉంచి క్రింద అగ్నితో వేడిచేస్తారు. కాని జింక్ లక్షణాన్ని తెలుసున్న మన పూర్వీకులు కొలిమిని తిరగేసి పై భాగంలో అగ్నిని ఉంచేవారు. అలా వేడి చేసినప్పుడు ద్రవ రూపంలో మారిన లోహం వెంటనే క్రిందకు పడిపోతుంది. క్రింద శీతలీకరించిన నీటిని ఉంచడం వలన ఆ లోహం అందులో పడి తిరిగి ఘన రూపంలోనికి మారిపోతుంది..! ఈ యంత్రానికే కోష్ఠ యంత్రం అని పేరు.

అయితే ఈ పద్ధతిని మొదటగా మన దేశంనుండి చైనా దేశస్థుడు పట్టుకొని పోగా, అక్కడి నుండి ఆంగ్లేయుడు తస్కరించాడు. విలియం ఛాంపియన్ అనే ఆ బ్రిటీషర్ ఆ తర్వాత మొట్టమొదటి జింక్ డిస్టిల్లర్ అనే పరికరాన్ని 1543 సంవత్సరంలో ఆవిష్కరించాడు. అప్పటి వరకు ప్రపంచంలో ఎవ్వరికి ఈ లోహం కావాలన్నా భారత దేశానికే వచ్చేవారు. అలా లోహ శాస్త్రంలో అనేక పద్ధతులను భారతదేశం ప్రపంచానికి అందించిందంటే ఇక్కడి వారు ఎంత ప్రజ్ఞావంతులై ఉండేవారో అర్థంచేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు..!

అలా ఖగోళ శాస్త్రం, వైద్య శాస్త్రం, శిల్ప కళా శాస్త్రం, నిర్మాణ శాస్త్రం మొదలగు ఎన్నో విద్యలకు పుట్టినిల్లు ఈ భారతదేశం. అటువంటి మన దేశానికి మూలాధారం సనాతన ధర్మం, దాన్ని బోధించే వేద పురాణాలు, శాస్త్రాలు. ఒకప్పటి మన శాస్త్రజ్ఞులంతా గొప్ప ఋషులు. ప్రకృతికి ఎటువంటి హాని తలపెట్టని రీతిలో వారి ఆవిష్కరణలు ఉండేవి. అందుకే కొన్ని వేల సంవత్సరాల నుండి ఈ సంస్కృతి సజీవంగా నిలిచింది. కాని నేటి ఆధునిక ఆవిష్కరణలు ప్రకృతిని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో మనందరికీ తెలుసు. మరి నిజంగా మనం నాగరిక పథంలో నడుస్తున్నామా?




**కోష్ఠ యంత్రం**





# ఆందోళన నుండి బయటపడటం ఎలా?

హిందీలో ఒక సామెత ఉంది. “దుఃఖ్ సే సబ్ హరి భజే, సుఃఖ్ సే భజే కోల్, సుఃఖ్ సే అగర్ హరి భజే, దుఃఖ అసే హోయ్ ” అంటే దీని అర్థం : “ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు భగవంతుణ్ణి గుర్తుపెట్టుకుంటారు; అదే ఆనందంలో ఉన్నప్పుడు భగవంతుణ్ణి మర్చిపోతారు. కావున మనం ఎల్లప్పుడూ భగవంతుణ్ణి గుర్తుపెట్టుకుంటే, ఆపదంటూ ఎక్కడ ఉంటుంది?” మనం ఎప్పుడూ దైవచింతనలోనే ఉండాలి. అప్పుడు ఆందోళనకు తావు ఉండదు. మనం మనల్ని రక్షించుకోలేం. మీరు భూమిపై ఉన్నా లేదా గాలిలో ఉన్నా మరణం తప్పదు. మీరు మరణం కోసం సిద్ధంగా ఉండాలి.

మనం భగవంతుణ్ణి గుర్తుపెట్టుకోవడం అభ్యాసం చేస్తే, అది కూడా మరణసమయంలో గుర్తుపెట్టుకోగలిగితే, మన జీవితం ధన్యం అవుతుంది. చావు అనేది ఉంటుంది. మీరు దాన్ని ఆపలేరు. “అంతే నారాయణ స్మృతిః” (శ్రీమద్ భాగవతం 2.1.6). మనం మరణించే చివరి క్షణంలో భగవంతుణ్ణి గుర్తుపెట్టుకుంటే, మన జీవితం విజయవంతం అవుతుంది. కావున మనం చనిపోయేలోపున, ఎల్లప్పుడూ భగవంతుణ్ణి జ్ఞాపకం పెట్టుకునేలా మన జీవితాన్ని మలచుకోవాలి. “మన్మనా భవ మద్భక్తో....... సతతం కీర్తయంతోమాం (భగవద్గీత 9.14). ఇది జీవితం. మనం ఎల్లప్పుడూ భగవంతుణ్ణి గుర్తుపెట్టుకోవాలి. అలా చేయాలంటే, మనం భగవంతుడు ఎవరో అని తెలుసుకోవాలి, లేకపోతే మనం ఎలా గుర్తుపెట్టుకోగలం. నాకు భగవంతుడు అంటే ఏమీ తెలియనప్పుడు, నేను ఎలా గుర్తుపెట్టుకోగలను?

మనం భగవంతునికి భక్తులం కావాలి. అప్పుడే మనం ఈ ఆందోళన నుండి రక్షించుకోగలం. లేకపోతే అది సాధ్యం కాదు. దైవచింతనతో ఉన్న వ్యక్తికి తెలుసు ‘నేను చనిపోతాను. అందరూ చనిపోతారు’ అని. కానీ అతని ఆందోళనంతా ‘చనిపోయే ఆఖరి క్షణంలో కృష్ణుణ్ణి గుర్తుపెట్టుకోవాలి’ అని. ‘త్యక్త్వా దేహం’ — మనం దేహాన్ని త్యజించాల్సిందే. కాని ఇక్కడ ప్రశ్న ఏమిటంటే — దాన్ని ఎలా త్యజించాలని. పిల్లులు, కుక్కలు కూడా దేహాన్ని త్యజిస్తాయి, నేను కూడా త్యజిస్తాను. కాని నేను జంతువుల్లా త్యజించాలా లేదా మనిషిలా త్యజించాలా? మనిషి తన శరీరాన్ని ఎలా త్యజించాలి అన్నదాని కోసం సిద్ధంగా ఉండాలి. అదే మానవత్వం అంటే. దీని కోసం శ్రీకృష్ణులవారు భగవద్గీత 4.9 లో చెబుతారు “జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః త్యక్త్వా దేహం పునర్జన్మనైతి మామేతి సోర్జున”




# ఈ ప్రపంచంలో మనిషి దురావస్థ ఎంతో చిత్రం!

ఒకనాడు అడవిలో ఒక వ్యక్తిని ఏనుగు తరుముకుంటూ వస్తుంది. విరామం లేకుండా వెంటాడుతుండటంతో ఒక చెట్టు ఎక్కడానికి ప్రయత్నించాడు. ఎక్కుతుండగా చేతులు జారి కింద పడిపోయే సమయంలో ఒక చెట్టు కొమ్మను పట్టుకుంటాడు. ఏనుగు అతన్ని ఖంగివేయడానికి కిందే కాచుకు కూర్చుంది. అతను వ్రేలాడుతున్న కొమ్మను ఒక వైపు నుండి తెల్ల ఎలుక, మరో వైపు నుండి నల్ల ఎలుక కోరుకుతూ అతని చేతుల దగ్గరికి వస్తుంటాయి. కిందకు చూస్తే చాలా పాములు తిరుగుతూ కనిపించాయి. అదే సమయంలో అకస్మాత్తుగా ఒక తేనె బొట్టు అతని ముఖం మీద పడింది. అతడు తన నాలుకను చాపి ఆ తేనె బొట్టును నాకాడు. పైకు చూస్తే ఒక తేనె తుట్ట వ్రేలాడుతూ కనిపిస్తుంది. ఆ కొమ్మ అటు ఇటు కదలడంతో ఆ తేనటీగలు అతన్ని కుట్టడం మొదలుపెట్టాయి. అదే సమయములో ఆ తేనె తుట్ట నుంచి తేనె కారుతూ వుంటుంది.

తను ప్రస్తుతం ఉన్న పరిస్థితిని (ఏనుగు, ఎలుకలు, తేనె టీగలు, పాములు) మరచిపోయి, ఆ తేనె తన నాలుక పైన సరిగ్గా పడే విధంగా తన నాలుకను సర్దుబాటు చేసుకుని ఆ తేనెతో ఆనందపడుతున్నాడు.

మహాభారతంలోని ఈ పోలిక సాధారణ మానవుని పరిస్థితిని చక్కగా తెలియజేస్తుంది. ఇందులోని ఆ వ్యక్తి సాధారణ మానవుని సూచిస్తాడు. ఇక్కడ మనం అందరం కూడా సంసారం అనే అనిశ్చితస్థితిలో చిక్కుకొని ఉన్నాము. మరణం ఏనుగు రూపములో వెంటాడుతూనే ఉంటుంది. అది మనల్ని ఖంగేయకుండా ఉండదు. ఆ నలుపు, తెలుపు రంగుల ఎలుకలు పగలు, రాత్రిని సూచిస్తాయి. అవి మన జీవితకాలాన్ని తగ్గించుకుంటూపోతాయి. చెట్టు కింద బుసకొడుతున్న పాములన్నీ మన జీవితములో ఎదురయ్యే అడ్డంకులను సూచిస్తాయి. ఆ తేనెటీగలు మనం ప్రతిరోజు ఎదుర్కొనే సమస్యలు. ఆ తీయ్యని తేనె చుక్కలు ఈ ప్రపంచంలో లభించే వివిధ రకాలైన సుఖాలు.

కేవలం మనం భగవంతుడి చేయినందుకుంటే చాలు, మనం ఈ భయంకరమైన పరిస్థితి నుంచి శాశ్వతముగా బయటపడచ్చు. కాని మనం కారుతున్న ఆ తేనె చుక్కల కొరకు ఎదురుచూస్తూ కాలాన్నంత వృధాచేసుకుంటున్నాము. ఈ ప్రపంచంలో మనిషి దురవస్థ ఎంతో చిత్రం!



**అతి అందమైన జీవితపు విజ్ఞానాన్ని ఆవిష్కరించిన భగవద్గీత అద్భుతమైనది. ఇది తత్త్వ శాస్త్రాన్ని మతంలోకి వికసింపజేసేలా చేస్తుంది.**

**- హెర్మన్న్ హెస్స్**

**ప్రఖ్యాత జర్మన్ కవి మరియు చిత్రకారుడు**

ఆచార్యుల భాగవతోపన్యాసం

లాస్ ఏంజిల్స్, జనవరి 4,1974

# భగవంతుని నామం మోక్షానికి మార్గం

ఆచార్య ఏ.సి. భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాద
అంతర్జాతీయ కృష్ణ చైతన్యోద్యమ సంస్థాపకాచార్యులు

శ్రీమద్భాగవతము 1.16.7

క్షుద్రాయుషాం నృణామంగ మర్త్యానామృతమిచ్ఛతామ్ |
ఇహోపహూతో భగవాన్ మృత్యుః శామిత్ర కర్మణి ||

**ఓ సూతగోస్వామి! మనుజులలో కొందరు మృత్యువునుండి బయటపడి నిత్య జీవనమును పొంద నభిలషించుచుందురు. మృత్యునియామకుడైన యమరాజును ఆహ్వానించుట ద్వారా వారు ఆ సంహారకార్యము నుండి తప్పించుకొనుచున్నారు.**



క్షుద్రాయుసం అనే పదానికి అర్థం అల్పాయుష్షు. ఉదాహరణకు చీమలు లేదా సూక్ష్మజీవుల యొక్క జీవిత కాలాన్నిక్షుద్రాయుసంగా పిలవవచ్చు. ఇవి కూడా జీవరాశులే కాని వీటి జీవిత కాలం చాలా తక్కువ. కొన్ని రకాల కీటకాల జీవిత కాలం ఒక రాత్రి మాత్రమే. సాయంత్రం పుట్టి రాత్రంతా ఆహారం, నిద్ర, భయం, మైథునాలతో జీవించి మరణిస్తాయి. మన దేశంలో వీటిని దీపావళి కీటకాలు అంటారు. సాయంత్రం సూర్యుడు అస్తమించే ముందు ఒకటి, రెండు లేదా మూడు కీటకాలు కనబడుతాయి. అర్ధరాత్రి లోపు కొన్ని వేల, లక్షలాది కీటకాలుగా వృద్ధి చెంది తెల్లవారే సరికి పుట్టలు పుట్టలుగా చనిపోయి మన కంటబడుతుంటాయి. ఈ భౌతిక ప్రపంచాన్ని మృత్యులోకం అంటారు, ఎందుకంటే ఇక్కడ ప్రతీఒక్కరు మరణించాల్సిందే. కాని జీవుల యొక్క జీవితకాల పరిమితుల్లో భేదాలుంటాయి. ఒక జీవి నాలుగు నిమిషాలు బ్రతకచ్చు,

ఇంకొక జీవి 10 నిమిషాలు, ఇంకొకటి 100 నిమిషాలు, 100 రోజులు మరియు మనిషి మహా అయితే 100 సంవత్సరాలు జీవిస్తాడు. కాని మిగిలిన గ్రహాలలో, ఉన్నత జీవరాశులైన దేవతలు మానవులకన్నా అధికంగా జీవిస్తారు. ఉదాహరణకు, శాస్త్రాలననుసరించి చంద్రమండలంలో

సహకరించదు, ఎప్పుడూ వ్యాదులు, మానసిక రుగ్మతలతో సతమతమవుతూ భౌతికమైన ఆనందాన్నిఅనుభవించలేరు. అనుభవించాలనుకుంటారు, కాని అది సాధ్యం కాదు. దీన్ని ఉద్దేశించి 15వ శతాబ్దానికి చెందిన ఒక మొగల్ చక్రవర్తి యొక్క కథను జ్ఞప్తి చేసుకోవచ్చు. అతని



జీవించే జీవుల జీవితకాలం 10000 ల సంవత్సరాలు. చంద్రమండలంలోని ఒక రోజు భూమి మీద ఒక సంవత్సరంతో సమానం. ఆవిధంగా చంద్రమండలంలో జీవించే జీవరాశులు, అక్కడి కాల గణననుసరించి 10000 సంవత్సరాలు జీవిస్తున్నారు. ఊహించుకోడానికే కష్టంగా ఉంది కదూ!

శ్రీ కృష్ణ భగవానుడు బోధించేదేమిటంటే మనం ఏలోకానికి వెళ్ళినా, మరణాన్ని నియంత్రించే యమరాజు సిద్ధంగా ఉంటాడు. న్యాయమూర్తి ప్రభుత్వానికి ప్రతినిదిగా ఉన్నట్లే, యమరాజు శ్రీకృష్ణులవారికి ప్రతినిదిగా ఉంటాడు. మన జీవితకాలం పూర్తయిన వెంటనే యమరాజు మనల్ని విచారించడానికి సిద్ధంగా ఉంటారు. సాధారణంగా, జీవిత చరమాంకంలో ప్రజలు విసుగ్గా ఉంటారు. వాళ్ళు ఇక ఎంతమాత్రం జీవించాలనుకోరు. శరీరం

కొలువులో చాల తెలివైన మంత్రులు ఉండేవాళ్ళు. ఎటువంటి విచారణను వాళ్ళ ముందుంచిన తెలివిగా పరిష్కరించేవాళ్ళు. ఒకసారి చక్రవర్తి ఈ విధంగా ప్రశ్నిస్తాడు,

**చక్రవర్తి:** ఓ నా ప్రియమైన మంత్రిగారు, జీవితంలో కామవాంచలు ఎప్పటివరకి నిలుస్తాయి.

**మంత్రి:** మరణించేవరకు ఉంటాయి

**చక్రవర్తి:** అది ఎలా?

**మంత్రి:** అవును, వృద్ధుడికి కూడా కామపూరిత వాంఛ ఉంటుంది. కాని అతనికి తన శరీరం సహకరించనందువల్ల అతనికున్న కామవాంచను తీర్చుకోలేడు. కాని ఆ కోరిక మాత్రం ఉంటుంది.

**చక్రవర్తి:** నేను దీన్నీ నమ్మను, మీరు చెప్పిన సమాధానం నాకు సంతృప్తినివ్వలేదు.

**మంత్రి:** ఒకే సార్, నేను మిమ్మల్నిసంతృప్తి పరుస్తాను.

అలా, ఒకరోజు ఆ మంత్రి రాజు దగ్గరికి వచ్చి " మీరు తక్షణమే మీ కుమార్తెతో కలిసి నాతో రండి." అని చెబుతాడు. రాజు దానికి సమ్మతించి, "మనం ఎక్కడికి వెళ్తున్నాం" అని ప్రశ్నిస్తాడు. ఆ మంత్రి " మీరే తెలుసుకుంటారు " అని చెబుతాడు. వాళ్ళు మరణించడానికి సిద్ధంగా ఉన్నఒక వృద్ధుడి ఇంటిని చేరగానే మంత్రి రాజుగారికి ఒక అభ్యర్థన చేస్తాడు. గదిలోకి ప్రవేశించే మునుపు ఆ వృద్ధుడి యొక్క ముఖాన్ని పరిశీలించమని చెబుతాడు. రాజు చాల తెలివైనవాడు, ఆ వృద్ధుని ముఖాన్ని పరిశీలించగానే, అతడు తన వైపు చూడకుండా యుక్తవయస్సులో ఉన్న తన కూతురు వైపుకు చూస్తున్నాడని గమనించాడు. ఆ విధంగా ఆ రాజు మంత్రి చెప్పింది నిజమేనని గ్రహిస్తాడు.

**కావున మనం ఈ భౌతిక ప్రపంచంలోకి రావడానికి కారణం ఆనందించాలనే కోరిక. ఆధ్యాత్మిక ప్రపంచంలో ఆనందం ఉంటుంది. దాన్ని అనుభవించేవాడు కృష్ణుడు, ప్రతీ ఒక్కరు కూడా ఆయనచే ఆనందింపబడే వాళ్లే. ఇక్కడ ప్రతీ ఒక్కరు కూడా భగవంతునిలా ఆనందించాలనుకుంటారు. అందువల్ల ఈ భౌతిక ప్రపంచంలోని జనన, మరణ చక్రంలో చిక్కుకొని భాధపడుతున్నారు. మన జీవిత లక్ష్యం ఈ జనన, మరణాలనుంచి బయటపడటమే. గొప్ప శాస్త్రవేత్తలుగా పిలువబడే వాళ్ళకి కూడా ఈ విషయం తెలియదు.**

ఇక్కడ మానవాళిని "క్షుద్రాయుసం" గా చెప్పబడింది. ఎందుకంటే వాళ్ళు అల్పాయుష్షులు. ఇతర గ్రహాల జీవరాశులతో పోల్చితే మానవాళి ఆయుష్షు అల్పమైనప్పటికీ జీవితపు లక్ష్యాన్ని పూరించాల్సి ఉంటుంది. జంతు జీవితంలో చైతన్యం అభివృద్ధి చెందలేదు. అదే మనిషి జీవితంలో అభివృద్ధి చెందింది, జంతు శరీరంలా క్షీణించినప్పటికీ చాల విలువైనది. ప్రహ్లాద మహారాజు ఈ విధంగా చెప్తారు.

కౌమార ఆచరేత్ ప్రాజ్ఞో
ధర్మాన్ భాగవాతాన్ ఇహా |

**దుర్లభం మానుషం జన్మ**
**తద్ అపి అధ్రువం అర్థదం ||**

చిన్నప్పటినుంచే ప్రతీ ఒక్కరూ తప్పకుండా భాగవత ధర్మాన్ని లేదా కృష్ణ చైతన్యాన్ని అభ్యసించాలి. అదే జీవితపు లక్ష్యం. కృష్ణ చైతన్యులు కండి, హరేకృష్ణ మంత్రాన్ని జపించండి. కేవలం కృష్ణ చైతన్యంలో వృద్ధిని సాధించడమే జీవితపు లక్ష్యంగా భావించి, హరేకృష్ణ మంత్రాన్ని జపించమని నారదముని ప్రహ్లాద మహారాజుకు బోధించాడు.

ప్రహ్లాద మహారాజు హిరణ్యకశిపుడు అనే రాక్షసుని కుమారుడు. హిరణ్యకశిపుడు ప్రహ్లాద మహారాజుకు కృష్ణ చైతన్యాన్ని బోధించడానికి ఎటువంటి ఉపాధ్యాయున్ని కూడా నియమించలేదు. కాని ప్రహ్లాద మహారాజు గర్భంలో ఉన్నపుడు నారదముని అతని తల్లికి కృష్ణచైతన్యాన్ని బోధించాడు. ప్రహ్లాదుడు ఆ గర్భం నుంచే ఈ దివ్య జ్ఞానాన్ని విన్నాడు.

జన్మ, మృత్యు, జరా, వ్యాధులే జీవితంలో అతిపెద్ద సమస్యలని ప్రజలకి బోధించాలి. ఇదే మన నిజమైన విద్య. ఉదాహరణకు, మనం శ్రీమత్ భాగవతం గురించి మాట్లాడుకుంటున్నాము. ఇది భౌతిక ప్రపంచం నుండి ఆధ్యాత్మిక ప్రపంచంలోకి ఎలా వెళ్ళాలో, జన్మ, మృత్యు, జరా, వ్యాధుల నుండి ఎలా బయటపడాలో తెలుపుతుంది. ప్రజలందరు కూడా " నేను చనిపోకూడదు " అని భావిస్తారు . కాని కేవలం తెలివైన వ్యక్తి మాత్రమే "ఎందుకు నేను బలవంతంగా చనిపోవాల్సివస్తుంది?" అనేది ప్రశ్నిస్తాడు. ప్రజలు మరణం గూర్చి ఆలోచించడానికి ఇష్టపడరు, కాని ఒక రోజు అందరు మరణించాల్సిందే. ఒక సహజ విపత్తు గూర్చి మాట్లాడుకుందాం. ఇటీవల నేను ఒక ముందు రూములో కూర్చున్నప్పుడు, భూకంపం వచ్చి చిన్నగా వణుకుతున్నట్టుగా అనుభవం కలిగింది. ప్రజలందరూ కూడా ఏడవడం మొదలుపెట్టారు. ఒకవేళ పెద్ద భూకంపమే వస్తే, ప్రతీ ఒక్కరూ భయాందోళనకు గురవుతారు. ఈవిధంగా మనందరం కూడా మరణించబోయే వాళ్ళమే! మరణించాల్సిందే! కాని ఎవ్వరూ కూడా ఏవిధంగా మరణం నుంచి బయటపడాలి అనే దాని గూర్చి ఆలోచించరు.

ఈ దేహాన్ని వదిలేసిన తర్వాత ఎవరైతే చెడుపనులు చేస్తారో వాళ్ళకే యమరాజు దర్శనమిస్తాడు, కాని భక్తులకు కాదు. ఈ విషయానికి సంబంధించి శ్రీమత్ భాగవతంలో ఒక వృత్తాంతం ఉంది. అజామిలుడు అనే వృద్ధ బ్రాహ్మణుడు ఉండేవాడు. అతను చాలా పాపాత్ముడు. అతనికి చిన్న కూమరుడంటే చాల ప్రీతి. మరణించే సమయంలో అజామిలుడు భయంకర ఆకృతిలో ఉన్న నలుగురు యమదూతలను చూస్తాడు. యమదూతలను చూసిన వెంటనే అజామిలుడు మిక్కిలి భయంతో తన కుమారునితో ఇలా అన్నాడు, " నారాయణ దయచేసి ఇటురా! నాకు చాల భయంగా ఉంది!"

వెనువెంటనే నలుగురు విష్ణు దూతలు అక్కడికి వచ్చి ఆ యమదూతలను అడ్డగిస్తారు. "నారాయణ" అనే నామానికున్న శక్తి ఎటువంటిదో చూడండి! కేవలం ఆ నామాన్ని జపించడం వల్ల అజామిలుడు వైకుంఠం వెళ్ళే అర్హతను సంపాదించాడు. అజామిలుడు తన కొడుకు నామాన్ని ఉచ్చరిస్తున్నప్పుడు, భగవంతుని నామాన్ని ఉచ్చరిస్తున్నాడనే భావం కనబడదు. విశ్వనాథ చక్రవర్తి ఠాకూర్ల వారు దీని గూర్చి వ్యాఖ్యానిస్తూ, అజామిలుడు తన కుమారున్ని పేరు పెట్టి పిలుస్తున్నప్పుడు, ఖచ్చితంగా భగవంతుణ్ణి స్మరించాడు అని చెప్పారు.

**అజామిలుడు బ్రాహ్మణుని కుమారుడు కావడం చేత బాల్యం నుంచే నారాయణుని భక్తునిగా పెరిగాడు. కాని ఒక వేశ్యతో సహజీవనం చేయడం వల్ల, అతనికున్న బ్రాహ్మణ గుణాలన్నిటిని కోల్పోయాడు. ఇది సహజం. కేవలం ఒక వేశ్య సాంగత్యం చేత అతను ఒక త్రాగుబోతుగా, మోసగాడుగా, దొంగగా, మాంసాహారిగా మారిపోయాడు. ప్రస్తుత కాలంలో ప్రజలు, వేశ్యా సాంగత్యన్ని పొందడం పెరుగుతూ పోతూ ఉంది. వేశ్య వృత్తి అనేది బహిరంగ మార్కెట్గా మారింది. ఇది మన ఆధునిక నాగరికత.**

ఆవిధంగా అజామిలుడు ఒక బ్రాహ్మణ పుత్రుడు, నియమబద్ధంగా అన్ని నియమాలను పాటిస్తూ ఉండేవాడు. కాని ఒకవేశ్యా సాంగత్యాన్ని పొందినవెంటనే, ఈ విధంగా దిగజారిపోయాడు. అయినప్పటికీ అంతకుముందు చేసిన భగవంతుని సేవ వలన, మరణించే సమయంలో భగవంతుని నామాన్ని స్మరించగలిగాడు.

శాస్త్రంలో ఒక చోట ఒక మహ్మదీయుడు అడవి పందిచే ఎలా దాడి చేయబడ్డాడో వివరించబడింది. అది తన దంతాలతో అతన్ని కొరుకుతున్నప్పుడు హారామ! హారామ! అని అరిచాడు. అయినా కూడా అతను హారామ! అని పలకడం వల్ల " ఓ నా రామచంద్ర" అనే పలుకు యొక్క ఫలితం పొందాడు. మహమ్మదీయుల ప్రకారం హారామ అంటే అసహ్యకరమైనదని అర్థం.

భగవంతునికి, అతని నామానికి ఎటువంటి భేదం లేదు. కృష్ణుని యొక్క నామాన్ని జపిస్తున్నప్పుడు, అతని ప్రత్యక్ష దర్శనాన్నే పొందిన ఫలితాన్ని పొందుతాము. అది శ్రీకృష్ణుని యొక్క సంపూర్ణ స్వభావం. కృష్ణుని యొక్క దేహంలో ఉన్నశక్తి అంతా, ఆయన యొక్క నామంలో కూడా ఉంటుంది. అందువల్ల ఆయన యొక్క నామాన్ని జపించడం చాలా ముఖ్యం. ఈ కలియుగంలో ధర్మాచరణ దిగజారడం వలన, కృష్ణునితో సాంగత్యం పొందడం చాల కష్టం. కాని కృష్ణుని నామాన్ని జపించినా చాలు, అది ఆయన యొక్క సాంగత్యంతో సమానం. భగవంతుని నామంతో సహవాసం చేసిన అది వారితో సహవాసం చేసినట్టే లెక్క. ఇది భగవంతుని నామాన్ని జపించడం వల్ల చేకూరే ప్రయోజనం. మనం శ్రీకృష్ణుని నామంతో సహవాసం చేయడం ద్వారా పరిశుద్ధులమవుతాము.

**శృన్వతాం స్వకథాం కృష్ణః**
**పుణ్యశ్రవణకీర్తనః |**
**హృద్యన్తఃస్థో హ్యభద్రాణి**
**విధునోతి సుహృత్సతామ్ ||**

అందువలన హరేకృష్ణ మంత్రాన్ని జపించి పుట్టుక , మరణం, ముసలితనం మరియు వ్యాధుల నుండి బయటపడటం ప్రతి ఒక్కరి విధి.

# సువర్ణావతారం

కృష్ణ-వర్ణం త్విశాకృష్ణం సంగోపంగాస్త్ర-పార్షదమ్
యజ్ఞైః సంకీర్తనప్రాయైర్ యజంత్య హి సుమేధసః

**ఈ కలియుగమునందు ఆవిర్భవించు సదా కృష్ణ నామ గానము చేయు భగవత్ అవతార మూర్తిని మేధోసంపత్తి కలిగిన మనుజులు సామూహిక సంకీర్తనలతో ఆరాధించెదరు. తన వర్ణము నలుపు కాకున్ననూ అతడు సక్షాత్తు శ్రీ కృష్ణుడే. అతడు తన అనుచరులు, దాసులు మరియు అత్యంత సాన్నిహిత్యులనే ఆయుధముల వలె కలిగి ఉండును..**

-- శ్రీమద్భాగవతం 11.5.32

ధారావాహిక -7


పౌగండవయస్సులో మహాప్రభువు లీలలు ఎంతో విశేషమైనవి. అపుడు చదువే ఆయన ముఖ్యకార్యముగా ఉండేది. గంగాదాస పండితుని దగ్గర వ్యాకరణము అధ్యయనము చేసేటప్పుడు మహాప్రభువు వ్యాకరణసూత్రాలను, నిర్వచనాలను ఒక్కసారి వినగానే నేర్చుకునేవారు. అచిరకాలములోనే మహాప్రభువు పంజీటీకాను వ్యాఖ్యానించడములో ఎంత ప్రవీణులయ్యారంటే చిన్నవాడే అయినప్పటికిని ఆయన విద్యార్థులందరినీ ఓడించేవారు.


ఒకరోజు శ్రీచైతన్యమహాప్రభువు తమ తల్లి పాదాల మీద పడి నమస్కరిస్తూ తనకు ఒకటి దానము ఇవ్వమని అడిగారు. "నాయనా! నీవు ఏది అడిగితే అది ఇస్తాను" అని తల్లి సమాధానమిచ్చింది. "అమ్మా! ఏకాదశిరోజు ధాన్యాలను తినకు" అని అపుడు మహాప్రభువు అన్నారు.

బాల్యము నుండే శ్రీచైతన్యమహాప్రభువు ఏకాదశిరోజు ఉపవాసము ఉండే పద్ధతిని ప్రవేశపెట్టారు. ఏకాదశిరోజు అన్నమును తినినవాడు తల్లిని, తండ్రిని, సోదరుని, గురువును చంపినవాడు అవుతాడని, అటువంటివాడు వైకుంఠానికి వెళ్ళినా తిరిగి పతనం చెందుతాడని స్కందపురాణము పలికిన విషయము శ్రీల జీవగోస్వామి విరచితమైన భక్తిసందర్భములో తెలుపబడింది. ఏకాదశిరోజు విష్ణువుకు అన్నము, పప్పుతోపాటు అన్నీ వండవచ్చును. కాని వైష్ణవుడు ఆ రోజు విష్ణుప్రసాదము అయినప్పటికిని అన్నమును తినకూడదని ఉపదేశించబడింది. విష్ణువుకు నైవేద్యం పెట్టని ఏ ఆహారపదార్థమును వైష్ణవుడు భుజింపడు. కాని ఏకాదశిరోజు అతడు విష్ణువుకు నైవేద్యము పెట్టినప్పటికిని మహాప్రసాదమును తీసుకోకూడదు. అటువంటి ప్రసాదాన్ని మర్నాడు తినడానికి దాచి ఉంచుకోవచ్చు. అంటే విష్ణువుకు అర్పించినప్పటికిని ఏ రకమైన ధాన్యాన్నైనా భుజింపడము ఏకాదశిరోజు కచ్చితంగా నిషేధించబడింది.

"చక్కని మాట చెప్పావు. ఇక ఏకాదశిరోజు అన్నమును తినను" అని శచీమాత పలికి, ఆ రోజు నుండి ఏకాదశిరోజు ఉపవాసము ఉండడం ప్రారంభించింది.

తదనంతరము పెద్దవాడైన విశ్వరూపుడు యౌవనవంతుడు కావడం గమనించిన జగన్నాధమిశ్ర అతనికి వివాహం చేయడానికి కన్యాన్వేషణము చేయాలనుకున్నారు. అది విని విశ్వరూపుడు వెంటనే ఇల్లు వదిలి వెళ్ళిపోయి సన్యాసము స్వీకరించి తీర్థాటనము మొదలుపెట్టాడు. తమ పెద్ద కుమారుడు విశ్వరూపుని నిష్క్రమణమును గురించి విని శచీమాత, జగన్నాధమిశ్ర అమిత దుఃఖితులయ్యారు. కాని శ్రీచైతన్యులు వారిని దుఃఖ విముక్తులను చేసినారు.







ఆ తర్వాత నవద్వీపవాసి, బ్రాహ్మణ వంశీయుడైన వనమాలి, లక్ష్మీదేవితో మహాప్రభువు వివాహాన్ని ఏర్పాటు చేశాడు. పూర్వము అతడు రామచంద్రుని వివాహానికి సంప్రదింపులు చేసిన విశ్వామిత్రుడు, రుక్మిణితో శ్రీకృష్ణుని వివాహానికి సంప్రదింపులు చేసిన బ్రాహ్మణుడు. అదే బ్రాహ్మణుడు చైతన్యలీలలో మహాప్రభువుకు పెళ్లి కుదిర్చేవానిగా వర్తించాడు. ఆ విధంగా కొన్ని రోజులకే మహాప్రభువు లక్ష్మీదేవిని వివాహం చేసుకొన్నారు.

పదుకొండవ ఏట శ్రీచైతన్యమహాప్రభువు శిష్యగణముకు పాఠాలు చెప్పడము మొదలుపెట్టారు. అది ఆయన కైశోరావస్థ ఆరంభానికి సూచకము. మహాప్రభువు అధ్యాపకుడు కాగానే అనేకమంది విద్యార్థులు ఆయన దగ్గర చేరారు. ఆయన చేసే వివరణ పద్ధతికి ప్రతియొక్కరు అతివిస్మితులయ్యారు. సర్వశాస్త్రచర్చలలో మహాప్రభువు పండితులందరినీ ఓడించారు. అయినా అయన వినయస్వభావము కారణంగా వారిలో ఎవ్వరూ దుఃఖితులు కాలేదు.

కొన్నిరోజుల తర్వాత ఆయన తూర్పుబెంగాలుకు వెళ్లారు. ఎక్కడకు వెళ్ళినా ఆయన సంకీర్తనోద్యమాన్ని ప్రవేశపెట్టారు. తూర్పుబెంగాలులో తపనమిశ్ర అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. జీవితలక్ష్యమేమిటో లేదా జీవితలక్ష్యాన్ని సాధించే విధమేమిటో అతడు నిశ్చయించుకోలేకపోయాడు. మనిషి పుస్తకాల పురుగై పలు గ్రంధాలను శాస్త్రాలను చదివితే, పలు రకాల వ్యాఖ్యానాలను, పలువురి ఉపదేశాలను వింటే హృదయములో భ్రమ కలుగుతుంది. ఈ రకంగా అతను నిజమైన జీవితలక్ష్యాన్ని నిశ్చయించుకోలేడు. ఆ విధంగా భ్రమితుడైన తపనమిశ్రునికి కలలో ఒక బ్రాహ్మణుడు నిమాయి పండితుని (శ్రీచైతన్యమహాప్రభువు) చెంతకు వెళ్ళమని మార్గదర్శనము చేశాడు. కల గనిన తర్వాత తపనమిశ్ర శ్రీచైతన్యుల పాదపద్మాలను ఆశ్రయించి స్వప్న వృత్తాంతాన్ని ఆయనకు పూర్తిగా వివరించాడు. మహాప్రభువు సంతుష్టులై జీవితలక్ష్యము గురించి, ఆ లక్ష్యసాధనమును గురించి ఉపదేశించారు. నామసంకీర్తనము (హరేకృష్ణ మహామంత్ర కీర్తనము) చేయడమే విజయానికి మూల సిద్ధాంతమని ఆయన ఉపదేశము కావించారు.


# గోవర్ధన ఉత్సవం



శ్రీ కృష్ణుడు గోవర్ధన గిరిని చిటికెన వేలుతో పైకెత్తి వృందావన వాసులను రక్షించే లీలను కొనియాడుతూ కార్తీక మాసంలో జరుపుకునే ఉత్సవమే ఈ గోవర్ధన ఉత్సవం. దీన్ని దీపావళి మరుసటి రోజున జరుపుకుంటారు.

ఒకసారి వృందావన వాసులందరూ కలసి యజ్ఞం చేయదలచే సమయంలో, శ్రీకృష్ణుడు ఆ యజ్ఞాన్ని గోవర్ధన పర్వతానికి మళ్ళించాడు. ఈ పర్వతం మూలానే తమ ఆవులకు మంచి గడ్డి దొరుకుతున్నదని, దాని ద్వారా ఆవులు తియ్యనైన, కమ్మనైన పాలు ఇస్తున్నాయని,కావున అటువంటి పర్వతానికే యజ్ఞం చేయాలని శ్రీకృష్ణుడు సూచించాడు.అది తెలుసుకున్న ఇంద్రుడు, వృందావనంపై భారీ కుండపోత వర్షాన్ని కురిపిస్తాడు. అప్పుడు శ్రీకృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తి, బృందావన వాసులందరినీ రక్షిస్తాడు. ఇంద్రుడు తను చేసిన తప్పును తెలుసుకొని, శ్రీకృష్ణున్ని మన్నించమని ప్రార్థిస్తాడు. ఆవిధంగా దేవాదిదేవుడిని శరణుపొంది, భక్తితో





ఇంద్ర యజ్ఞాన్ని గోవర్ధన పర్వతంకు మరల్చమని శ్రీకృష్ణుడు వసుదేవునితో హితవు చెప్పడం

సేవలు చేసేవారు మరే ఇతర దేవతల ఆరాధనకు గాని లేదా ఇంకేవాటికైన బద్ధులై ఉండరు. శ్రీ మద్భాగవతంలోని దశమస్కందంలో ఈ గోవర్ధన లీల గూర్చి వివరించడమైనది.

వృందావన వాసుల అడుగుజాడల ప్రకారం మరియు శ్రీకృష్ణుల వారి సూచనలమేరకు ఈ ఉత్సవాన్ని ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో జరుపుకుంటారు. భక్తులు వివిధ రకాల ధాన్యాలు, పాలు, నెయ్యితో- అన్నం, పప్పు, హల్వా, పకోడా, పూరి, పాయసం, వివిధ రకాల స్వీట్లు, సందేశ్, లడ్డు, రసగుల్లా వంటి వంటకాలు చేసి, చిన్న పర్వతంలా అమర్చి భగవంతునికి నివేదిస్తారు. తర్వాత ఆ ప్రసాదాన్ని అందరికీ పంచిపెడతారు. కావున ఈ ఉత్సవాన్ని అన్నకూట ఉత్సవం అని కూడా అంటారు.

భక్తులు ఈ రోజున ఆవులను కూడా పూజిస్తారు. కృష్ణున్ని గోపాలుడు అని అంటారు. అంటే గోవులను రక్షించే వాడని అర్థం.

నమో బ్రహ్మణ్య దేవాయ గో బ్రహ్మణ హితాయ చ - విష్ణు పురాణం 1.19.65

గోవులు, బ్రాహ్మణుల శ్రేయోభిలాషిగా కృష్ణుణ్ణి వర్ణిస్తుంది పై శ్లోకం. చక్కగా అలంకరించిన ఆవులను, గోవర్ధనగిరి ముందు ఉంచి భక్తులందరూ ప్రదక్షిణలు చేస్తారు. శ్రీకృష్ణుల విగ్రహాలను గిరిధారిగా అలంకరిస్తారు. 8 శ్లోకాలతో రచింపబడిన గోవర్ధన అష్టకాన్ని పఠిస్తూ కృష్ణ బలరాముల వారికి మంగళ హారతిని ఇస్తారు.

## గోవర్ధన లీల

"శ్రీకృష్ణుని సేవలో ఉన్న భక్తులు ఇతర అన్ని బాధ్యతలనుండి విముక్తులవుతారు", అని కృష్ణ దాస కవిరాజు గోస్వామిచే రచింపబడిన చైతన్య చరితామృ (శ్రీ కృష్ణ చైతన్యుల జీవితం మరియు బోధనలు గూర్చిన శాస్త్రం ) చెబుతుంది. అతను ఇంకే విధిని నిర్వహించాల్సిన అవసరం లేదు. వేదాల్లో చెప్పబడే సాంప్రదాయక విధులను కూడా నిర్వహించాల్సిన అవసరం లేదు; మరే దేవతలను కూడా పూజించాల్సిన అవసరంలేదు. శ్రీకృష్ణుల వారు బృందావనంలో ఉన్నప్పుడు ఈ నియమాన్ని ధ్రుఢంగా నెలకొల్పారు.

ఇంద్రుడు దేవతలకు అధినాయకుడు, వర్షానికి అధిపతి. శ్రీకృష్ణుడు ఇంద్ర యజ్ఞాన్ని గోవర్ధనగిరికి మళ్ళించిన వెంటనే, ఇంద్రుడు ఐరావతంతో వృందావనం వచ్చి ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షాన్ని సృష్టించాడు. కృష్ణుడు గోవర్ధనగిరిని ఒక చేతితో ఎత్తి, వృందావన వాసులను, జంతువులను గిరి క్రిందకు రమ్మన్నాడు. అలా వారం రోజులు ఆకలి, దప్పిక ఇంకే ఇతర ఇబ్బందులు లేకుండా అందరూ పర్వతం క్రింద గడిపారు. ఇది చూసి ఇంద్రుడు ఆశ్చర్యానికి గురై, మేఘాలన్నిటిని వెనకకు రప్పించాడు. శ్రీ కృష్ణున్ని శరణు పొంది, వివిధ రకాల ప్రార్థనలు చేశాడు.

**కృష్ణ ప్రసాదేనా సమస్త శైల
సామ్రాజ్యం ఆప్నోతి చ వైరినోపి
సక్రష్య యా ప్రాప్త బలిం స సాక్షాత్
గోవర్ధనోమ్ దిశతామ్ అభీష్టం.**

ఓ గోవర్ధన పర్వతమా! శ్రీ కృష్ణుని దయతో పర్వతపు రాజువయ్యావు మరియు ఇంద్రునిచే మన్ననలు పొందావు. నా కోరికలు నెరవేర్చు.



ఇంద్రుడు తన తప్పును తెలుసుకొని శ్రీకృష్ణునికి క్షమాపణ కోరడం

శ్రీల ప్రభుపాద
హరే
కృష్ణ
మూవ్‌మెంట్



# శ్రీ గోవర్ధన పూజ

## శుక్రవారం, అక్టోబర్ 20, 2017

పత్రమునైనను, పుష్పమునైనను, ఫలమునైనను లేదా
జలమునైనను ప్రేమతోను, భక్తితోను ఎవరేని
అర్పించినచో నేను స్వీకరింతును.

శ్రీ కృష్ణ భగవానుడు, భగవద్గీత-9.26

దేవాలయానికి వెళ్లి
భగవంతున్ని మరియు వెజ్ కేక్
తో తయారు చేసిన గోవర్ధన
గిరిని దర్శించి, గోవర్ధన గిరి
చుట్టూ ప్రదక్షిణలు చేసి
చివరగా గోవర్ధన ప్రసాదాన్ని
స్వీకరించండి.

**అందరూ ఆహ్వానితులే...**

---

**హైదరాబాద్**
MLA కాలని, బంజారా హిల్స్
ఫోన్: 9391772355

**విశాఖపట్నం**
MVP కాలని, సెక్టార్ 4
ఫోన్: 9666611108

**విజయవాడ**
సాయి నగర్, బెంజ్ సర్కిల్
ఫోన్: 9342525862

**తిరుపతి**
కపిలతీర్థం రోడ్, నంది సర్కిల్
ఫోన్: 8184913970



# ఉపదేశ ఉపాఖ్యానం

శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకూరుల వారి సందేశాత్మక కథలు

## గోడ లేని మేడపై ఓ బడవ

ఓ రోజు ఓ బాలుడు ఇంటి మేడపై నుండి గాలి పటాన్ని ఎగరేస్తున్నాడు. అసలే ఆ పిల్లవానిది మందబుద్ధి, దానికి తోడు కనీసం అంచుగోడలు కూడా లేని మేడపై ఆటలాడుతున్నాడు. అలా ఎగురుతున్న గాలిపటాన్ని చూస్తూనే అందులో నిమజ్ఞమైపోయిన ఆ బాలుడు మేడ అంచుల వరకు వచ్చాడు. తోటి బాలులు కూడా ఇది గ్రహించక ఆ బాలున్ని ఇంకా బాగా గాలిపటాన్ని ఎగిరేసేలా ప్రోత్సహిస్తున్నారు. ఇంక మరో అడుగు వేస్తే కింద పడిపోతాడన్న అపాయాన్ని అక్కడున్న వారెవ్వరూ గుర్తించలేదు.

ఇంతలోనే అటుగా వెళుతున్న ఓ వ్యక్తి ఆ పిల్లవాన్ని చూసి పొంచివున్న ఆపదను గుర్తించాడు. వెంటనే పరుగు పరుగున వెళ్లి పిల్లవాడిని పక్కకు లాగేసాడు. వారిని మందలించి గాలిపటాన్ని, దారాలను లాగేసుకున్నాడు. కాని, అవివేకులైన ఆ పిల్లవాడు, అతని మిత్రులు ఆ వ్యక్తిని నిందించసాగారు. ఎవరో దారినపోయే రౌడీ తమను ఆడుకోనీయకుండా గాలి పటాలను, దారాలను లాగేసుకున్నాడని వాళ్ళ అమ్మా నాన్నలకు కూడా చెప్పారు. నిజమేంటో తెలుసుకోకుండా అందరూ ఆ వ్యక్తిని దొంగ, దుర్మార్గుడు, గూండా, దుష్టుడు, ఆకతాయి వెధవ అంటూ తిట్టసాగారు. మరికొందరు చేయికూడా చేసుకోబోయారు. పిల్లవాని ప్రాణాలను కాపాడిన ఆ వ్యక్తి వాటన్నిటినీ ఓర్పుతో సహించాడు.

### భావం

ప్రాపంచిక స్వభావం కలవారు కేవలం వారికి ఏది ఆనందాన్నిస్తుందో అదే చేస్తారు తప్ప వాస్తవంగా అది తమకు కీడు చేస్తుందా, మేలు చేస్తుందా అని ఆలోచించరు. మొదట్లో కాస్త ఇబ్బందిగా ఉన్నా చిట్టచివరకు ఆనందాన్నిచ్చే మంచి విషయాలను ఎంతమాత్రం ఆచరిద్దామని భావింపరు. మిత్రులంటూ మన చుట్టూ చేరిన వాళ్ళలో కూడా చాలామంది మన పతనానికి దారితీసే పలు ఇంద్రియ భోగాలనే ప్రోత్సహిస్తారు.

మన అదృష్టం కొద్దీ ఎప్పుడైనా సాధు మాహాత్ములను కలుసుకున్నప్పుడు, వారు మనకు జీవితంలో ఎదురయ్యే వివిధ నగ్న సత్యాలను గూర్చి ఉపదేశిస్తారు. ఒక చేదు మందులా ఆ వాక్యాలు వినడానికి ఇబ్బందికరంగా వున్నాసరే, మనం అంగీకరించలేకపోయినా సరే, వారు మాత్రం మనకు తెలియజేయాల్సిన సత్యాన్నే బోధిస్తారు. కాబట్టి, మన హితంకోరి మహాత్ములు చేసిన ఉపదేశాలు కాస్త కఠినంగా అనిపించినా, వాటిని స్వీకరించి ఆచరించగలిగితే ఉన్నత స్థితిని చేరుకోగలం. హరే కృష్ణ.





జపించండి...

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే

....ఆనందించండి







# నిరుపయోగమైన విద్య

ఒక ఊళ్లో నలుగురు స్నేహితులు ఉండేవారు. వాళ్లు ఒక ముని దగ్గరకు వెళ్లి, ఎవ్వరికీ నేర్పని విద్య ఏదైనా నేర్పమని కోరారు. అయితే అటువంటి విద్యలతో ఇబ్బందే తప్ప ఉపయోగం ఉండదని ఆ ముని చెప్పాడు. అయిన్పటికీ నేర్పమని పట్టుపట్టారు ఆ నలుగురు. తప్పేది లేక ముని ఆ నలుగురికీ నాలుగు ప్రత్యేక విద్యలను నేర్పాడు. వారు ఆ విద్యలను నేర్చుకుని, తమ ఊరికి ప్రయాణమయ్యారు.

ఒక అడవిగుండా ప్రయాణిస్తూండగా మార్గమధ్యంలో వాళ్లకి కొన్ని ఎముకలు కనిపించాయి. అవి చూడగానే ఆ నలుగురికీ తమ తమ విద్యలను ప్రదర్శించే అవకాశం దొరికిందనుకుని సంతోషం కలిగింది.

మొదటివాడు ఎముకల వాసన చూసి 'ఇవి సింహం ఎముకలు' అన్నాడు.

రెండవవాడు 'నేను నా విద్యతో వీటన్నిటినీ కలిపి అస్థిపంజరం చేస్తాను' అని అలాగే చేశాడు.

మూడవవాడు, 'నా విద్యతో ఈ అస్థిపంజరంపై మాంసాన్ని, చర్మాన్ని తెస్తాను' అని, మంత్రం చదివి, సింహాన్ని తయారుచేశాడు.



నాలుగవ వాడు 'ఇప్పుడు నా విద్యను ప్రదర్శిస్తాను చూడండి' అని మంత్రం చదివి ఆ సింహానికి ప్రాణం పోశాడు. దానికి ప్రాణం వచ్చింది.

వెంటనే సింహం లేచి కూర్చుంది. ఆ నలుగురు తమ తమ విద్యలు విజయవంతమైనందుకు సంతోషించారు. ఇంత మంచి విద్యలని ఇంతకాలం నేర్చుకోకుండా ఉన్నందుకు బాధపడ్డారు. 'ఇక బయలుదేరదాం' అనుకుంటూ ఉండగా వాళ్లు ప్రాణం పోసిన సింహం మీదకు దూకడానికి సిద్ధమయ్యింది.

ఎదురుగా ఉన్న నలుగురినీ చూసింది. తమ వల్ల ప్రాణం పోసుకున్న సింహం తమనేమీ చేయదనుకున్నారు నలుగురు స్నేహితులు. కానీ, ఆ సింహం అమాంతం వాళ్లని చంపి, తినేసి తన దారిన తాను వెళ్లిపోయింది!!

**అందుకే పెద్దల మాట వినాలి. లేకపోతే ఈ నలుగురు స్నేహితులకి జరిగినట్టే నష్టం వాటిల్లుతుంది.**

## పిల్లలూ! ఈ చిన్ని దామోదరున్ని రంగులతో నింపేయండి



పేరు: ............................................................ వయస్సు: .............. తరగతి: ..............................

చిరునామా: ........................................................................................................

........................................................................................................

........................................................................................ ఫోను నెం. ..............................

పై చిత్రానికి సరైన రంగులు వేసి మా చిరునామాకు పంపండి. ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేసి విజేతలను వచ్చే సంచికలో ప్రచురించగలము. రంగులు వేసిన చిత్రాన్ని ఫోటో తీసి మాకు వాట్సప్ ద్వారా లేదా ఈ-మెయిల్ ద్వారా పంపవచ్చు.

9133107700 harekrishnavani@gmail.com

# 'పరమపద' కేళి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | 3 | | | | ■ |
| 4 | ■ | | ■ | | ■ | 5 | ■ | 6 |
| 7 | | ■ | 8 | | | ■ | 9 | |
| ■ | ■ | 10 | ■ | | ■ | 11 | ■ | |
| 12 | | | | ■ | 13 | | | |
| | ■ | | ■ | 14 | ■ | | ■ | ■ |
| 15 | | ■ | 16 | | | ■ | 17 | 18 |
| | ■ | 19 | ■ | | ■ | 20 | ■ | |
| ■ | 21 | | | | | | | ■ |

**అడ్డము:**

1. శ్రీకృష్ణుడు ఎత్తిన పర్వతం
7. శ్రీ కృష్ణుని పది అవతారాలు
8. గొప్పదైనది
9. ఓ ఇతిహాస పేరులోని భగవన్నామము
12. ఈ మాసంలోని దీపాల పండుగ
13. యశోదమ్మ త్రాడుతో కట్టేసిన శ్రీకృష్ణుడు
15. ఆట వస్తువు
16. ప్రకృతి పచ్చదనం
17.తాత్కాలిక నివాసం
21. చైతన్య చరితామృత గ్రంథకర్త

**నిలువు:**

2. రంగు
3. బ్రహ్మ-మధ్వ-గౌడీయ పరంపరలోని 26వ ఆచార్యులు
4. భీముని ఆయుధం
5. సమస్తం తిరిగేసి
1. కృష్ణ-సత్యభామ వధించిన అసురుడు
10. అగ్ని
11. ________ సర్వ భూతేషు
12. దీనుల ఆశ్రయమైన దేవదేవుడు
14. నామాచార్య
18. కమలము
19. ఇచ్చ
20. సూర్యుడు
19. ఆదేశం

## కృష్ణ క్విజ్

**పిల్లలూ !! ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి చూద్దాం..!!**

**1) పరీక్షితుని శపించినది ఎవరు?**

**2) పాండవులు ఎన్ని సంవత్సరాలు అరణ్యవాసం చేశారు?**

**3) దమోదరాష్టకంతో శ్రీ కృష్ణుని కీర్తించిన ముని పేరేమిటి?**

**4) రాధారాణి నిర్మించిన కొలను పేరేమిటి?**

**5) భీష్మాచార్యుని తల్లిదండ్రులు ఎవరు?**

## కృష్ణ పజిల్

భగవంతుని కన్నా గొప్పది ఇది,
ఇది అంటే భూతానికన్నా ప్రమాదకరమని అంటారు,
నిరుపేదల వద్ద ఉండేది ఇది,
ధనవంతులకు కావలసింది ఇది,
మీరు తినేది కూడా ఇదే అంటే, ఇక పాయినట్టే!
ఇంతకూ ఏమిటో 'ఇది'? చెప్పగలరా??

పై వాటినన్నీ సరైన సమాధానాలతో మా చిరునామాకు పంపితే, విజేతలను వచ్చే సంచికలో ప్రచురించగలము. సమాధానాలను ఒక కాగితం పై వ్రాసి, ఫోటో తీసి 9133107700 సంఖ్యకు వాట్సప్ ద్వారా లేదా ఈ-మెయిల్ ద్వారా కూడా సందేశాన్ని పంపవచ్చు.

## ఈ క్రింది రెండు చిత్రాలలో తేడాలను కనిపెట్టగలరా?



## సెప్టెంబర్ మాస రంగుల పోటీల్లో విజేతలు





**జిష్ణు గుప్త, విశాఖపట్నం**
మొదటి స్థానం





**రోహన్**
రెండవ స్థానం



**హరిణి**
మూడవ స్థానం

## సెప్టెంబర్ మాస ఆబాల గోపాలం పజిల్స్ కు సరైన సమాధానాలు

### కృష్ణ క్విజ్

1. రావణాసురుడు
2. కావేరీ నది
3. శ్రీల హరిదాస ఠాకూర్
4. పాజక క్షేత్రం, ఉడిపి
5. శ్రీల ప్రభుపాద లీలామృత ఆధారంగా 6 సముద్రాలు దాటి వెళ్లారు

### తేడాలు కనిపెట్టండి

1. ఆవు మెడలోని గంట
2. బలరాముని చేతిలోని హలాయుధం 3. గోపబాలుని చేతిలోని కట్టె 4. కొమ్ముతో ఊదుతున్న వెనకాలి స్నేహితుడు
5. దూరంగా ఎగురుతున్న నెమలి

### పద కేళి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 శ్రీ | 2 కృ | ష్ణ | 3 జ | న్మా | 4 ష్ట | మి | |
| 5 హ | | త | | ల | | అ | | 6 చై |
| 7 రి | దా | | 8 సు | దూ | రం | | 9 ల | త |
| దా | | 10 ప | | త | | 11 న్య | | న్య |
| 12 స | నా | త | నం | | 13 స | త్య | భా | మ |
| ఠా | | సం | | 14 ఆ | | ము | | హా |
| 15 కూ | ర్మ | | 16 శ్రీ | రా | మ | | 17 వి | ప్ర |
| రు | | 18 ర్తి | | ధ | | 19 ఆ | | భు |
| | 20 సం | కీ | ర్త | న | య | జ్ఞ | ము | |


**కృష్ణ పజిల్** మొదటిది గోధుమ వర్ణపు గోవు – లక్ష్మి, రెండవది తెల్లటి గోవు – సురభి, మూడవది ఆవు దూడ – పద్మ, ఇక చివరిదైన నాల్గవది నల్లటి గోవు – కృష్ణ !!

**న జాయతే మ్రియతే వా కదాచిన్ నాయం భూత్వా భవితా వా న భూయః |**
**అజో నిత్యః శాశ్వతోయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ||**

**శ్రీమద్భగవద్గీత 2.20**

**ఆత్మకు ఎన్నడును జన్మగాని, మృత్యువు గాని లేదు. అది జన్మింపలేదు, జన్మింపదు, జన్మింపబోదు. జన్మరహితమును, నిత్యమును, శాశ్వతమును, పురాతనమును అగు అట్టి ఆత్మ దేహము చంపబడినను చంపబడదు.**


భగవానుని అణుపరిమాణ అంశయైన ఆత్మ భగవానునితో గుణరీతిన సమానమైనది. దేహము వలె అది మార్పు చెందదు. కనుకనే అది కొన్నిసార్లు స్థిరము లేదా కూటస్థమని పిలువబడుతుంది. తల్లి గర్భము నుండి జన్మించుట, స్థితిని కలిగియుండుట, పెరుగుట, ఇతరములను సృష్టించుట, క్రమముగా క్షీణించుట, చివరికి నశించుట అనే ఆరు విధములైన మార్పులు దేహమునందు కలుగును. కాని ఆత్మ ఎప్పుడు అటువంటి మార్పుల నొందదు. అనగా జన్మము లేదు. కాని అది దేహమును స్వీకరించుట వలన దేహము జన్మము పొందుచున్నది. అంటే ఆత్మ జన్మము నొందుట లేదు. అలానే అది మరణమునకు సైతము గురు కాదు. జన్మించిన ప్రతి దానికి మరణము తప్పదు. కాని ఆత్మకు జన్మము లేనందున భూత, భవిష్యత్, వర్తమానములనునవి దానికి లేవు. నిత్యమును, శాశ్వతమును, పురాతనమును అగు ఆత్మ ఎప్పుడు ఆవిర్భవించెనో ఎట్టి చారిత్రిక ఆధారము లేదు. దేహభావన కారణముగా మనము ఆత్మ యొక్క జన్మాది విషయములను గూర్చి ప్రశ్నింపవచ్చును. కాని నిత్యమైన ఆత్మ ఎన్నడును దేహము వలె ముసలితనము నొందదు. కనుకనే ముదుసలి కూడా తన బాల్యము లేదా యౌవనములో కలిగియున్న ఉత్సాహమునే కలిగియుండును. దేహమునందు కలిగెడి మార్పులు ఆత్మపై ప్రభావము చూపవు. వృక్షముగాని లేదా మరే ఇతర భౌతికవిషయముల వలె గాని ఆత్మ క్షీణింపదు. ఇతరములను కుడా సృష్టింపదు. దేహము ద్వారా సృష్టింపబడు సంతానము వాస్తవమునకు భిన్నములైన జీవత్మలు. కాని దేహము కలిగియున్న కారణముగా వారు ఒక వ్యకికి సంతానముగా కనిపించు చున్నారు. అనగా ఆత్మ యొక్క ఉనికి కారణముననే దేహము వృద్ధినొందుచున్నది. అయినను ఆత్మ యందు మాత్రము మార్పులు లేదా ఇతర సృష్టులు కలుగవు. కనుకనే దేహమునందు కలిగెడి ఆరు మార్పులకు ఆత్మ అతీతమై యున్నది.



కఠోపనిషత్తు (1.2.18) నందు ఈ విషయమును పోలిన విషయమునే మనము గాంచగలము.

**న జాయతే మ్రియతే వా విపశ్చిన్**
**నాయం కుతశ్చిన్న బభూవ కశ్చిత్ |**
**అజో నిత్యః శాశ్వతో(యం పురాణో న**
**హన్యతే హన్యమానే శరీరే ||**

ఈ శ్లోకము యొక్క భావము ప్రస్తుత గీతాశ్లోకపు భావనతో సమానమైనను దీని యందు "విపశ్చిత్" అనే ప్రత్యేక పదము ప్రయోగింపబడినది. విద్వాంసుడు లేదా జ్ఞానవంతుడని దాని భావము. ఆత్మ అనునది జ్ఞానపూర్ణము లేదా సదా చైతన్యపూర్ణము. అనగా చైతన్యము ఆత్మ లక్షణమై యున్నది. కనక హృదయమునందు (అది నిలిచియుండు స్థానము) ఆత్మను కనుగొనలేక పోయినప్పటికిని ఆత్మ ఉనికిని చైతన్యము ద్వారా ఎవరైనను గుర్తింపవచ్చును. కొన్నిసార్లు మేఘముల కారణముగా లేదా ఇతర కారణము వలన సూర్యుని మనము ఆకాశము నందు చూడలేము. కాని సూర్యుని వెలుగును బట్టి పగటి సమయమును మనము గుర్తింతుము. తెల్లవారుఝామున కొంత వెలుగు వచ్చినంతనే సూర్యుడు ఆకాశమున ఉదయించినట్లు మనము తెలుసుకుంటాము. అదేవిధముగా సర్వదేహములందును (మనుజుడైనను లేదా జంతువైనను) చైతన్యముండును కావున ఆత్మ ఉనికిని మనము తెలిసికొనవచ్చును. కాని ఈ జీవ చైతన్యము భగవానుని చైతన్యమునకు భిన్నమైనది. ఏలయన భగవానుని చైతన్యము భూత, భవిష్యత్, వర్తమాన జ్ఞానపూర్ణమై యుండగా, జీవచైతన్యము మరుపు(forgetful) స్వభావము కలిగియున్నది.



# శ్రీల నరోత్తమ దాస ఠాకూర

**( శ్రీల నరహరి చక్రవర్తి విరచితమైన 'శ్రీ నరోత్తమ విలాసం' అను గ్రంథం నుండి సంగ్రహించబడినది )**

భక్తాగ్రేసరుడు, పరమ భాగవతోత్తముడైన శ్రీల నరోత్తమ దాసుల వారు గౌడీయ వైష్ణవ పరంపరకే మకుటము వంటివారు. గౌడీయ వైష్ణవ పరంపరలో 26వ ఆచార్యులైన వీరి జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయం. శ్రీ చైతన్య మహాప్రభువుల వారి ప్రేమ భక్తిరసా భావనల యందు తన్మయులైన భక్త బృందంలో ఒకరైన శ్రీల నరోత్తమ దాస ఠాకూరుల వారి జీవిత చరిత్రను తెలుసుకొని స్ఫూర్తిని పొందుదాం.

ఒకానొక సందర్భంలో శ్రీ చైతన్య మహాప్రభువులవారు తన అనుచరులతో కలిసి నృత్య సంకీర్తనలు గావిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మహాప్రభువుల వారు ఖేతూరి అనే గ్రామానికి వెళ్ళే మార్గాన్ని చూస్తూ "నరోత్తమ! నరోత్తమా!!" అని పిలుస్తూ ఆనంద పారవశ్యాలతో మునిగితేలసాగారు. ఈ విషయాన్ని గమనించిన మహాప్రభువుల వారి సన్నిహితులు త్వరలోనే 'నరోత్తమ' అనే ఒక పరమ భాగవతోత్తముడు జన్మించబోతున్నాడని గ్రహించగలిగారు. ఇంతలోనే ఆ సమయం రానేవచ్చింది. మాఘ మాసంలోని పూర్ణిమ తిథినాడు ఖేతూరి గ్రామంలో నారాయణి, కృష్ణానంద అనబడే రాజ కుటుంబీక దంపతులకు దేదీప్యమానంగా వెలుగొందుతున్న పండంటి బిడ్డ జన్మించాడు. దివ్య పురుషుని ఆకృతులతో జన్మించిన ఆ బాలున్ని చూసిన వారంతా తన్మయత్వం చెందారు. తన మనవడిని చూసేందుకు వచ్చిన వారికంతా వివిధ దాన ధర్మాలు చేశారు కృష్ణానందుని తండ్రి. రత్నాలహార కాంతిలా వెలుగొందుతున్న పిల్లవాని ముఖ తేజస్సును చూసి ఆ దంపతులు ముగ్ధులయ్యారు.

అలా రోజులు గడిచాయి. ఒక శుభ ముహూర్తాన పిల్లవానికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన పండితుడు ఆ పిల్లవాని శరీరంపై గల మంగళకరమైన చిహ్నాలను గుర్తించి ఈ పిల్లవాడు నరులలోకెల్లా అత్యంత గొప్పవాడవుతాడని చెప్పి, అందుకుగానూ పిల్లవానికి నోరోత్తమ అని నామకరణం చేశారు. ఇంతలో తండ్రి పిల్లవానికి అన్నం తినిపించబోగా పిల్లవాడు అంగీకరించలేదు. ఎంత ప్రయత్నించినా తినలేదు. విషయాన్ని గ్రహించిన పండితుడు, విష్ణువుకు సమర్పించిన ఆహారాన్ని తప్ప మరేదీ ఆ పిల్లవాడు స్వీకరించబోడని తెలిపాడు. వెంటనే అన్నమును విష్ణువుకు సమర్పించి తీసుకొని రాగా పిల్లవాడు తినసాగాడు. అప్పటినుండి, తన పిల్లవానికి కేవలం శ్రీ కృష్ణునికి సమర్పించిన ఆహారాన్నే ఇవ్వలిసిందిగా రాజైన కృష్ణానంద అందరికీ ఆజ్ఞాపించారు.

## నరోత్తముల విద్యాభ్యాసం

కొన్ని సంవత్సరాల తర్వాత విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన నరోత్తమ స్వల్ప కాలంలోనే ఎంతో ప్రజ్ఞావంతుడిగా గుర్తింపుపొందాడు. "నరోత్తమున్ని ఒక్కసారి చూస్తే చాలు, నా మనస్సులోని

కలతలన్నీ పోయి ఉపశమనం లభిస్తుంది", "ఈ యువరాజును ఎలా చూసినా అందంగానే కనిపిస్తాడు", "ఇంతటి అమోఘమైన పిల్లవాణ్ణి నేనెప్పుడూ చూడలేదు" అంటూ అలా ఊళ్ళోని వాళ్ళంతా కృష్ణానందుని పుత్రుణ్ణి నిత్యం కొనియాడుతూ ఉండేవారు.

తన పుత్రుణ్ణి వీక్షించినంత మాత్రానే కృష్ణానందునికి మిక్కిలి ఆనందం కలిగేది. అలా కొద్ది కాలం గడిచిన తర్వాత కృష్ణానందుడు ఆలోచిస్తూ "ఇక నా పుత్రుడు సర్వ విధాలా అర్హుడు. నా పుత్రునికి వెంటనే వివాహం జరిపించి ఇక నా బాధ్యతలను అప్పజెప్పి నేను విశ్రాంతి తీసుకోవాలి" అని భావించి, తన పుత్రునికి తగిన కన్యను వెతికేందుకు ప్రజ్ఞావంతులైన కయాస్థులను సంప్రదించాడు.

కాని, అక్కడ నరోత్తమ నిత్యం కృష్ణ భక్తి రస భావనలో మైమరిచిపోయి జీవించేవాడు. లౌకిక సుఖాల పట్ల సంపూర్ణంగా నిరాసక్తుడైన నరోత్తముడు, రాజరిక భోగభాగ్యాలు, సంపదలకు సంబంధించిన విషయాలను వినడానికి సైతం నిరుత్సాహం చూపేవాడు. ప్రాపంచిక జీవనంపై నిరాసక్తిని చూపుతున్న తమ కుమారుడి పట్ల నారాయణి, కృష్ణానందులు మిక్కిలి ఆవేదన చెందసాగారు. తమ కుమారుడిని చూసుకునేందుకు ప్రత్యేకంగా పలువురిని నియమించినా ఫలితం లేకపోయింది. నరోత్తముడు మాత్రం తనను ఈ రాజరిక చెరసాల నుండి విముక్తుణ్ణి చేయమని అనునిత్యం శ్రీకృష్ణున్ని ప్రార్థిస్తూ విలపించేవాడు. రెండుచేతులనూ పైకెత్తి "గౌరాంగా! నితాయ్! అద్వైతా! నన్ను ఈ నరకం నుండి రక్షించండి" అంటూ అర్థించేవాడు.

## కృష్ణదాస కవిరాజుల పరిచయం

ఆ సమయంలో శ్రీ చైతన్య మహాప్రభువుల లీలా విశేషాలు, బోధనలు పలు దేశాల్లో ప్రాశస్త్యం పొందసాగాయి. ఖేతూరి గ్రామంలోనే కృష్ణదాస కవిరాజులనబడే ఓ వృద్ధ బ్రాహ్మణుడు ఉండేవాడు. శ్రీ కృష్ణుని విశుద్ధ భక్తులైన వీరు నరోత్తమ అంటే ఎంతో అభిమానం. ప్రతిరోజూ తన పూజను ముగించుకొని నరోత్తముని చూడటానికి వెళ్ళేవారు. కృష్ణదాసుల సాంగత్యమే నరోత్తమునికి ఎంతో ఉపశమనాన్ని ఇచ్చేది. ప్రతిరోజూ కృష్ణదాసుల వారు శ్రీ చైతన్య మహాప్రభువు మరియు వారి అనుచరుల లీలా విశేషాలను నరోత్తమునికి తెలియజేసేవారు. వివిధ భక్తుల గొప్పదనాన్ని తెలుసుకున్న నరోత్తముడు ఎప్పుడు తనకు వారి సాంగత్యం లభిస్తుందో అని నిత్యం ఆలోచిస్తూ, ఎవ్వరినీ కలవలేని తన దీన స్థితిని చూసుకొని విలపించేవాడు.

## స్వప్నంలో గౌరాంగుని దర్శనం

ఒకరోజు నరోత్తముని స్వప్నంలో శ్రీ చైతన్య మహాప్రభువుల వారు దర్శనమిచ్చి నరోత్తముని అనుగ్రహించారు. మేలిమి బంగారు వర్ణంతో ప్రకాశిస్తూ, అత్యంత సుందర వదనుడైన గౌరాంగుని దర్శించిన నరోత్తముని అనుభూతి వర్ణనాతీతం. తన పాద పద్మాలను నరోత్తముని తలపై ఉంచిన మహాప్రభువు పలుకుతూ, "నరోత్తమ! విచారించకు. వెంటనే వృందావనానికి బయలుదేరి వెళ్ళు. అక్కడున్న లోకనాథుడనే నా ప్రియ భక్తుడు నీకు మహామంత్రాన్ని ఉపదేశిస్తాడు. నా ప్రణాళికలు ఎన్నో నీవు నిర్వర్తించాల్సి ఉంది. బయలుదేరు.." అని అన్నారు. శ్రీ నిత్యానంద ప్రభువు, అద్వైతులు, శ్రీవాస, గదాధరులు సైతం నరోత్తముని దీవించి వృందావనానికి బయలుదేరమని చెప్పారు. నిద్రనుండి మేల్కొన్న నరోత్తముడు తన స్వప్నాన్ని తలచుకొని ఆనందించాడు. తనకు కనిపిస్తున్న శుభ సూచికలను గుర్తించి, త్వరలోనే మంచి జరుగుతుందని కుతూహలంతో వేచిచూడసాగాడు.

## వృందావనానికి ప్రయాణం

అలా కొద్దిరోజుల తర్వాత, నరోత్తముని తండ్రి తన మనుషులతో పాటు వ్యాపారం పనిమీద గౌడ దేశానికి వెళ్లారు. నరోత్తమునికి అవకాశం రానేవచ్చింది. అమ్మతో ఏదో చెప్పి, తన చుట్టూ ఉండే సేవకులను సైతం మోసగించి ఎవ్వరి కంటపడకుండ ఇంటినుండి తప్పించుకొని వృందావన మార్గంలో పరుగులు తీశాడు. ఎవ్వరూ తనను గుర్తించని విధంగా వస్త్రధారణ చేసి వివిధ వనమార్గాలలో 15 రోజుల పాటు ప్రయాణించాడు.

విషయాన్ని తెలుసుకున్న నరోత్తముని తల్లిదండ్రులు విలపించసాగారు. విషయాన్ని తెలుసుకున్న వివిధ గ్రామాల్లోని ప్రజలు సైతం నరోత్తముని గురించే అంతా చర్చించేవారు. మార్గమధ్యంలో నరోత్తముడు బస చేసిన ప్రతిచోట వారి దివ్య గుణాలను ప్రజలు గుర్తించేవారు. సకల సౌకర్యాలు సమకూర్చేవారు. అయినా వాటిని స్వీకరించక, సంకీర్తనలతోనే గడిపేవారు. నరోత్తముడిని పంపివ్వడానికి గ్రామస్థుల మనసు అంగీకరించేది కాదు. నరోత్తముడే వారికి నచ్చజెప్పి తన ప్రయాణాన్ని కొనసాగించేవాడు.

అలా ప్రయాణిస్తూ, వ్రజ మండలాన్ని చేరిన నరోత్తముడు మథురలోని విశ్రామ ఘాట్ వద్ద యమునా నదిలో స్నానం చేసి సేదతీరాడు. ఆ తర్వాత ఏకాంతంగానే కీర్తన చేయసాగాడు. అక్కడికి సమీపానే ఉన్న ఒక బ్రాహ్మణుడు నరోత్తమునికి పలు రకాల కృష్ణ ప్రసాదాన్ని అందజేశాడు. వృందావనంలో నివసిస్తున్న వివిధ భక్తుల కుశలాన్ని తెలుసుకోవాలని ప్రశ్నించగా, శోక హృదయంతో రఘునాథ భట్ట, కశీశ్వర పండితులు, రూప సనాతనుల తిరోగమనాన్ని తెలిపాడు ఆ బ్రాహ్మణుడు. అది విన్న నరోత్తముడు శోకసముద్రంలో మునిగిపోయాడు. అదే రోజు రాత్రి తిరిగి వారంతా నరోత్తమునికి స్వప్నంలో దర్శనమిచ్చి పలు ఉపదేశాలు చేశారు. నరోత్తముని ఓదార్చిన ఆ బ్రాహ్మణుడు తన నివాసానికి రమ్మని ఆహ్వానించాడు. అయితే, తాను వృందావనానికి వెళ్లాలని, గోస్వాముల పాద పద్మాలను దర్శించాలని చెప్పి తనను దీవించాల్సిందిగా కోరి బయలుదేరారు.

నరోత్తముడు తన మనసులో, "ఏ విధమైన అర్హతలేని తనను వృందావనానికి మహాప్రభువుల వారు తీసుకొచ్చారు. లోకనాథుల వారు తనను

సేవకునిగా అంగీకరిస్తారా? గోస్వాముల పాదపద్మాలను నేను దర్శించగలనా? శ్రీనివాసాచార్యులు ఈ దీనునిపై దయచూపిస్తారా" అని చింతిస్తూ నడవసాగాడు.

### లోకనాథ గోస్వాముల ఆశ్రయం

నరోత్తముడు వృందావనానికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాసాచార్యులు, శ్రీ జీవ గోస్వాములు ఎంతోఆనందించారు.నరోత్తముని గురించి ముందుగానే శ్రీ చైతన్య మహాప్రభువులు తనతో చెప్పిన విషయాన్ని శ్రీ జీవ గోస్వాముల వారు గుర్తుచేశారు. వీరిని దర్శించిన నరోత్తముడు పాదాక్రాంతుడై వారి దీవెనలను అందుకున్నాడు. కాశీశ్వర పండితుని తర్వాత శ్రీ గోవింద మందిరంలో ప్రధాన అర్చకునిగా ఉన్న శ్రీకృష్ణ పండితులు కూడా నరోత్తమునికి స్వామివారి మాలను అందించి ఆశీర్వదించారు.

ఆ తర్వాత వెంటనే శ్రీ జీవ గోస్వాముల వారు నరోత్తముని తీసుకొని శ్రీ లోకనాథ గోస్వాముల వారి ఏకాంత కుటీరానికి వచ్చారు. నరోత్తముడు వచ్చిన విషయాన్ని జీవగోస్వాముల వారు లోకనాథుల వారికి తెలుపగా ఎంతో ఆనందించి ఆహ్వానించారు. నరోత్తమునికి వివిధ శాస్త్రాల పట్ల అవగాహన కలిగించమని జీవగోస్వాముల వారిని కోరి, కొన్నిరోజుల తర్వాత దీక్షను ప్రసాదిస్తానని చెప్పారు.

జీవ గోస్వాముల వారు నరోత్తముని వృందావనంలోని వివిధ మందిరాలకు తీసుకెళ్ళి శ్రీకృష్ణుని దర్శింపజేశారు. శ్రీ రఘునాథ దాస, గోపాల భట్ట గోస్వాములను దర్శింపజేశారు. శ్రీ రూప సనాతనుల సమాధి మందిరాలను దర్శించిన నరోత్తముడు తీవ్రంగా విలపించసాగగా జీవ గోస్వాముల వారే ఓదార్చారు. అలా వృందావనంలోని ప్రముఖ క్షేత్రాలన్నీటినీ దర్శింపజేసిన జీవ గోస్వామి, నరోత్తమునికి వివిధ శాస్త్రాలను బోధించారు. విషయ సంగ్రహణ, వివరణల్లో నరోత్తముల ప్రజ్ఞాపాటవాలను ప్రత్యక్షంగా చూశారు. మిక్కిలి సంతుష్టులైన లోకనాథ గోస్వాములు హరినామ మంత్రాన్ని ఉపదేశించి నరోత్తమునికి దీక్షను ప్రసాదించారు. విశేషమైన శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకున్న నరోత్తమునికి జీవ గోస్వాములవారు 'శ్రీ ఠాకూర మహాశయ' అన్న బిరుదును ప్రసాదించారు.

ఆ తర్వాతి కాలంలో గురువు మరియు శ్రీకృష్ణునిపై ఎన్నో కీర్తనలను రచించారు శ్రీ నరోత్తమ దాసులు. సంక్లిష్టమైన తత్వాన్ని సైతం సులభంగా బోధిస్తూ, సాధారణ ప్రజలను సైతం ఆలోచింపజేయగల ఆ సంకీర్తనలు గౌడీయ వైష్ణవ పరంపరలోనే విశేషమైనవిగా గుర్తింపుపొందాయి. తమ అవ్యాజ్యమైన కరుణా కటాక్షాలను మనందరిపై అనుగ్రహించాలని శ్రీ నరోత్తమ దాసుల వారిని ప్రార్థిద్దాం. హరే కృష్ణ.

1.

హరి హరి! విఫలె జనమ గొఙైను
మనుష్య జన్మ పైయా, రాధా కృష్ణ నా భజియా
జానియా సునియా విష ఖైను

**ఓ హరీ ! నేను నా జీవితాన్ని వ్యర్థంగా గడిపాను. మానవ జీవితం లభించినప్పటికీ రాధా కృష్ణులను పూజించలేకపోయాను, తెలిసి తెలిసి విషం త్రాగాను.**

2.

గోలోకేర ప్రేమ ధన హరి నామ సంకీర్తన
రతి నా జన్మిలో కేనె తాయ్
సంసార విషానలె దిబ నిశి హియా జ్వలే
జుర్జైతే నా కొయిను ఉపాయ

**గోలోక వృందావనంలో ఉన్న ప్రేమనిధి హరినామ సంకీర్తన రూపంలో ఉద్భవించింది. మరెందుకు నేను దానికి ఆకర్షితునవ్వటం లేదు? రేయింబవళ్ళు నా హృదయం భౌతికవాంచలతో రగులుతూంటుంది, కాని దాని నుండి ఉపశమించడానికి మార్గాన్ని వెతకడంలేదు.**







# "బ్లూ వేల్" వద్దు "బ్లూ బాయ్" ముద్దు

## మానసిక పరిపుష్టి ఆవశ్యకతపై ప్రత్యేక కథనం

ఆంగ్రీ బర్డ్స్, క్యాండీ క్రష్, జెల్లీ సాగా, కలర్ స్విచ్, పియానో టైల్స్, పోక్ మ్యాన్, టెంపుల్ రన్.. ఈ పేర్లకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇంటర్నెట్ ప్రపంచంలో చిన్నారుల నుండి యువత వరకు అందర్నీ ఆకర్షిస్తున్న ఆన్లైన్ ఆటలివి. సాధారణంగా ఆటలంటే అందరికీ ఇష్టమే. ఒక సరైన సమయ పాలన పాటిస్తే, ఎదిగే పిల్లల్లో మానసిక వికాసానికి కూడా ఆటలు దోహదపడతాయి. కాని, అదే పనిగా కంప్యూటర్లకు హత్తుకుపోయి అదో వ్యసనంగా మారకుండా చూడటంలో పెద్దల పాత్ర కూడా ఎంతైనా అవసరం. ఆన్లైన్ ఆట అంటూ ఇటీవల ఆటల జాబితాలో చేరిందే 'ద బ్లూవేల్ ఛాలెంజ్'. ఆట అంటూనే ప్రాణాలను వేటాడుతున్న ఈ కిల్లర్ గేమ్ ఎలా పిల్లల మానసిక బలహీనతలపై వేటు వేస్తుందో తెలుసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా ఆవశ్యకం.

రష్యా నుంచి పుట్టుకొచ్చిన ఈ ప్రాణాంతక క్రీడను రూపొందించింది ఫిలిప్ బుడేకిన్ అనే ఓ 22 ఏళ్ల యువకుడు. ఇతన్ని ఇటీవలే రష్యా పోలీసులు అదుపులోనికి తీసుకున్నా, ఆ ఆట అనేక కాపీ ప్రోగ్రామ్ ల రూపంలో ఇంటర్నెట్ లో వివిధ దేశాలకు విస్తరిస్తూనే ఉంది. మన దేశంలో కూడా ఈ 'బ్లూ వేల్ ఛాలెంజ్' గేమ్ సృష్టిస్తున్న అలజడి ఇంతా అంతా కాదు. గత నెలరోజుల్లో ఎంతో మంది పిల్లలు, టీనేజర్లు ఈ ఆట కారణంగా ఆత్మహత్య చేసుకున్నారన్న వార్తలు వెలువడడం ఎంతో మంది పిల్లల తల్లిదండ్రులను భయకంపితుల్ని చేసింది. అయితే ఈ ఆటకు నిజంగా పసిపిల్లలు ఆకర్షితులై అన్యాయంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారా అన్నది ఇంకా దర్యాప్తుల్లో నిర్ధారించాల్సిన విషయం. కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ, కేంద్ర హోం శాఖ, కేంద్ర సమాచార ప్రసారాల శాఖలు సైతం ఇప్పటికే ఈ ఆటను ఆడటానికి సంబంధించినవన్నిటినీ తీసివేయాల్సిందిగా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలకు మరియు గూగుల్, మైక్రోసాఫ్ట్, యాహూ లాంటి సర్చ్, వెబ్ సంస్థలకు ఉత్తర్వులు జారీచేసిందంటే

ఈ ఆట ప్రభావం ఎంతగా వుందో అర్థంచేసుకోవచ్చు.


ఇంతకీ ఏమిటీ ప్రాణాంతక ఆట? ఆటన్న పేరుతో ఎలా ఇది ప్రాణాలను వేటాడుతుందన్న వివరాల్లోనికి వెళితే.., మొదట్లో ఈ ఆట సరదాగా మొదలౌతుంది. ఆటలో పాల్గొన్న వారిని చాలా ఆటలాడిస్తుంది. అంతా గేమ్ లో భాగం అనుకుంటారు. కానీ, అది అవతలివాడి స్క్రీన్ ప్లేలో భాగమని గుర్తించలేరు. అలా ఆడిస్తూ, పాడిస్తూనే మానసిక బలహీనతలపై దెబ్బకొడుతూ చివరకు బెదిరిస్తూ చావుముంగిట్లోకి పిల్లలను లాక్కెళుతోందా గేమ్ !!

## ఆట కాదు.. ఇది వేట

ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా ఈ ఆట ప్రజలకు చేరుతుంది. ఆటలంటే ఉత్సాహం చూపే పిల్లలు ఇదేదో కొత్త ఆట, బావుందనే ఉద్దేశంతో ఆటలో పాల్గొంటారు. అలా పాల్గొన్నవారు 50 రోజుల్లో 50 పనులు చేసేలా ఈ ఆటని అవతలి వ్యక్తి నడిపిస్తూ ఉంటారు. చేతిపై తిమింగలం బొమ్మ గీసుకోవడం, అర్ధరాత్రి లేచి దయ్యాల సినిమాలు చూడటం, ఏకాంతంగా రైలు పట్టాలపై నడవడం, మేడ పైకెక్కి అంచులో నిలబడ్డం మొదలగు వింత వింత చేష్టలను చేయమని ఈ 50 రోజుల్లో ప్రేరేపించడం జరుగుతుంది. ఆటలో ముందుకు కొనసాగాలంటే ఇవన్నీ ఖచ్చితంగా చేయాలని భావించిన సభ్యులు, ముఖ్యంగా పిల్లలు అలా చేస్తూ, ఆ ఫోటోలను అవతలి వ్యక్తులకు పంపడం జరుగుతుంది. ఆ విధంగా ప్రతిరోజూ మానసికంగా క్రుంగదీస్తూ, ముఖ్యంగా పిల్లలను వారి వశపరచుకుంటారు. ఇక చివరి రోజు ఎదో విధంగా ప్రాణం తీసుకోమని చెప్పి పిల్లలు ఆత్మహత్యకు పాలుపడేలా చేసి తమ ఆటను, వేటను ముగించేస్తారు. ఇంతకన్నా సైకో గేమ్ మరేముంటుంది? ఈ ఆటకు సంబంధించిన ఒక సామాజిక మాధ్యమ వర్గంలోని సభ్యులలో 130 మంది ఇలా ఆత్మహత్య చేసుకున్నారనే విషయం రష్యాలో వెలుగుచూసింది. మన దేశానికి సైతం పాకేసిన ఈ కిల్లర్ గేమ్ ముంబై నగరంలో ఒక 14 ఏళ్ల అబ్బాయి, పశ్చిమ బెంగాల్లోని మిద్నాపూర్లో మరో 15 ఏళ్ల బాలుని ఆత్మహత్యలకు కారణమని పలు వార్తాంశాలు ఇటీవల వెలువడ్డాయి. దేశంలోని పలు పాఠశాలల్లో ఇటువంటి ఆటలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ పిల్లలకు, తల్లిదండ్రులకు తగు జాగ్రత్తలు తెలియజేస్తున్నారు.

## మానసిక పరిపుష్టి

అబం శుభం తెలియని పిల్లలు ఈ ఆటకు బలవుతున్న కారణంగా ఇందుకు సంబంధించి దేశంలోని పలు న్యాయస్థానాల్లో వివిధ వ్యాజ్యాలు దాఖలయ్యాయి. అయితే, కేవలం పిల్లలే కాదు, పలు యువకులు, ఉద్యోగస్థులు కూడా దీనివల్ల ప్రాభావితం అవుతున్నారన్న విషయం తెలిసి న్యాయస్థానాలు సైతం ఆశ్చర్యపోమాయి ప్రభుత్వానికి తగుచర్యలు



తీసుకోవాల్సిందిగా ఆదేశాలిచ్చింది.
అసలు ఎలా ఇటువంటి ఆటలు ఒకరిని ప్రాణాలు సైతం తీసుకునేలా ప్రభావితం చేస్తున్నాయన్న అంశాన్ని పరిశీలిస్తే, వ్యక్తుల మానసిక బలహీనతలే ప్రధాన కారణమని సులభంగానే గమనించవచ్చు. శరీర ఆరోగ్యం కోసం ఎన్నో జాగ్రత్తలు వహిస్తాం, మరి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలపై ఎంతమాత్రం మనం చొరవ చూపుతున్నాం అన్న అంశాన్ని కూడా పరిశీలించుకోవాలి. అందుకు మొదటగా అసలు మనస్సు, దాని లక్షణం ఏమిటన్న విషయం తెలుసుకోవడం ఎంతైనా అవసరం కాదంటారా?
మన భౌతిక శరీరంలోని ఎనిమిది అంశాలలో మనస్సు కూడా ఒకటని భగవద్గీత వివరిస్తుంది –

**భూమిరాపో'నలో వాయుః**
**ఖం మనో బుద్ధిరేవ చ |**
**అహంకార ఇతీయం**
**మే భిన్నా ప్రకృతిరష్టధా ||**

"భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము అను ఎనిమిది అంశముల సముదాయము నా భిన్నప్రకృతి యనబడును."
– భగవద్గీత 7.4

మన కంటికి కనిపించే ఈ స్థూలమైన దేహం ఎలా పంచ భూతాలతో నిర్మితమైందో, అలాగే మనస్సు, బుద్ధి, అహంకారమనే అంశాలతో నిర్మితమైనది సూక్ష్మ శరీరం. ఇవి కంటికి కనిపించనంత పలుచనైనవి. అందుకే మనస్సు, బుద్ధి ప్రతిఒక్కరికీ ఉన్నాయన్న విషయం అందరికి తెలిసినా ఎక్కడ ఉంటాయో చూపివ్వలేము. ఈ సూక్ష్మ శరీరాన్ని ఆంగ్లంలో 'సటిల్ బాడీ' (subtle body) అని అంటారు. ఈ ఎనిమిది అంశాలను ప్రతిపాదించిన శాస్త్రం, మన జీవితాన్ని నడిపించడంలో మనస్సు ఏ విధమైన పాత్రను పోషిస్తుందో కూడా వివరించింది –

**ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ**
**బుద్ధింతు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ**
**ఇంద్రియాని హయా నాహుః విషయాం**
**స్తేషు గోచరాన్**
**ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తేత్యాహుర్**
**మనీషినః**

"ఈ శరీరం ఒక రథమైతే, అందులోని ప్రయాణీకుడే జీవుడు. ఇక మనస్సు రథము నడిపే సాధనం కాగా, బుద్ధి రథసారథి వంటిది. ఇంద్రియాలు రథమునకు వున్న అశ్వముల వంటివి. కావున, ఇంద్రియాలు మరియు మనస్సు సాంగత్యంలో జీవుడు సుఖదుఃఖాలను అనుభవిస్తున్నాడు"
– కఠోపనిషత్తు 1.3.3 – 4

ఎలాగైతే రథసారథి కళ్ళెమును ఉపయోగించి అశ్వాలను నియంత్రిస్తూ ప్రయాణికుడిని గమ్యానికి చేరుస్తాడో, బుద్ధి కూడా మనస్సు అనే గొప్ప సాధనంతో ఇంద్రియాలను నిగ్రహించాలి. ఆ విధంగా బుద్ధి, మనస్సు మరియు ఇంద్రియాల సమన్వయముతో జీవుడు తన గమ్యాన్ని చేరుకోగలడు. ఇంద్రియాలకు యజమాని మనస్సైతే, మనస్సుకు యజమాని బుద్ధి. కాబట్టి సరైన బుద్ధిబలాన్ని పెంచుకున్నట్లయితే అది మనస్సును నియంత్రించడానికి ఉపయుక్తమవుతుంది. లేదంటే మనస్సే బుద్ధిని సైతం అతిక్రమిస్తుంది.

కృష్ణ చైతన్య సాధనకు బుద్ధి యోగమని కూడా పేరు. మన నిజ ఆత్మస్వరూపస్థితిపై మనకు అవగాహన కలిగినప్పుడు మాత్రమే ఈ మనస్సు, ఇంద్రియాలు, బుద్ధితో పాటు వాటిని నియంత్రించే మార్గాలపై ఆలోచించగలం. లేదంటే వాటికి బానిసలమై అవి ఆడించిన ఆటలల్లా ఆడతాము. అందుకే లేత మనస్సులు కలిగిన పిల్లలపై ఆ 'బ్లూ వేల్ ఛాలెంజ్' ఆట ఎక్కువగా ప్రభావం చూపుతుంది.
"మనయేవ మనుష్యానాం కారణం బంధ మోక్షయోః" అంటాడు పరమాత్మ గీతాచార్యుడు. మనస్సు యొక్క బలాన్ని సరిగ్గా వాడుకోగలిగితే అది మనకు ప్రయోజకత్వాన్ని సాధించిపెడుతుంది, అలా చేతకాకపోతే ఆ మనసే బంధనానికి గురిచేస్తుంది. బాల్యము నుండే కృష్ణ చైతన్య సాధనను ఆచరించవలసిన ఆవశ్యకతను శ్రీమద్భాగవతం ఇలా వివరిస్తుంది

**కౌమారాచరేత్ ప్రాజ్ఞో**
**ధర్మాన్ భాగవతానిహ**
**దుర్లభం మానుషం జన్మ**
**తదపి అధృవం అర్థదం**

– శ్రీమద్భాగవతం 7.6.1

బుద్ధిమంతులైన వారు బాల్యము నుండే ఈ మానవ దేహాన్ని భాగవత్సంబంధిత సేవలలో నియుక్తం చేయాలి. అన్య ప్రాణులలా మానవ దేహం సైతం అశాశ్వతమైనప్పటికీ, ఒక్క మానవ జన్మలో మాత్రమే భగవంతుణ్ణి సేవించేందుకు సకల సదుపాయాలు కలవు. అందుకే మానవ జన్మ సుదర్లభమైనది. త్రికరణ శుద్ధిగా ఏ కొద్ది మాత్రం భగవంతునికై ఆచరించిన సేవ సైతం జీవితానికి పరిపూర్ణత్వాన్ని ప్రసాదించగలదని ప్రహ్లాదుడు తెలిపిందే పై శ్లోకం.

## "ద బ్లూ బాయ్" ఛాలెంజ్

శ్రీమద్భాగవతంలో ఇలా పిల్లల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న వైనం పూతన వధ ఘట్టంలో కనిపిస్తుంది. కంసుడు పంపిన పూతన రాక్షసి పసి పిల్లల్ని చంపుతూ చివరకు చిన్ని కృష్ణుని చేతనే వధించబడుతుంది. తనను చంపటానికి మారువేషంలో వచ్చినది పూతన రాక్షసే అని తెలిసినప్పటికీ, పాలు సేవించేందుకు తన స్థనమును శ్రీ కృష్ణునికి ఇచ్చిన కారణంగా అదికూడా తనకు చేసిన సేవలా స్వీకరించి పూతనకు మోక్షాన్ని ప్రసాదించాడు ఆ కృష్ణ పరమాత్మ. కలియుగంలో రాక్షసత్వం పెద్ద పెద్ద దేహాకృతులలో ఉండదు. మద్యం, జూదం, వ్యభిచారం, మాంసాహారాల ద్వారా సమాజంలోనే భాగమై సత్యం, దయ, తపస్సు మరియు శౌచం అను నాలుగు

మూల ధర్మ స్తంభాలపై దాడి చేస్తుంది. ఈ ప్రాణాంతక "బ్లూ వేల్ ఛాలెంజ్" ఆటను ఆడుతున్న వారికి బహుశా కృష్ణ చైతన్యంలో గల అంతకన్నా ఆసక్తికరమైన ఆట "బ్లూ బాయ్ (కృష్ణ) ఛాలెంజ్" గురించి తెలిసుంటే దాని వలలో పడకుండా ఉండేవారు. కృష్ణ చైతన్యాన్ని అనుసరిస్తే సాక్షాత్తు శ్రీ కృష్ణునితో సంబంధాన్ని ఏర్పరచుకోవడమే. ఆనాడు గోవులను కాస్తున్న గోప బాలులపై ఎన్ని రాక్షసులు దాడి చేసినా చిన్ని కృష్ణుడే ఆ రాక్షసులను సంహరించి తన మిత్రులను రక్షించాడు. పరిపూర్ణ భక్తివిశ్వాసాలతో ఈ కృష్ణ చైతన్యాన్ని అనుసరిస్తే, ఎటువంటి రాకాసులకైనా సవాలు విసిరే ప్రధాన పది లక్షణాలను ఆ సాధకుడు పెంపొందించుకోగలడు. ఇక్కడే ప్రత్యేకంగా ఇవ్వబడ్డ ఆ లక్షణాలను గమనించేవుంటారు.
కలియుగంలో సంభవించే ఎన్నో దుష్పరిణామాల నుండి రక్షించుకోవాలనిన హరినామ సంకీర్తనమే కలియుగ ధర్మమని బృహన్నారదీయ పురాణమునందు ఇలా తెలుపబడింది –

**హరేర్నామ హరేర్నామ**
**హరేర్నామ కేవలం |**
**కలౌ నాస్త్యేవ నాస్త్యేవ**
**నాస్త్యేవ గతి రన్యథా ||**

"కపటము మరియు కలహములతో కూడిన ఈ యుగమునందు హరినామకిర్తనమే ఏకైక ముక్తిమార్గము. దానికి మించి వేరొకమార్గము లేదు. వేరొకమార్గము లేదు. వేరొకమార్గము లేదు."

కాబట్టి ప్రతి దంపతులు తమ గృహస్థ ధర్మంగా తమ పిల్లలకు నేర్పే లౌకిక విద్యా బోధనతో పాటు వారికి భగవత్సంబంధిత విషయాలపై ఆసక్తిని కూడా బాల్యం నుండే కలిగించిన, అది వారిలో తగిన మానసిక, బుద్ధి, ఆత్మ బలాన్ని పెంపొందించి వారిని సన్మార్గంలో ఎదిగేందుకు దోహదపడుతుంది.
మీ పిల్లలను వివిధ బాలవికాస కార్యక్రమాలలో చేర్పించాలనుకునే వారు మీ సమీపంలోని హరే కృష్ణ మందిరాన్ని సంప్రదించగలరు.

హరే కృష్ణ!



## "ద బ్లూ బాయ్ ఛాలెంజ్"


పది దశలలో కొనసాగే ఈ ఛాలెంజ్ చిట్టచివర అమితమైన ఆనందాన్నే పొందగలరు!
1. 'నేను ఎవరిని? భగవంతుడు ఎవరు? నాకు భగవంతునికి గల సంబంధమేమిటి?' అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస మొదలైనప్పుడే ఈ ఛాలెంజ్ మొదలవుతుంది!
2. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే శ్రీమద్భగవద్గీత మరియు శ్రీమద్భాగవతాలను ప్రతిరోజూ పఠించండి
3. పరమ సత్యాన్ని తెలుసుకున్న మహాత్ముల బోధనలను క్రమం తప్పకుండా వినండి
4. ఉదయాన్నే నిద్రలేచి హరే కృష్ణ మహామంత్రాన్ని కనీసం 108 సార్లు జపించండి. జపం సమయంలో ప్రతి నామంపై ధ్యాసను ఉంచే ప్రయత్నం చేయండి.
5. ఈ సాధన ద్వారా మీ బుద్ధి చురుకైన కత్తిలా తయారవటం మొదలవుతుంది. ఈ జ్ఞాన ఖడ్గంతోనే ఏది మంచి, ఏది చెడు అని వేరు చేయగలుగుతారు. మంచినే స్వీకరిస్తూ ముందుకు ప్రయాణించండి.
6. మీ తరహాలోనే ఈ "బ్లూ బాయ్ ఛాలెంజ్" ను ఆడుతున్న వాళ్ళ (భక్తులు) సాంగత్యంలో నివసిస్తూ, భక్తియుత సేవల్లో పరస్పరం సహకరించుకోండి.
7. పైన లభించిన జ్ఞాన ఖడ్గాన్ని మరింతగా పదును పెడుతూ హృదయంలో పాతుకుపోయిన కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యాలను పెకిలించివేసే ప్రయత్నం చేయండి. ఇది క్లిష్టమైన పనే సుమా..! అయినప్పటికీ పట్టువదలకుండా ప్రతిరోజూ ప్రయత్నించండి.
8. ఈ ప్రయత్నంలో మీ వెన్నంటే ఉంటూ మిమ్మల్ని అనుక్షణం సన్మార్గంలో నడిపిస్తున్న వాడు శ్రీ కృష్ణుడే (బ్లూ బాయ్) అని గ్రహించగలిగి నిర్భయులవుతారు.
9. వీటన్నిటి ద్వారా మీ జీవితాన్ని సార్థకం చేసుకుంటూనే, ఇతరులకు సైతం ఈ మార్గాన్ని బోధించి ఈ ఆటలో వారు సైతం విజయాన్ని పొందేలా చూడండి. ఇందుకు గురుదేవులే మీకు తగిన స్ఫూర్తిని, శక్తిని ప్రసాదించగలరు.
10. ప్రతిరోజూ ఆ "బ్లూ బాయ్" ను దర్శించే ప్రయత్నం చేయండి. గురువుల ఆదేశానుసారం నడుచుకోండి. మీరు మనస్ఫూర్తిగా ప్రయత్నిస్తే, ఇక తిరిగి ఈ భౌతిక జగత్తులో జన్మింపక ఇదే జీవితంలో ఆయన ధామాన్ని చేరుకొనగలరు.

**హెచ్చరిక:** ఈ ఛాలెంజ్ మధ్యలోనే వదిలేసినవారు, తిరిగి తదుపరి జన్మలో అదే అంకంనుండి కొనసాగించవలసి వుంటుంది. ఆటలో అన్ని దశలను పూర్తిచేసిన వారే చిట్టచివరగా విజేతలుగా నిలిచి సచ్చిదానంద స్వరూపాన్ని పొందగలరు.!!

గుర్తుంచుకోండి.. ఇది "బ్లూ బాయ్ ఛాలెంజ్". ఇందులో ఎవ్వరైనా పాల్గొనవచ్చు!!



# దీపావళి



దశరథ మహారాజు సుసంపన్నమైన అయోధ్య నగరాన్ని పాలించేవాడు. అతని ముగ్గురు భార్యల్లో, కైకయి అంటే మిక్కిలి ప్రేమ. ఈమె, కీలక సమయంలో దశరథున్నియుద్ధ ప్రమాదం నుండి రక్షించింది. అందుకు దశరథ మహారాజు కైకయికి రెండు వాగ్దానాలు చేస్తాడు.

దశరథునికి నలుగురు కుమారులు. రాముడు, పెద్దవాడు మరియు అందరికీ ఇష్టమైనవాడు. అతడు అతి సౌందర్యవంతురాలు మరియు భక్తురాలైన సీతను వివాహమాడాడు. రాముని పట్టాభిషేకానికి ముందు, కైకయి దశరథుడు తనకిచ్చిన వాగ్దానాలను గుర్తు చేసి భరతునుకి పట్టాభిషేకాన్ని జరిపించి రామున్ని 14 సంవత్సరాలు వనవాసానికి పంపమని కోరుకుంటుంది. ఆమె కోరికలను నెరవేర్చుకుంది.

కొద్దికాలానికే దశరథుడు అంతులేని ఆవేదనతో మరణిస్తాడు. వనవాస సమయంలో సీత రావణునిచేత అపహరించబడుతుంది. అప్పుడు రాముడు, వానరసైన్యాధిపతి అయిన హనుమంతుని సహాయంతో సీతను కాపాడి, రావణున్ని వధిస్తాడు. 14 సంవత్సరాల వనవాసం తర్వాత రాముడు మరియు సీత అయోధ్యకు తిరిగి వస్తారు.

వాళ్ళ గౌరవార్థం దీపావళిని జరుపుకుంటున్నాము. దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. నేటికీ దీపావళి రోజున భారతదేశంలో దుకాణాలన్నిటిని ప్రకాశవంతంగా అలంకరిస్తారు. ప్రతి ఒక్కరు కొత్తవస్తువులను కొనుగోలు చేస్తారు మరియు వాళ్ళ ఇళ్ళను అందంగా అలంకరించుకుంటారు. ప్రజలు వాళ్ళ స్నేహితులను, బంధువులను కలుసుకొని మిఠాయిలు పంచుకుంటారు. ఇళ్ళంతా బంధువులతో కళకళలాడుతుంది. ప్రతీ ఒక్కరూ సీతారాములు రాజ్యానికి తిరిగి వచ్చిన సందర్భంగా, వైభవంగా ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ విధంగా దీపావళి గతంలో జరిగిన విచారణ సంఘటనలను మర్చిపోయి, సంతోషాలను జీవితంలోకి ఆహ్వానించటానికి గుర్తుగా మారింది.

## దీపావళి జరుపుకోవటానికి గల ఇతర కారణాలు

**నరకాసుర వధ :** దీపావళి ముందురోజు రాక్షసుల రాజయిన నరకాసురున్ని కృష్ణుడు వధించి, అతని చెరనుండి 16000 మంది రాణులను రక్షిస్తాడు.

**లక్ష్మీదేవి పుట్టిన రోజు :** ఈ రోజున లక్ష్మీ దేవి సముద్ర మంథన సమయంలో ఆవిర్భవించింది.

**పాండవుల ఆగమనం :** 12 సంవత్సరముల వనవాసం తర్వాత పాండవులు ఈ రోజున రాజ్యానికి తిరిగివచ్చారు.



# ఎప్పుడు నాకు విముక్తి?

మీరు సేదతీరేందుకు ఏంచేస్తుంటారు? నిద్రిస్తారా? టీవీ లేక ఏదైనా సినిమాకు వెళ్తారా? లేదా ఏవైనా ఆటలు ఆడతారా? ఏదేమైనప్పటికీ, పలు పరిశోధనల ప్రకారం ఎక్కువ శాతం ఈ పై మూడింటినే చేస్తారట! అయితే ఇక్కడున్న ఆసక్తికర విషయమేమిటంటే ఈ మార్గాలన్నీ మనల్ని మనం వాస్తవము నుండి వేరు చేసుకునే ప్రయత్నపూర్వక ప్రక్రియలే! ఏదో చూశాం, కొన్నాము, ప్రయత్నించాం, ఇక విసిగిపోయి వదిలివేయటమే మిగిలుంది. చాలామంది తిరిగి తమకు అవే కావాలంటారు, కాని ఏ కొద్ది మంది మాత్రమే ఇక దాన్ని వదిలేసి అంతకన్నా ఉన్నతమైన దానికోసం అన్వేషిస్తారు. ఈ ఉన్నత ఆనందాన్వేషణ పూర్తిగా సహజమైనదే అంటుంది శ్రీమద్భగవద్గీత.

ఎవరైనా తుపాకీ గురిపెట్టి కాల్పులు జరుపుతామంటే నిలకడగా ఉండగలమా? ఎదిరించో, లేదా పరుగులు తీసో ప్రాణాలను రక్షించుకోవాలనే చూస్తాం. ప్రతినిత్యం ఆనందంగానే ఉండాలనే ఎప్పుడూ ఆలోచిస్తాం కూడా. ఎవ్వరు కూడా తాము భవిష్యత్తులో చింతించాలని ప్రణాళికలు వేసుకోరు. వీటన్నిటిపై ఒక్కసారి ఆత్మ పరిశీలనం చేసుకుంటే, అసలెందుకు మనం ఎప్పుడూ ప్రాణాలను రక్షించుకోవాలనే చూస్తాం, ఎందుకు నిరంతరాయమైన ఆనందాన్నే పొందాలని భావిస్తాం? పోనీ ఈ భావనలు మన ఒక్కరికే ఉన్నాయని అనుకుంటే అదీ పొరపాటే. సృష్టిలోని ప్రతి జీవి ఇలానే ఆలోచిస్తుంది. ఒక చిన్న చీమ సైతం ప్రాణహాని కలుగుతుందంటే పరుగులు తీస్తుంది. ఇంకా తన ప్రాణ పోషణకు కాలానికి అనుగుణంగా ముందుగానే ఆహారాన్ని సమకూర్చుకుంటుంది కూడా! వీటన్నిటినీ పరిశీలిస్తే, సకల జీవరాశుల్లో అంతర్గతంగా ఉండే ఆ గుణం ఒక్కటేనని అర్థమవుతుంది. అదే ఆనందాన్వేషణ!

వైదిక శాస్త్రాలు అందుకు గల కారణాన్ని వివరిస్తాయి. 'మమైవాంశో జీవలోకే జీవ భూత సనాతనః' అంటాడు గీతాచార్యుడు. సృష్టిలోని సమస్త జీవరాశులు ఆయన నుండి ఉద్భవించిన అంశములేనని దానర్థం. భగవంతుడు సచ్చిదానంత స్వరూపుడు అయినందున, ఆయన అంశలమైన మనం కూడా సత్-చిత్-ఆనందాల కోసమే ఆరాటపడతాం. కాకపోతే వాటి కోసం అసలైన చోట అన్వేషించటం తెలియక ఈ ఐహిక ప్రపంచంలో వెతుకుతున్నాం. వైదిక శాస్త్రాలు ఆధ్యాత్మిక జగత్తును గూర్చి వివరిస్తాయి. అక్కడ ప్రతి అడుగు నృత్యమే, ప్రతి పలుకు గానమే, ప్రతి చర్య ప్రేమ భక్తి భావనలతో నిండి ఉన్నదే, అక్కడి వాతావరణం మనలో నిత్యం ఆనందోత్సాహాలను పెంపొందించేవే. నిజమైన ఆనందాన్వేషణ అట్టి ఆధ్యాత్మిక జగత్తును పొందినప్పుడు మాత్రమే సంపూర్ణమవుతుందని, భగవంతుని అంశలమైన మనం పూర్ణుడైన భగవంతుని సేవలో నియుక్తమైనప్పుడే పరిపూర్ణతను పొందిన వారము కాగలమని శాస్త్రం బోధిస్తుంది. అప్పుడే మనకు నిజమైన విముక్తి. హరే కృష్ణ.

# సందేహాలు... ...సమాధానాలు



**- H.G. శ్రీ సత్యగౌర చంద్ర దాస, అధ్యక్షులు, హరే కృష్ణ మూవ్‌మెంట్ , హైదరాబాదు**

## 1. గ్రుడ్డు శాఖాహారమా? మాంసాహారమా?

జ) ఈ ప్రశ్నకు సమాధానం చాల మందికి ఆశ్చర్యాన్నికలుగజేస్తుంది. ప్రజాదరణ పొందిన నమ్మకానికి విరుద్ధంగా శాస్త్రపరంగా గ్రుడ్డు అనేది మాంసాహారం. అందులో ప్రాణం ఉంటుంది. కొంత కాలానికి గ్రుడ్డు నుండి కోడి పిల్ల వస్తుంది, అనుమతించి, దానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తే! ఈ సహజ పద్ధతిని అడ్డుకొని, గ్రుడ్డుని ధ్వంసం చేస్తే అది పాపం. ఏ జీవరాశి ఎదుగుదలనైన అడ్డుకొని, కేవలం నాలుకను సంతృప్తి పరచడం కోసం చంపితే తదనుగుణంగా పరిణామాలను ఎదురుకోవలసి వస్తుంది.

ఈ కృష్ణ చైతన్యంతో మేము కేవలం కృష్ణ ప్రసాదాన్ని మాత్రమే సేవించమని సలహాలిస్తాం. శ్రీకృష్ణుడు వేటినైతే అంగీకరిస్తాడో వాటిని మాత్రమే నైవేద్యంగా పెట్టి, తదనంతరం ప్రసాదంగా(భగవంతుని దయ) స్వీకరిస్తాం. ఎప్పుడైతే ఆహారాన్ని భగవంతునికి నివేదిస్తామో, అప్పుడు మనం పాపం నుండి బయట పడతాం. లేకపోతే ఆ ఆహారం అంతా పాపమే, అది శాఖాహారమైన లేదా మంసాహారమైనా. శాఖాహారం మాంసాహారం కన్నా ఉన్నతమైనది, కాని రెండు కూడా పాపాలే. కాని ఆహారాన్ని కృష్ణునికి నివేదించి స్వీకరిస్తే, అది ప్రసాదం అవుతుంది మరియు కర్మ నుండి విముక్తున్ని చేస్తుంది. ఇది సర్వోత్కృష్టమైన ఆహారం.

## 2. ధర్మానికి, మతానికి మధ్య భేదం ఏమిటి?

జ) మతం అంటే ఒకరకమైన నమ్మకం. అది మానవ జీవితంలో శాశ్వతమైన అంశం కాదు. ఈ రోజు ఎవరైనా వ్యక్తి ఏదో ఒక నమ్మకంతో ఉంటాడు, రేపు అతడు ఆ నమ్మకాన్ని లేదా మతాన్ని మార్చుకోవచ్చు.అలాంటి మతం తాత్కాలికమైనది మరియు శాశ్వతమైన గుణం లేనిది. తాత్కాలికమైనదేనికైనా ఆది, అంతం ఉంటుంది.

మరొకవైపు, ధర్మం, అన్ని జీవరాశుల యొక్క శాశ్వత స్వభావం గూర్చి సూచిస్తుంది. ధర్మం అనేది జీవి నుండి విడదీయలేని లక్షణం. ఉదాహరణకు పంచదార యొక్క ధర్మం తీయదనం. తీయదనం లేని చక్కెర ఎక్కడా ఉండదు. అలానే జీవుడు యొక్క ధర్మం ఏమిటంటే ,అన్ని సందర్భాల్లోనూ సేవించడం. మనమందరం భగవంతుని సేవకులం.ఇది అందరి ధర్మం. పంచదార నుండి తీయదనాన్ని విడదీయలేనట్టు, జీవుడు నుండి సేవను విడదీయలేము. మనం రోజంతా సేవిస్తాం. మన కుటుంబాలను, సమాజాన్ని, కంపెనీలను, దేశాన్ని మొదలైన వాటిని సేవిస్తాం. మనం, మన యొక్క కుక్కలను, పిల్లులను మరియు ఇతర జంతువులను కూడా సేవిస్తాం. చిట్టచివరికి, మనమందరం మన యొక్క ఇంద్రియాలకు సేవకులం.

ఇంద్రియాలను తృప్తి పరచడం కోసం మనం కఠోరంగా శ్రమిస్తాం. కాని ఎప్పుడైతే ఈ సేవను శ్రీ కృష్ణుల వారి యొక్క తృప్తి కోసం మళ్ళిస్తామో, అప్పుడది సనాతన ధర్మం అవుతుంది. ధర్మం అనేది శాశ్వతం అవుతుంది, ఎప్పుడైతే దాన్ని శ్రీ కృష్ణునితో ముడిపెడతామో!

నిజమైన మతం శ్రీకృష్ణున్ని ఎటువంటి హేతువులు లేకుండా ఎలా సేవ చేయాలని తన అనుచరులకు భోదిస్తుంది. ఇదే నిజమైన మతం మరియు సనాతన ధర్మం యొక్క సారాంశం.

**3. భర్త చనిపోతే భార్యను ఆ సతిలో తోసేయడం ఎంతవరకు సబబు? పాండురాజు మరణం తర్వాత మాద్రి కూడా సతి లోకి ప్రవేశిస్తుంది. బ్రిటీషర్లు ఈ మూఢనమ్మకాన్ని తొలిగించి మన దేశానికీ చాలా మంచిపని చేసారు. దీనిపై మీ వ్యాఖ్య?**

జ) సతి గూర్చి వేదాల్లో ప్రస్తావించబడింది. ఇది వైదిక కాలంలో ప్రతివ్రతా స్త్రీలు పాటించే విశ్వసనీయమైన విధానం. ఈ ఆచారాన్ని స్వచ్ఛందంగా పాటించేవారు. కాని ఎన్నడూ బలవంతపెట్టలేదు. చనిపోయిన భర్తతో పాటు తాను కూడా అగ్నిలోకి దూకి ఆహుతి అవడం ఆమె స్వతాహాగా తీసుకున్న నిర్ణయం. భక్తుడైనటువంటి భర్త లేకుండా ఒంటరిగా జీవించడాన్ని ప్రతివ్రతా స్త్రీ ఊహించుకోలేక స్వచ్ఛందంగా అగ్నిప్రవేశం గావించేది. ఇది బలవంతపు విధానం కానే కాదు.

మాద్రి తన భర్త పాండురాజు మరణించినపుడు స్వచ్ఛందంగా అగ్ని ప్రవేశం చేసింది. కుంతీ కూడా అదేవిధంగా చేయాలనుకుంది కాని పాండవుల బాగోగులు చూసుకోవాలని మునులు నచ్చజెప్పడం వలన కేవలం వాళ్ళ కోసం జీవించాలనుకుంది. చాలా కష్టంగా కుంతీ ఈ ప్రతిపాదనకి అంగీకరించింది. అంతేకాని, తనకు జీవితంలో బ్రతకాలని ఎటువంటి ఆశలు లేవు.

కాలానుగుణంగా భార్యాభర్తల మధ్య సంబంధం దిగజారి వాళ్ళ మధ్య ఆప్యాయతలు కరువయ్యాయి. భార్యలు ప్రతివ్రతా ధర్మం ఆచరించటం లేదు, అలానే భర్తలు దైవత్వ లక్షణాలను పెంపొందించుకోవటంలేదు. ఇటువంటి పరిస్థితులవల్ల సతి ఆచారం అర్థ రహితంగా మారింది. కొన్ని ప్రాంతాలలో ఇది ఒక బలవంతపు వ్యవహారం అయింది. ప్రజలు బలవంతంగా స్త్రీని భర్త చితిలోకి త్రోసివేయడం మొదలుపెట్టారు. ఇది వైదిక సాంప్రదాయానికి పూర్తిగా విరుద్ధం. అందువలననే హిందూసమజంలోని కొన్ని వర్గాలవారు ఈ బలవంతపు చట్టానికి వ్యతిరేఖంగా ఉద్యమాన్ని ఆరంభించారు. ఈ నిరసనలు మరియు సంస్కరణ కార్యక్రమాలను చూసి, బ్రిటీష్ ప్రభుత్వం వారు ఆ రోజుల్లో దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి, ప్రజల బాగు కొరకు దీన్ని రద్దు చేసారు. సమాజంలోని మేధావులు దీన్ని ఖండించడంతో వెంటనే ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసింది.

సతి చట్టం మూఢనమ్మకం కాదని గమనించండి. కాని దీని అమలు సరిగ్గా చేయలేదు. ఎప్పుడైతే ప్రజలు ఈ ఉద్దేశ్యాన్ని మరిచిపోయి కేవలం ఆచారనికే పరిమితమయ్యారో, అప్పుడే అది సెంటిమెంట్ గా మారి సమాజంలో ఉద్రిక్తను సృష్టించింది. దీనికి మరో ఉదాహరణ ఏమిటంటే కొన్ని మతాలవారు శాస్త్రంలో చెప్పబడే ఆచారాలకే పరితమై ఉద్దేశ్యాన్ని మరిచి ఉగ్రవాదులను ఉత్పత్తి చేయడమే!

**పాఠకులు తమ సందేహాలను ఉత్తరం, ఈ-మెయిల్ లేదా వాట్సప్ ద్వారా మాకు తెలియజేస్తే రానున్న సంచికలలో వాటికి సమాధానం తెలుపగలము**

9133107700 harekrishnavani@gmail.com



# ఉడుపి


ఉడుపి అనేది ప్రఖ్యాత శ్రీ కృష్ణ మఠానికి ప్రసిద్ధి. అలానే మధ్వాచార్యులు పుట్టిన స్థలం. వారు 13 వ శతాబ్దంలో ఈ మఠాన్ని స్థాపించారు. తొమ్మిది రంధ్రాలతో చేయబడిన నవగ్రహ కిండి అనే కిటికీ ద్వారా భగవంతుణ్ణి పూజించడం ఈ ఆలయ ప్రత్యేకత. వెండి పూతతో అద్భుతంగా చెక్కబడిన ఈ కిటికీ ద్వారా స్వామి వారిని కొలవడం సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆచారం. మధ్వాచార్యులు రావడానికి పూర్వమే దక్షిణ భారతదేశం నుండి భక్తులు వచ్చి, అతిపురాతనమైనటువంటి శ్రీ అనంతేశ్వర మరియు చంద్రమౌళీశ్వర స్వామివార్లను దర్శించుకొని, పునీతులయ్యారు. ఇది వేద విజ్ఞానానికి మంచి కేంద్రం.

## శ్రీ కృష్ణుల వారి విగ్రహం ఉడుపికి ఎలా వచ్చింది?

మధ్వాచార్యుల జీవిత చరిత్రను తెలిపే "మధ్వవిజయం"లో ఉత్తర భారతదేశంలో ఉన్న ద్వారకా నుండి దక్షిణ భారతదేశంలో ఉన్న ఉడుపికి శ్రీ కృష్ణుల వారి విగ్రహం సముద్రాన్ని దాటి ఎలా వచ్చిందో చక్కగా తెలపబడింది. ఉడుపిలో శ్రీకృష్ణ దేవాలయం ఉండాలని మధ్వాచార్యులు తలచారు.

5000 సంవత్సరాలక్రితం శ్రీ కృష్ణుల వారు చేసిన ముఖ్యమైన లీలలలో భాగమైన ద్వారకాలో, ఒక గోపి చందనపు రాయిలో ఈ విగ్రహం దాచబడింది. వైష్ణవులు స్నానమాచరించిన తర్వాత ఈ చందనంతో తిలకధారణ చేస్తారు. ఈ చందనపు రాళ్ళు అతి భారీగా ఉండడం వలన, వీటిని నావికులు ballast లుగా (నావ అడుగు భారంగా ఉంచేందుకు) వినియోగించేవారు. అందులో భాగంగా స్వామి వారు కప్పబడిన గోపి చందనం కూడా నావలోకి చేరింది. దక్షిణాది వైపు పయనిస్తున్న ఆ నావ, ఉడుపి దగ్గరకు వచ్చేసరికి పెద్ద తుపానులో చిక్కుకొని, ఆ ఒడ్డులో ఉన్న ఇసుకలో కూరుకుపోయింది.

ప్రఖ్యాతమైన 12 శ్లోకాలతో శ్రీ కృష్ణుల వారిని కీర్తిస్తూ, "ద్వాదశ స్తోత్ర" అనే రచనలో నిమగ్నమైన మధ్వాచార్యుల వారు అదేసమయంలో సముద్ర స్నానంకోసమని అక్కడకు వెళ్లారు (కొందరు స్వామి వారిని స్వాగతించడానికి వెళ్ళారని చెబుతారు). ఇసుకలో కూరుకుపోయిన నావికుల అరుపులు విని, మధ్వాచార్యుల వారు తన దగ్గర ఉన్న వస్త్రాన్ని ఆ దిశగా ఝుళిపించారు. దానితో ఒక్కసారిగా నావ


మధ్వాచార్యుల వారు శ్రీకృష్ణుల విగ్రహాన్ని ఉడిపికి తీసుకువెళ్ళడం

నీటిలో తేలింది. ఆనంద పారవశ్యంలో మునిగిన కెప్టెన్, మధ్వాచార్యుల వారిని నావలో ఉన్నదేనినైన కోరుకోమన్నాడు. మధ్వాచార్యుల వారు భారీగా ఉండే గోపి చందనాన్ని అడిగారు. దాన్ని పట్టుకొని సముద్రతీరంలో నడుస్తు ఉండగా, కొద్ది దూరంలో రెండు ముక్కలుగా విడివడి అందమైన బాలకృష్ణుడు, బలరాములు వెలువడ్డారు. బలరామున్ని, మల్పే అనబడే అదే సముద్ర తీరంలో వడభండేశ్వర అనే దేవాలయంలో ప్రతిష్ఠించారు. శ్రీకృష్ణుల వారిని ఉడుపిలో ఉన్న తన మఠంలో ప్రతిష్ఠించారు.

**గోపి చందనం విరిగి కృష్ణ, బలరాములు ఇసుక తిన్నెల్లో పడ్డప్పుడు, మధ్వాచార్యుల వారి 30 మంది శిష్యులు శ్రీ కృష్ణుల వారి విగ్రహాన్ని పైకి లేపడానికి ప్రయత్నించి చిన్న అంగుళం కూడా జరపలేక విఫలమయ్యారు. అలాంటి విగ్రహాన్ని మధ్వాచార్యుల వారు ఒక్కరే ప్రేమతో ఆలింగనం చేసుకొని, సముద్రతీరం నుండి 4 కిలో మీటర్లు నడిచి ఉడుపికి తీసుకువెళ్లారు. ఈ మధ్య మార్గంలో "ద్వాదశ స్తోత్రం" లో మిగిలి ఉన్న చివరి ఏడు శ్లోకాలను కూడా రచించారు. ఉడుపికి వచ్చిన తర్వాత స్వామి వారి విగ్రహాన్నిమధ్వసరోవరంలో స్నానమాచరించి, మఠంలో ప్రతిష్ఠించారు. శ్రీకృష్ణుల వారిని ఆరాధించడంలో కఠినమైన ప్రమాణాలను మధ్వాచార్యుల వారు ప్రవేశపెట్టారు.**

ఒకసారి శ్రీకృష్ణుని తల్లైనా దేవకి, శ్రీకృష్ణుల వారి బృందావన బాల్యలీలలను చూడలేకపోయానని దుఃఖించసాగింది. యశోదాదేవిని సంతోషింపజేసినట్లు, తనను కూడా కొన్ని బాల్యలీలలు చూపించి ఆనందింపచేయాలని ప్రార్థించింది.

ఒక్కసారిగా శ్రీకృష్ణుల వారు, బాల్య రూపాన్ని ధరించి, దేవకి ఒడిలో


గోపి చందనం నుండి బయటకు వెలువడిన గోపాల కృష్ణుడు

గ్రంతులేయడం మొదలుపెట్టాడు. దేవకి దేవి వెన్న చిలుకుతున్నప్పుడు, కొంటె బాలుడుగా ప్రవర్తించి, కుండను పగలగొట్టి, వెన్నను తింటూ శరీరమంతా పూసుకున్నాడు. కవ్వాన్ని, త్రాడుని దొంగిలించాడు. ఇలా కొంత సమయం గడిచిన తర్వాత, స్వామి వారు సచ్చిదానంద రూపంలోకి మారారు. దేవకి దేవి ఈ బాల్య లీలలను చూసి మిక్కిలి ఆశ్చర్యానికి గురయ్యారు.

శ్రీకృష్ణుల వారి భార్య అయిన రుక్మిణీ దేవి కూడా, స్వామి వారి ఈ లీలలను చూసి మిక్కిలి ఆకర్షితులయ్యారు. ఈ అద్భుత మధుర జ్ఞాపకాలను పదిల పరుచుకోవడం కోసం, రుక్మిణీ దేవి, అచ్చంగా స్వామివారిని పోలే, కవ్వం, త్రాడుతో ఉన్న బాలకృష్ణుని విగ్రహాన్ని ఇవ్వాల్సిందిగా అభ్యర్థించింది. శ్రీకృష్ణుడు ఆమె కోరికను నెరవేర్చాడు. అప్పటి నుండి రుక్మిణీ దేవి ఆ విగ్రహాన్ని పూజించడం మొదలు పెట్టింది. కొంతకాలం తర్వాత, శ్రీకృష్ణుడు ఆధ్యాత్మిక లోకానికి తిరిగి వెళ్ళిన పిమ్మట, అర్జునుడు ఆ విగ్రహాన్ని రుక్మిణివనంలో పాందుపర్చాడు. కొన్ని శతాబ్దాలు గడిచిన పిమ్మట, ఆ విగ్రహం గోపి చందనంతో పూర్తిగా ద్వారకాలో కప్పబడిపోయి, నావికుల ద్వారా ఉడుపికి చేరింది.

మధ్వాచార్యుల వారు ఈ భౌతిక ప్రపంచాన్ని విడిచి వెళ్ళేముందు, శ్రీకృష్ణుల వారి ఆరాధన మరియు వారి బోధనలను విస్తృత పరచడానికి 8 సన్యాస శిష్యులను నియమించారు. ప్రతీ

శిష్యుడు 2 సంవత్సరాలపాటు దేవాలయ కార్యనిర్వహణను పర్యవేక్షిస్తుంటాడు. దీన్ని పర్యాయ అని అంటారు. తదుపరి కార్యనిర్వహణ భాధ్యతలకోసం 14 సంవత్సరాలు వేచి ఉండాలి. ఈ కాలంలో ఆ శిష్యులు దేశ పర్యటనను గావించి, కృష్ణ తత్వాన్ని బోధించి,తదుపరి కార్యనిర్వహణ కోసం ద్రవ్యాన్ని సేకరిస్తుంటారు.

ప్రతీ సన్యాసి వారి వారి మఠాలను పర్యవేక్షిస్తూ, మధ్వాచార్యుల వారిచ్చిన దేవతా మూర్తులను ఆరాధిస్తుంటారు. పండుగని బట్టి ఒకసారి ఒక రథాన్ని, మరి కొన్ని సార్లు 3 రథాలను వినియోగిస్తారు. నాల్గవది సంపూర్ణముగా వెండితో కప్పబడి, ప్రత్యేకమైన ఉత్సవాల్లో వినియోగిస్తారు.

**అష్ట మఠాలు**

| క్ర. సం | మఠం పేరు | పూజించే ఉత్సవ విగ్రహం |
|---|---|---|
| 1 | కనియూర్ | శ్రీ నరసింహ |
| 2 | సోడే | శ్రీ భూవరాహ |
| 3 | పుతిగె | శ్రీ విట్టల |
| 4 | అడ్మార్ | శ్రీ కాళీయ మర్దన కృష్ణ |

| క్ర. సం | మఠం పేరు | పూజించే ఉత్సవ విగ్రహం |
|---|---|---|
| 5 | పేజావర | శ్రీ విట్టల |
| 6 | పాలిమర్ | శ్రీరామ |
| 7 | కృష్ణాపుర | శ్రీ కాళీయ మర్దన కృష్ణ |
| 8 | శిరూర్ | శ్రీ విట్టల |



మధ్వాచార్యుల వారు జన్మించిన గృహం




కనక దాసుల వారు శ్రీకృష్ణున్ని దర్శించుకున్న కిటికీ


## కనకన కిండి

కనక దాసుల వారు శ్రీకృష్ణుని గొప్ప భక్తులు. వాదిరాజు స్వామి వారికి సమకాలీనులు మరియు ప్రతి నిత్యం దేవాలయం ముందు భజనలు చేసేవారు. ఒకసారి ఉడుపిలో శ్రీకృష్ణుల వారిని దర్శించేదుకు వచ్చినపుడు అంటరానికులంలో పుట్టినందుకు దేవాలయంలోకి ప్రవేశింపచేయలేదు. కనకదాసుల వారి ఆరాధనను మెచ్చి, శ్రీకృష్ణుల వారు వెనకకు తిరిగి అక్కడ ఉన్న గోడకు కన్నం ఏర్పరిచి మరీ కనకదాసుల వారికి దర్శన భాగ్యాన్ని కల్పించారు. అప్పటి నుండి ఈ రంధ్రాన్ని కనకన కిండి అని పిలవడం మొదలు పెట్టారు. అప్పటి నుండి ఈ రంధ్రం ద్వారా అందమైన బాలకృష్ణుని దర్శనం మొదలైంది.

## ఉడుపిలో చూడదగ్గ ప్రదేశాలు

1. **పాజక క్షేత్ర :** ఇది ఉడుపికి 12 కి. మీ దూరంలో ఉంటుంది. ఇక్కడ మధ్వాచార్యుల వారు జన్మించారు.
2. **మల్పే బీచ్:** ఇక్కడ మధ్వాచార్యులు బలరాముల మూర్తిని ప్రతిష్టించారు
3. **పరుశురామ క్షేత్రం:** క్షత్రియులను సంహరించిన పరశురాముడు ఇక్కడే తపస్సును చేశాడు.
4. **అనంతేశ్వర దేవాలయం:** మధ్వాచార్యుల తల్లిదండ్రులు పుత్రప్రాప్తి కోసం 12 సంవత్సరాల పాటు ఇక్కడే స్వామిని ఆరాధించారు
5. **చంద్రమౌళేశ్వర దేవాలయం:** అనంతేశ్వరుని ఆలయ సమీపంలోనే తూర్పున నెలకొని వున్న శివాలయం ఇది.

# ఇంటింటా
# హరే కృష్ణ వాణి



**హరే కృష్ణ వాణి ఆధ్యాత్మిక మాస పత్రిక ద్వారా వైదిక విజ్ఞానాన్ని నిరంతరాయంగా కొనసాగించేందుకు 'హరే కృష్ణ వాణి శాశ్వత నిధి' కి విరాళాలు అందజేసి ప్రోత్సహించాల్సిందిగా కోరుతున్నాం.**

మహారాజ పోషకులు..... రూ. 1,00,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
రాజ పోషకులు.............. రూ. 50,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
పోషకులు........................ రూ. 25,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.

* విద్యాసంస్థలకు, గ్రంథాలయాలకు గాని అందజేయాలన్న వారు అందుకు తగిన సంవత్సర చందా విరాళాన్ని చెల్లిస్తే, మీ పేరుపై ఈ మాసపత్రికను వారికి ప్రతి మాసం పంపగలము

* మీ స్నేహితులు, ఆత్మీయులు, బంధువులకు సైతం బహుమతిగా ఈ మాస పత్రికను అందించి వారి ఆధ్యాత్మిక పురోగతికి పాత్రులు కాగలరు

* మాసపత్రిక వార్షిక చందా కేవలం రూ. 300/- మాత్రమే. 'పేటిఎం' ద్వారా కూడ చెల్లించి మీ చిరునామాను 'వాట్సాప్' ద్వారా పంపగలరు.

| | పూర్తి పేజీ | అర పేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| లోపలి పేజీలు | రూ. 30,000 | రూ. 15,000 | రూ. 7,000 |
| 2,3 కవరు పేజీలు | రూ. 40,000 | – | – |

* పై విరాళములు, ప్రకటనల చెల్లింపులను 'హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాదు వాణి' పేరున ఎం.ఓ /డి.డి./ చెక్ రూపంలో మా చిరునామాకు పంపగలరు.

* విరాళాలను ఆన్‌లైన్ ద్వారా కూడా పంపవచ్చు. అకౌంట్ వివరాలు: 'హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాదు వాణి', అకౌంట్ నెం. 8711895663, కోటక్ మహీంద్రా బ్యాంక్ ( IFSC: KKBK0000553 )

**పూర్తి వివరాలకు - ఫోన్: 9849588913, ఈ-మెయిల్: harekrishnavani@gmail.com**



# కార్తీక దామోదర వ్రతం

పద్మ పురాణంలో ఒక వ్యక్తి తన ఆర్థిక స్థోమతను బట్టి భగవంతునికి ఉత్సవాలను నిర్వహించాలని పేర్కొనబడింది. ప్రతీ ఒక్కరు వివిధ రకాలయిన ఉత్సవాలను ఏదోవిధంగా తప్పనిసరిగా నిర్వహించాలి. ఈ ఉత్సవ కార్యక్రమాలలో కెల్లా అత్యంత ప్రాముఖ్యమైనది ఊర్జవ్రతం. దీనినే దామోదర వ్రతం అని కూడా పిలుస్తారు. కార్తీక మాసంలో ( అక్టోబర్ – నవంబర్ ) ఈ వ్రతం నిర్వహిస్తారు. వృందావనంలో భగవంతున్ని దామోదర రూపంలో అలంకరించి ప్రత్యేకంగా ఉత్సవాలు నిర్వహిస్తారు. సంస్కృతంలో “దామ” అంటే ‘త్రాడు’ మరియు “ఉదర” అంటే ‘పొట్ట’ అని అర్థం. దామోదర అనగ యశోదచే కట్టివేయబడిన కృష్ణుడు అని అర్థం. భగవంతుని దామోదర రూపం వారి భక్తులకు చాల ప్రియమైనది, కావున కార్తీక మాసం లేదా దామోదర మాసం అంటే భక్తులకు చాల ప్రీతి. భక్తులందరు కూడా భగవంతుని అనుగ్రహం పొందటానికి అనుకూలమైన ఈ కార్తీక మాసంలో వివిధ వ్రతాలు చేస్తారు.

**పద్మ పురాణంలో సూత గోస్వామి ఈ విధంగా చెప్పారు ‘‘ఎవరైతే ఉపవాసాలు చేస్తూ నియమ నిబంధనల ప్రకారం ఈ దామోదర వ్రతాన్ని ఆచరిస్తారో వాళ్ళ దరికి యమదూతలు చేరరు’’ అని. వేదాల్లో పేర్కొనబడ్డ వంద యజ్ఞాలను నిర్వహించడం కంటే కూడా దామోదరవ్రత ఆచరణ ఉత్తమమైనది. అన్ని మాసాల్లో కెల్లా కార్తీక మాసం ఉత్తమమైనది మరియు భగవంతునికి అత్యంత ప్రీతిపాత్రమైనది. శ్రీమతి రాధారాణి ఈ కార్తీకమాసానికి అధిష్టానదేవత. ఈ కార్తీక మాసంలో ఏ వ్రతాన్ని ఆచరించిన సరే ఆ వ్రతం యొక్క ఫలితం తర్వాత వంద జన్మల వరకు కొనసాగుతుంది. అన్ని పవిత్ర పుణ్య స్థలాలలో స్నానం ఆచరించి, దానధర్మాలు చేసినప్పుడు వచ్చిన ఫలితం, కార్తీక మాసంలో దామోదర వ్రతం చేసిన ఫలితంలోని కోటి భాగంతో కూడా సమతుల్యం కాదు. ఈ కార్తీక మాసంలో ఎవరైతే విష్ణుమూర్తుని పూజిస్తారో వాళ్ళు వైకుంఠ ధామంలోకి అడుగుపెడతారు. హరికి సంబందించిన కథలను లేదా లీలలను ఎవరైతే ఈ మాసంలో శ్రవణం చేస్తారో, వాళ్ళు కొన్ని లక్షల జన్మల పాప ఫలితాల నుంచి విముక్తులవుతారు**

## దామోదర వ్రత ఆచరణ విధానం

కార్తీక మాసంలో వేకువ జామున్నే మేల్కొని స్నానం ఆచరించడం వల్ల వచ్చే ఫలితం, వివిధ తీర్థయాత్రల్లో చేసే పవిత్ర స్నానం వల్ల వచ్చే ఫలితానికి సమానం అని పద్మ పురాణం పేర్కొంటోంది.

కనీసం 108 సార్లు ( ఒక మాల ) హరేకృష్ణ మంత్రాన్ని జపించండి.

## కార్తీక మాసంలో నేతి దీపారాధన వల్ల చేకూరే ప్రయోజనాలు


స్కంధ పురాణంలో పేర్కొనబడిన, నారద మహర్షి మరియు బ్రహ్మల సంభాషణల ఆధారంగా ఈ క్రింది విషయాలు పొందుపర్చడమైనవి.

ఈ కార్తీక మాసంలో దామోదరునికి దీపారాధన చేయడం వలన కొన్ని లక్షల జన్మల పాపం పటాపంచలవుతుంది.

ఎటువంటి మంత్రాన్ని జపించకపోయినా, పవిత్ర కార్యాలు ఆచరించకపోయినా సరే, కార్తీక మాసం అంతా దామోదరునికి దీపారాధన చేస్తే చాలు అంతా పరిపూర్ణమౌతుంది.

వివిధ నదులు మరియు యజ్ఞాలు చేయడం ద్వారా వచ్చే పుణ్యఫలం కేవలం కార్తీక మాసంలో కేశవునికి దీపారాధన చేయడం ద్వారా పొందవచ్చు. తద్వారా పూర్వీకులకు మోక్ష ప్రాప్తి చేకూరుతుంది.

ఈ కార్తీక మాసంలో దామోదరున్ని కొలిచిన వాళ్లకి అదృష్టం,ఖ్యాతి వరిస్తుంది. అలానే ముల్లోకాల్లోని ఎటువంటి పాపాన్నైనా పారద్రోలుతుంది.



## దామోదర లీల

ఒకసారి యశోద దేవి తన ప్రియమైన పుత్రునికి పాలు ఇస్తున్నప్పుడు, పొయ్యి మీద పాలు ప్రొంగుతున్నట్టు గమనించింది. వెంటనే కృష్ణుణ్ణి క్రిందకు దించి అక్కడకు వెళ్ళింది. తల్లి యశోద తనను వదిలి వెళ్ళటంతో, కృష్ణుడు కోపగించి చిలకడానికి సిద్ధంగా ఉన్న వెన్నకుండను పగలగొట్టాడు. ఆ తర్వాత దొంగ కన్నీరు కారుస్తూ ఏకాంతప్రదేశంలో వెన్న తినడం మొదలు పెట్టాడు. యశోద కృష్ణున్ని వెతుకుతూ ఉండగా, ఆ దగ్గరలో ఉన్న రోలుపై కూర్చోవడం కంటపడింది. చేతిలో కర్రను పట్టుకున్న యశోదను చూడగానే, కృష్ణుడు రోలు పైనుంచి క్రిందకు దిగి భయంతో పరుగులు పెట్టడం మొదలు పెట్టాడు. గొప్ప యోగులకు కూడా చేజిక్కనటువంటి శ్రీకృష్ణ పరమాత్మను పట్టుకోవాలని యశోద అన్నివైపుల నుంచి వెంబడించింది. గొప్ప భక్తురాలైన యశోద ముందు దేవాది దేవుడు ఒక చిన్న బాలుడు వలె ఆడాడు. చివరకు యశోద శ్రీకృష్ణున్నిపట్టుకుంది. కృష్ణుడు ఏడుపు ముఖంతో కనిపించాడు. అతని యొక్క కళ్ళు భయంతో భీతిల్లినట్టు అగుపించాయి. భయంతో కనిపిస్తున్నతన పుత్రున్నిచూడగానే యశోద చేతిలో ఉన్న కర్రని విసిరివేసింది. అతన్ని శిక్షించేందుకు, త్రాడుతో కట్టి వేయాలనుకుంది. దేవాదిదేవుడయిన భగవంతుణ్ణికట్టిపడేయడంసాధ్యంకాదనే విషయం ఆమెకు తెలియదు. ఆమె కృష్ణున్ని త్రాడుతో కట్టివేయాలనుకున్న ప్రతిసారి త్రాడు రెండు అంగుళాలు తక్కువ కావడం గమనించింది. ఇంట్లో ఉన్న త్రాడులనన్నిటిని తీసుకువచ్చి వాటితో జతకలిపి మరల మరల ప్రయత్నించినప్పటికీ త్రాడు రెండంగుళాలు సరిపోకపోవడం ఆమెను విస్మయపరిచింది. ఆవిధంగా ప్రయత్నించి ప్రయత్నించి చివరకు అలసిపోయింది. కృష్ణ భగవానుడు తన తల్లి యొక్క కష్టాన్ని ప్రశంసించి, ఆమెపై కరుణతో తనను త్రాడుతో కట్టివేయడానికి అంగీకరించాడు. అయినా ఎవ్వరు కూడా భగవంతుణ్ణి నియంత్రించలేరు. కాని భగవంతుడు తన యొక్క శుద్ధ భక్తులకు మాత్రమే లొంగుతాడు. పైన తెలిపిన దామోదర లీల దీపావళి మరుసటి రోజున జరిగిందని శ్రీల విశ్వనాధ చక్రవర్తి ఠాకూరుల వారు వర్ణించారు. ఈ లీల భాగవతం దశమ స్కంధంలోని తొమ్మిదవ అధ్యాయంలో విపులంగా వర్ణించబడింది.




**అక్టోబరు 5 వ తేది నుండి నవంబర్ 18 వ తేది వరకు**

# శ్రీ దామోదరాష్టకము

### వ్యాసుడు రచించిన పద్మపురాణములో సత్యవ్రత ముని పలికినది

" కార్తీక మాసంలో ప్రతి ఒక్కరూ ప్రతి రోజు 'దామోదరాష్టకము' అను ఈ స్తోత్రముతో దామోదర భగవానుని అర్చించవలెను. "
(శ్రీహరిభక్తి విలాసము (2.16.198))

నమామీశ్వరం సచ్చిదానందరూపం లసత్కుండలం గోకులే భ్రాజమానమ్
యశోదా-భియోలుఖ-లాద్ధవమానం పరామృష్టమ్-అత్యంతతో ద్రుత్య గోప్యా (1)

శాశ్వతమైన ఉనికి కలవాడు, పరమజ్ఞాన స్వరూపుడు మరియు పరమానంద స్వరూపుడు, సోర చేప ఆకృతిలో ముందుకు వెనుకకు ఊగుచున్న చెవి లోలకులను కలిగి ఉన్నవాడు, దివ్యధామమైన గోకులములో ఎంతో సౌందర్య వంతముగా ప్రకాశించువాడు, యశోదామాత చిలుకుతున్న వెన్నకుండను పగులగొట్టి, ఉట్టికి కట్టిన వెన్నకుండలో నుండి వెన్నను దొంగలించుటమనే అపరాధము చేయుటచే భయపడి చెక్కరోలు పై నుండి దుమికి వేగముగా పరుగెత్తువాడు, కానీ అతనికంటే వేగంగా వెంటబడిన యశోదామాత చేత పట్టుబడిన వాడైనట్టి దేవాదిదేవుడైన శ్రీ దామోదరునికి నా వినయ పూర్వక ప్రణామములు.(1)

రుదంతం ముహుర్నేత్ర-యుగ్మం మృజంతం కరాంభోజ-యుగ్మేన సాతంక-నేత్రమ్
ముహుః శ్వాస-కంప-త్రిరేఖాంక-కంఠ-స్థిత-గ్రైవం దామోదరం భక్తి-బద్ధమ్ (2)

తల్లి చేతిలో గల బెత్తమును చూసి అతడు ఏడుస్తూ, రెండు కళ్ళను తన కమల హస్తాలతో పదే పదే నులుముకుంటున్నాడు. అతడి కళ్ళు భయముతో నిండి ఉన్నాయి, మరియు (శంఖమువలే మూడు రేఖలను కలిగినట్టి అతని కంఠములో గల ముత్యాల హారము) అతడు ఏడ్వటం వలన కలిగే దీర్ఘశ్వాస చేత ఊగుతూ ఉన్నది. అతడి ఉదరము తాడు చేత కాక, తన తల్లి యొక్క విశుద్ధ ప్రేమచేత బంధింపబడినది. అటువంటి దేవాదిదేవుడైన శ్రీ దామోదరునికి నా వినయ పూర్వక ప్రణామములు.(2)

ఇతీదృక్ స్వ-లీలాభిర్ ఆనంద-కుండే స్వఘోషం నిమజ్జంతమ్-ఆఖ్యాపయంతమ్
తదీయేషిత-జ్ఞేషు భక్తైర్-జితత్వం పునః ప్రేమతస్తం శతావృత్తి వందే (3)

ఇటువంటి బాల్యలీలలతో అతడు గోకులవాసులను పారవశ్యమనే కుండములలో ముంచెత్తుతున్నాడు. గౌరవ ప్రపత్తులు మిశ్రితము కాని, విశుద్ధ ప్రేమ, ఐశ్వర్యభావ రాహిత్యమును కలిగిన భక్తులకే తాను వశమవుతానని మహోన్నతమైన ఐశ్వర్యభావనలో మునిగిన తన భక్తులకు వెల్లడి చేస్తున్నాడు. అట్టి దామోదర భగవానునికి మిక్కిలి ప్రేమతో నేను తిరిగి అనేక వందల సార్లు ప్రణామములను అర్పిస్తున్నాను.(3)

వరం దేవ! మోక్షం న మోక్షావధిం వా న చాన్యం వృణేహం వరేశాదపీహ
ఇదం తే వపుర్నాథ! గోపాలబాలం సదా మే మనస్యావిరాస్తాం కిమన్యై (4)

ఓ దేవా! నీవు అన్ని రకాల వరములను ఇచ్చేందుకు సమర్థుడ వైనప్పటికినీ నేను నిరాకార ముక్తిని గాని, వైకుంఠములో శాశ్వత జీవితము నిచ్చే సర్వోత్తమ ముక్తిని గాని, నవ విధ భక్తి ద్వారా పొందదగిన మరెటు వంటి వరమును గాని కోరను. ఓ స్వామీ! నేను కేవలం వృందావనములో బాలగోపాలునిగా ఈ నీ రూపము సర్వదా నా హృదయములో ప్రకటితము కావాలనీ కోరుకుంటున్నాను. ఇతర వరముల వలన నాకు కలిగే ప్రయోజనమేమిటి?(4)

ఇదం తే ముఖాంభోజమ్-అత్యన్తనీలైర్-వృతం కుంతలైః స్నిగ్ధ-రక్తైశ్చ గోప్యా
ముహుశ్చుంబితం బింబ-రక్తాధరం మే మనస్యావిరాస్తామ్-అలం లక్షలాభై (5)

ఓ స్వామి, నీ మెత్తని నల్లని కురులతో చుట్టబడిన నీ ముఖ పద్మమును యశోదామాత పదే పదే ముద్దులాడుతోంది. మరియు నీ పెదవులు బింబాఫలముల వలే ఎర్రగానున్నవి. నీ ముఖ పద్మము యొక్క ఈ సుందర దృశ్యం నా హృదయంలో సదా ప్రకటితమగు గాక! వేలకువేల ఇతర వరములతో నాకు అవసరము లేదు.(5)

నమో దేవ దామోదరానంత విష్ణో ప్రసీద ప్రభో ! దుఃఖ-జాలాబ్ధి-మగ్నమ్
కృపా-దృష్టి-వృష్ట్యాతి-దీనం బతాను-గృహాణేశ మామజ్ఞమ్-ఏధి-అక్షి దృశ్య (6)

ఓ దేవాదిదేవా! నేను నీకు నా ప్రణామములర్పిస్తున్నాను. ఓ దామోదరా! ఓ అనంతా! ఓ విష్ణో! ఓ ప్రభూ! ఓ నా స్వామీ, నా పై కృప జూపుము. నాపై నీకృపాదృష్టిని వర్షించి, ప్రాపంచిక దుఃఖసాగరములో మునిగిన ఈ మూర్ఖుని ఉద్ధరింపుము. నా కళ్ళకు దర్శన మొసగుము.(6)

కువేరాత్మజౌ బద్ధ-మూర్త్యైవ యద్వత్ త్వయా మోచితౌ భక్తి-బాజౌ కృతౌ చ
తతా ప్రేమభక్తిం స్వకాం మే ప్రయచ్ఛ నమోక్షే గ్రహోమేస్తి దామోదరేహ (7)

ఓ దామోదరా! ఏ విధముగానైతే నీవు చెక్కరోటికి కట్టబడిన తరువాత కుబేరుని ఇద్దరు పుత్రులైన నలకూబెర, మణిగ్రీవులను నారదుని శాపము నుండి విముక్తి కలిగించి మహాభక్తులుగా మార్చావో, అదే విధముగా నాకు నీ పట్ల ప్రేమభక్తిని ప్రసాదించుము. నేను కేవలం దీనికొరకై పరితపిస్తున్నాను. మరే ఇతరమైన ముక్తిని నేను ఆశించను.(7)

నమస్తేస్తు దామ్నే స్ఫురద్-దీప్తి-ధామ్నే త్వదీయోదరాయాథ విశ్వస్య ధామ్నే
నమో రాధికాయై త్వదీయప్రియాయై నమో-అనంత-లీలాయ దేవాయ తుభ్యమ్ (8)

ఓ దామోదరా! నీ ఉదరమునకు కట్టబడిన దేదీప్యమానమైన త్రాడుకు ముందుగా నా ప్రణామములను అర్పిస్తున్నాను. తరువాత విశ్వమంతటికీ నెలవైనట్టి నీ ఉదరమునకు నా ప్రణామములను అర్పిస్తున్నాను. నీకు మిక్కిలి ప్రియమైన శ్రీమతి రాధారాణికి నా వినయ పూర్వక ప్రణామములు మరియు అనంతలీలలను ప్రదర్శించే, దేవాదిదేవుడవైన నీకు నా సమస్త ప్రణామములను అర్పిస్తున్నాను.(8)

**హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే**
**హరే రామ హరే రామ రామ రామ హరే హరే**

# పరీక్షిత్ మహారాజు

పరీక్షిత్ మహారాజు భాగవత కథానాయకుడు. విష్ణురాతుడని ప్రసిద్ధి చెందిన ఆ పరమ భాగవతుడు ఉత్తర అభిమన్యుల తనయుడు. సుభద్రార్జునుల పుత్రుడు అభిమన్యుడనేడి విషయం మనకు తెలిసినదే. కురుక్షేత్ర యుద్ధం ముగిసిన పిదప అందరూ మరణించిన తర్వాత మిగిలిన ఏకైక పాండవ వంశాంకురం పరీక్షిత్ మహారాజు.

భాగవతం అంటే కృష్ణకథ. అది పన్నెండు స్కందాల రూపంలో రచించబడింది. ప్రథమ స్కందంలోనే “కృష్ణస్తు భగవాన్ స్వయం” అనెడి అత్యంత ముఖ్యమైన విషయం నిరూపించబడింది. ఇటువంటి శ్రీకృష్ణదివ్యకథయైనట్టి భాగవతం పరీక్షిత్ మహారాజు శుకదేవగోస్వామి సంవాదంగా మనకు అందించబడింది. పరీక్షిత్తు యొక్క జన్మము, కర్మము, ముక్తి వివరాలను తెలుపుతానని సూతగోస్వామి పలకడంతో భాగవతంలో పరీక్షిత్ మహారాజు చరితం ఆరంభమవుతుంది. భాగవతంలోనే అతని జన్మకర్మములు వర్ణించబడ్డాయంటే అవి ఎంతో ప్రాధాన్యం కలిగినవై యుంటాయి. సర్వ ప్రదానుడైన శ్రీకృష్ణునితో సంబంధం కలిగి ఉన్నప్పుడే ఏ విషయమైన ప్రాధాన్యం పొందుతుంది. అంటే పరీక్షిత్తు యొక్క జన్మకర్మముక్తులు తప్పకుండా శ్రీకృష్ణునితో



శుకదేవ గోస్వామి పరీక్షిత్ మహారాజుకు శ్రీమద్ భాగవతంను ఉపదేశించుట

సంబంధం కలిగే ఉంటాయి. ఆ సంబంధం ఎట్లా ఉందో ఇపుడు తెలుసుకుందాము.

కురుపాండవ యుద్ధం ముగిసింది. పంచపాండవులు తప్ప కురువంశమంతా నశించింది. తొడలు విరిగి దుర్యోధనుడు రణరంగంలో పడియున్నాడు. ఇంకా ప్రాణం పోలేదు. అపుడు తన ప్రభువుకు ఆనందం కలిగిద్దామనే ఉద్దేశ్యంతో ద్రోణసుతుడైన అశ్వత్థామ నిద్రిస్తున్న పాండవ పుత్రులను వధించి వారి తలలను దుర్యోధనునికి కానుకగా ఇచ్చాడు. నిదురిస్తున్నవారిని కనికరం కూడా లేకుండ వధించిన అశ్వత్థామకు ఎటువంటి శిక్ష వేయాలా అనెడి విషయంలో అనేక చర్చలు జరిగాయి. చివరకు అందరికి నచ్చే విధంగా అర్జునుడు అతనికి కేశఖండనం చేసి తలలోని మణిని తొలగించాడు. ఆ విధంగా అవమానితుడై అశ్వత్థామ విడిచివేయబడ్డాడు. దెబ్బతినిన పాము ఊరుకుంటుందా? అశ్వత్థామ కూడా అంతే. సమయం కోసం వేచియున్నాడు.


భక్తజనరక్షకుడైన శ్రీకృష్ణుడే పాండవులకు రక్షకుడు. ఆ దేవదేవుడే వారికి కురుక్షేత్రయుద్ధంలో రక్షణ కవచమై నిలిచాడు. ఈ విషయాన్ని మనం కురుక్షేత్రరణంలో అడుగడుగునా చూడవచ్చును. ఆవిధంగా సాధు పురుషులను రక్షించి, దుర్మార్గులను నశింపజేసి, ధర్మాన్ని నెలకొల్పి శ్రీకృష్ణుడు తిరిగి హస్తినా నుండి ద్వారకకు పయనమయ్యాడు. అదే అదునుగా భావించి అశ్వత్థామ తిరిగి బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాడు. రథం ఎక్కబోతున్న కృష్ణునికి అభిమన్యుని పత్ని ఉత్తర పరుగులతో రావడం కనిపించింది. ఆమె నేరుగా శ్రీ కృష్ణున్నే సమీపించింది. భయవిహ్వలయయ్యై భక్తమందారుని ఆశ్రయించి " దేవా దేవా! జగన్నాథా! మహాయోగీ! నన్ను రక్షించు. ఏదో లోహపు బాణము నా వైపునకు అతివేగముగా వస్తున్నది. అది నన్ను దహింపజేసినా నా గర్భము మాత్రం నశించకుండా కాపాడు స్వామి!" అని ప్రార్థించింది. అశ్వత్థామ దుష్టకార్యంగా దేవదేవుడు గుర్తించాడు. వెంటనే భక్త రక్షణార్థమై సుదర్శనచక్రాన్ని చేపట్టాడు. ఇపుడు కురువంశాకురాన్ని రక్షించడానికి అతడు ఆమె గర్భంలో ప్రవేశించాడు. తల్లి గర్భంలో ఉన్న పరీక్షిత్తుకు బ్రహ్మాస్త్ర తేజం దుస్సహముగా మారింది. ఆ తాపానికి తప్పమౌతున్న తరుణంలో ఒక పరమపురుషుడు చెంతకు రావడం ఆ శిశువుకు కనిపించింది. చతుర్బాహువులను, మెరుపు వంటి పీతవస్త్రాన్ని ధరించిన అతని నేత్రాలు క్రోధంతో ఎర్రగా ఉన్నాయి. చేతిలో ఉన్న గదను చుట్టూ త్రిప్పుతూ అతను రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసాడు. సూర్యుడు మంచు తెరను నశింపజేసినట్లుగా భగవానుడు బ్రహ్మాస్త్ర తేజాన్ని నశింపజేస్తుండగా అతడు యవరాయని శిశువు ఆశ్చర్యపోయాడు. ఆ పిల్లవాడు చూస్తుండగానే ఆ దివ్యమూర్తి అదృశ్యమయ్యాడు. ఈ విధంగా కృష్ణునిచే తల్లి గర్భంలో రక్షించబడి ఆ బాలుడు విష్ణురాతుడని, అంటే విష్ణువుచే రక్షించబడినవాడని ప్రసిద్ధి చెందాడు. ఈ విధంగా పుట్టకముందే భగవత్ దర్శనాన్ని పొందిన పరీక్షిత్తు మహాభాగావతోత్తముడు.

తర్వాత ఒక శుభముహూర్తములో పరీక్షిత్తు జననం కలిగింది. బ్రాహ్మణులు ఆ శిశువును దీవించి అతడు విష్ణురాతునిగా, మహాభాగవతునిగా ప్రసిద్ధి చెందుతాడని భవిష్యవాణిని పలికారు. సత్యసంధతలో శ్రీరాముని, ధైర్యంలో బలిని పోలెడి ఆ బాలుడు ప్రహ్లాదుని వలె గొప్ప కృష్ణ భక్తుడవతాడని చెప్పారు. పెక్కు అశ్వమేధయజ్ఞాలను చేస్తాడని వివరించారు. తల్లి గర్భంలో తాను దర్శించిన మహాపురుషుని అన్వేషించుచు అందరినీ పరీక్షగా చూడడంతో ఆ బాలుడు పరీక్షిత్తుగా ప్రసిద్ధి కెక్కాడు.

పాండవుల మహాప్రస్థానం తర్వాత భాగవతోత్తముడయిన పరీక్షిత్తు రాజ్యపాలనా భారాన్ని చేపట్టి బ్రాహ్మణుల ఆదేశాన్ని అనుసరించి ప్రజలను పాలించాడు. ఉత్తరుని కూమార్తెను వివాహమాడి జనమేజయుడు మున్నగు నలుగురు పుత్రులను పొందాడు. కృపాచార్యుని నేతృత్వంలో గంగాతటం చెంత మూడు అశ్వమేధయాగాలు చేసాడు. ఆ యజ్ఞసమయములో సామాన్యులకు కూడా దేవతాదర్శనం కలిగింది. ఆ విధముగా పరీక్షిత్తు రాజ్యం పరిపాలిస్తున్న తరుణంలో కలియుగ లక్షణాలు నెమ్మదిగా వ్యాపించడం అతనికి తీవ్రమైన కలతని కలిగించింది. దానిని సహింపజాలక అతడు దనుర్బాణములను చేపట్టి దిగ్విజయయాత్రకు బయలు దేరాడు. దిగ్విజయ యాత్రలో అతను అనేక ప్రాంతాలను జయించి ఆయా రాజులనుండి కప్పములను తీసుకున్నాడు. ఏ ప్రదేశానికి వెళ్ళినా అతనికి తన పూర్వీకుల దివ్యగాథలే వినిపించాయి. వాటిని అతను ఆనందంతో విన్నాడు. ఆవిధంగా అతడు సంచరించుచుండగా వృషభ రూపమును దాల్చిన ధర్మదేవత, గోరూపమును దాల్చిన భూదేవి పరస్పరము మాట్లాడుకొనుట కనిపించింది.

వృషభమునకు ఒకే కాలు ఉన్నది. అంటే ధర్మదేవత కేవలం ఏక పాదయై కనిపించింది; భూదేవి అశ్రుపూర్ణవదనముతో గోచరమిచ్చింది. అవి పరస్పరం పరామర్శించుకుంటున్నాయి. శ్రీకృష్ణుడు తన లీలలను పరిసమాప్తి చేసి వెళ్ళి పోయినందుకు భూదేవి చింతిస్తున్నది. ధర్మం యొక్క మూడు పాదములు నశించి ఇపుడు అది కేవలం ఒకే పాదముతో తిరుగుచున్నది. ఇంతలో రాజవేషములో ఉన్న ఒక్క శూద్రుడు గోవృషభములను దండముతో కొట్టసాగాడు. వెంటనే ఖడ్గాన్ని దూసి రాజవేషములో ఉన్న కలిపురుషుణ్ణి సంహరించడానికి ఉద్యుక్తుడయ్యాడు. పరీక్షిత్తుని చేతిలో తనకి చావు మూడిందని తెలిసిన కలిపురుషుడు వెంటనే రాజలాంఛనాలను విడిచి శరణాగతుడయ్యాడు. కాళ్ల మీద పడి

క్షమాబిక్ష అడిగాడు. పరీక్షిత్ మహారాజు ధర్మపరుడు కాబట్టి శరణాగతుని చంపక వదిలిపెట్టాడు. కాని తన రాజ్యంలో ఉండరాదంటూ ఆజ్ఞాపించాడు. చివరకి జూదం, మద్యము, వ్యభిచారం, పశువధ జరిగే స్థానాలలో కలికి స్థానం కల్పించాడు. కలిపురుషుడు తిరిగి ప్రార్థించగా బంగారం



తక్షకుని విషజ్వాలల్లో దగ్ధమౌతున్న పరీక్షిత్ మహారాజు

ఉన్న చోట కూడా కలికి స్థానం లభించింది. ఆ విధంగా పరీక్షిత్ మహారాజు కలిని బంధించి, కేవలం ఐదు స్థానాలనే వసించడానికి ఇచ్చి తన రాజ్యాన్ని కలిదోషరహితం చేసాడు. ఆ విధముగా అతడు తన పూర్వీకుల పేరుకు తగినట్లుగా రాజ్యం చేయసాగాడు.

ఒకసారి పరీక్షిత్తు అడవిలో వేటకు వెళ్లి అనేకమైన పశువులను చంపి అలసిపోయాడు. అతనికి ఆకలిదప్పులు కలగగా నీటి కొరకు వెతుకుతూ సమీపంలో ఉన్న శమీకముని ఆశ్రమాన్ని చేరాడు. అప్పుడా ముని ధ్యాన మగ్నుడై ఉన్నాడు. పరీక్షిత్తు రావడం ఆ ముని గమనించలేదు. పరీక్షిత్తు తనకి జలమునివ్వమని అడిగినప్పటికి సమాధిమగ్నుడైన మునికి ఆ మాట వినిపించలేదు. ముని వ్యవహారం రాజుకి అవమానం కలిగించింది. క్రోధావేశుడై అతని చెంతనే పడి ఉన్న ఒక మృత సర్పాన్ని ముని మెడలో వేసి తన రాజ్యానికి వెళ్ళిపోయాడు. తరువాత క్షణికావేశంలో చేసిన ఆ కార్యాన్ని తలుచుకొని ఖిన్నుడయ్యాడు. ఇంతలో శమీకముని తనయుడైన శృంగి ఆశ్రమానికి వచ్చి తన తండ్రి మెడలో ఉన్న మృతసర్పాన్ని చూసి దుఃఖించాడు. తన తండ్రిని అవమానించిన పరీక్షిత్తు ఇప్పటి నుండి ఏడవరోజు తక్షకుని కాటుచే మరణించగలడని శపించాడు. శాపనంతరం తండ్రి మెడలో ఉన్న పామును చూసి ఏడ్వసాగాడు. దాంతో శమీకమునికి బాహ్యస్మృతి కలిగింది. ఇహలోకంలోకి రాగానే విషయమంత అర్థమైంది. దైవ ప్రతినిధి అయిన రాజును చిన్న తప్పిదానికి అంత తీవ్రముగా శిక్షించడం సబబు కాదని ఆయన తెలిపాడు. కాని బ్రాహ్మణ శాపం అప్రతిహతమైనది. కాబట్టి శాపవార్తను గూర్చి పరీక్షిత్ మహారాజునకు వార్తను పంపించాడు. ముని పట్ల చేసిన అవమాన కార్యానికి పరీక్షిత్ మహారాజునకు ఆ వార్త శుభవార్తగా అనిపించింది. వెంటనే అతను ప్రాయోపవేశం చేసి గంగాతటంలో ఆసీనుయ్యాడు. జీవితంలో మిగిలిన కొద్ది సమయాన్ని కృష్ణ చింతనలోనే గడపాలని నిశ్చయించుకున్నాడు.

మహాభాగవతుడైన పరీక్షిత్తు ప్రాయోపవేశం చేసాడని తెలియగానే గంగాతీరానికి రాజులు, మునులు, సాదువులు విచ్చేసారు. అత్రి, చవ్యనుడు, భ్రుగువు, వసిష్టుడు, పరాశరుడు, విశ్వామిత్రుడు, దేవర్షి నారదుడు, సాక్షాత్తు వ్యాసదేవుడు వారిలో ఉన్నారు.ఇంతలో శ్రీ శుకదేవగోస్వామి అవధూతవేషములో అక్కడకు వచ్చారు. శుకదేవుడు వ్యాసదేవుని తనయుడు. అత్యంత సుందరుడైన ఆయన దిగంబరునిగా ఉన్నారు; దేహచాయ శ్రీ కృష్ణుని దేహ వర్ణంలో ఉన్నది. శుకదేవ గోస్వామి రాగానే అందరు ఆయనకు నమస్కరించి ముఖ్యాసనాన్ని



రాజు వేషములో ఉన్న కలి పురుషున్ని దండిస్తున్న పరీక్షిత్ మహారాజు

సమర్పించారు. పరీక్షిత్తు శుకదేవుడనికి నమస్కరించి మరణమాసన్నమై యున్నవాడు చేయవలసినదేమిటో వివరింపమని అర్థించాడు. ఆవిధముగా భాగవతకథోదయం జరిగింది. శుకదేవుని ముఖతః శ్రీమద్భాగవత శ్రవణంలో పరీక్షిత్తు రేయింబవళ్ళను మరిచాడు. ఆకలి దప్పులను విస్మరించాడు. కృష్ణకథామృత పానంతో అమృతత్వాన్ని పొందాడు. తల్లి గర్భంలో తనని రక్షించినది ఆ దేవదేవుడే; కురుక్షేత్ర రణరంగములో తన తాతలను అడుగడుగునా కాపాడినది ఆ పరమపురుషుడే; సాదుసత్పురుషుల ప్రాణం అతడే. అటువంటి కృష్ణలీలా శ్రవణములో తనకు ఆకలిదప్పులు తెలియట్లేదని అతను అన్నాడు.

శుకదేవగోస్వామి నుండి భాగవత శ్రవణాన్ని పూర్తిచేసిన తర్వాత పరీక్షిత్తు ఆయన పాదపద్మాలకు నమస్కరించాడు. ఆద్యంత రహితుడైన అచ్యుతుని కథను తనకి వినిపించి జన్మని సార్థకం చేసారని ఆయనను పరీక్షిత్తు శ్లాగించాడు. పురాణసంహితయయిన భాగవతాన్ని వినిన తర్వాత తనకు ఇక తక్షకుని భయమే లేదని అతడు తెలిపాడు. తరువాత పరీక్షిత్తును ఆశీర్వదించి శుకదేవగోస్వామి వెళ్ళిపోయారు.

పూర్ణమైన ఆత్మానుభావములో పరీక్షిత్తు భౌతికాసక్తి నుండి విడివడ్డాడు. బ్రాహ్మణ శాపం మేరకు పరీక్షిత్తు వద్దకు బయలుదేరిన తక్షకునికి దారిలో కశ్యపముని కనిపించాడు. తక్షకుని విషాన్ని కూడా విరుగుడు చేసేతంత శక్తివంతుడు కశ్యపుడు. తక్షకుడు ఒక చెట్టును కాటు వేయగా అది భస్మీ పటలం అయింది. కాని కశ్యపుడు దానికి తిరిగి జీవం పోసి తన యోగ శక్తిని నిరూపించాడు. అది చూసిన తక్షకుడు అతనికి కొంత బహుమానం ఇచ్చి పరీక్షిత్తును కాపాడే ప్రయత్నం నుంచి విరమింపజేసాడు. తర్వాత కామరూపి అయిన తక్షకుడు బ్రాహ్మణవేషములో పరీక్షిత్తును సమీపించి ఆ రాజును కాటువేసాడు. ఆ సర్ప విషానలానికి పరీక్షిత్తు దేహం క్షణంలో దగ్ధమైంది. అదిచూచి భూమ్యాకాశాలలో హాహాకారాలు చెలరేగాయి. దేవతలు దుందుంభులు మ్రోగించారు, గంధర్వులు గానం చేసారు.ఆకాశం నుండి పుష్పవృష్టి కురుసింది. ఈ విధంగా పరీక్షిత్ మహారాజు యొక్క విముక్తి కూడా శ్లాఘనీయమై ఒప్పారింది. శుకదేవగోస్వామి పరీక్షిత్ మహారాజునకు భాగవతాన్ని వినిపించే సమయంలో శ్రోతలతో సూతగోస్వామి కూడా ఆసీనులైయున్నారు. కలియుగం ఆసన్నమైనది అని తెలిసి శౌనకాదిమునులు వెయ్యి సంవత్సరాలు కొనసాగే ఒక యజ్ఞాన్ని లోకకల్యాణానికై తలపెట్టారు. కాని కొంతకాలం తర్వాత దాని వలన కలిగే ప్రయోజనంపై సంశయం కలిగి సూతగోస్వామి ద్వారా కృష్ణకథను వినడానికి సన్నద్ధమయ్యారు. శుకదేవుని ముఖతః విన్న భాగవతకథను అపుడు సూతుడు శౌనకాదిమునులకు నైమిశారణ్యంలో వినిపించాడు. కృష్ణకథలు జగన్మంగళములు.

ఈ విధముగా పరీక్షిత్తు జననసమయంలో శ్రీకృష్ణుని ప్రత్యక్షంగా దర్శించాడు. మరణమాసన్నమైనపుడు అతడు శ్రీకృష్ణుని నామ రూపంలో, లీలా రూపంలో దర్శించాడు. కృష్ణునికి, కృష్ణనామానికి తేడా లేదు. ఈ ప్రకారంగా అతడు తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి భగవద్ధామం చేరేంతవరకు కృష్ణభక్తి భావనలోనే సదా నిలిచియుండి భక్తులకు మార్గదర్శకమయ్యాడు.

ఒకసారి "ఆనంద్ బజార్" అనే బెంగాలి దినపత్రిక సంపాదకుడు, శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకూర్ల వారితో ఈ విధంగా అడిగారు. "మీ యొక్క భక్త బృందంలో చాలామంది కపట వేషధారులను చూసాను. వాళ్ళు చెప్పేదానికి, చేసేదానికి సంబంధం ఉండటం లేదు. ఎందుకు మీరు వాళ్ళను బయటకు పంపించకూడదు? వాళ్ళు ఇంటికి వెళ్లి పెళ్లి చేసుకోవడమో లేదా ఏదో ఒకటి చేసుకుంటారు కదా, ఎందుకు మీ మఠంలోనే ఉంచుకుంటున్నారు?"

శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకూర్ల వారు ఈ విధంగా సమాధానం ఇచ్చారు. "ఈ మఠం కంటే ఉత్తమమైన ప్రదేశం ఏదైనా ఉందా? ఇది కాకుండా వీళ్ళను రక్షించే గొప్ప ప్రదేశం ఇంకెక్కడుంది? వాళ్ళు ఇక్కడ మంచివాళ్ళుగా లేదా చెడ్డ వాళ్ళుగా జీవించవచ్చు. అదృష్టం కలిసి వస్తే మంచి వాళ్ళుగా మారవచ్చు. లేదంటే, నేనేం చేయగలను? దీని కంటే ఉత్తమ ప్రదేశం ఉందా? లేనేలేదు, ఉంటే చెప్పండి."

ఇంకో సందర్భంలో ఠాకూర్ భక్తివినోద సంస్థ ప్రధానోపాధ్యాయులు, శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకూర్ల వారిని ఇలా అడిగారు. "చాలమంది మఠంలో నివసిస్తున్న భక్తులు, అన్నింటిని వదిలేసి భగవంతుని సేవలో నిమగ్నమయ్యారు. కాని వాళ్ళు ఎందుకు ఆధ్యాత్మికంగా పురోగమించడం లేదు?" శ్రీల భక్తి సిద్ధాంతసరస్వతి ఠాకూర్ల వారు ఈ విధంగా సమాధానం ఇచ్చారు. "వాళ్ళు అంతర్గత క్రిములతో బాధింపబడుతున్నారు. ఆహారాన్ని స్వీకరిస్తున్నప్పటికీ, ఏవిధంగా అయితే క్రిముల మూలంగా పౌష్టికంగా ఉండలేకపోతామో, అదే విధంగా వాళ్ళు భక్తియుత సేవలో నిమగ్నమై ఉన్నప్పటికీ భౌతికమైన కోరికలు మరియు రహస్య దుష్ట ప్రవర్తన మూలంగా ఆధ్యాత్మికంగా పురోగమించలేకపోతున్నారు. అందుకే వాళ్ళు బలహీనులవుతున్నారు."

## అంతర్గత క్రిములు






## మాల్పోవ



**కావలసిన పదార్థాలు:**

1. పాలు - ½ లీటర్
2. బియ్యం పిండి - 4 టేబుల్ స్పూన్లు
3. పంచదార - ½ కప్
4. మంచి నీళ్ళు - ½ కప్
5. ఆయిల్ - 300 ml
6. యాలకుల పొడి - ½ టేబుల్ స్పూన్
7. కుంకుమ పువ్వు రేకులు - కొన్ని( తగినన్ని )

**తయారుచేయు విధానం:**

1. ½ లీటర్ పాలను ఒక పెద్ద సైజు పాత్రలో పోసి స్టౌ సిమ్ లో పెట్టి చిక్కగా మారేంతవరకు (20 నుండి 30 నిముషాలు ) మరిగించాలి. నాలుగు వంతుల్లో మూడు వంతులు (3/4) తగ్గేవరకు మరగాలి.
2. ఈ సమయంలో చక్కర పాకం తయారు చేసుకొని పెట్టుకోండి. తర్వాత యాలకుల పొడిని ఈ పాకంలో కలపండి.
3. వేడి పాలల్లో కుంకుమ పువ్వు రేకులు వేసి కరిగించండి.
4. వేడిపాలు చల్లారిన తర్వాత 4 టేబ్లు స్పూన్ల బియ్యపు పిండిని పాలలో వేసి బాగా కలపండి.
5. తర్వాత అడుగు సమాంతరంగా ఉన్న పాత్రలో(పాన్) ఆయిల్ పోసి వేడి చెయ్యండి. పై కలిపిన పిండిని ఆయిల్ లో దోశ ఆకారంలో వచ్చేలాగ వెయ్యండి ( మల్పోవ పిండి పలుచగా అయిపోయి సరిగ్గా రానట్లయితే కొంచెం బియ్యపు పిండిని కలపండి లేదా గట్టిగా ముద్దలాగా మారితే కొన్నిపాలు కలపండి ).
6. రెండువైపులా లేత గోధుమ రంగులోకి వచ్చేంతవరకు వేగించండి. తర్వాత వాటిని నూనెలోంచి చక్కర పాకంలోకి ముంచి తరువాత జల్లెడ లాంటి పాత్రలో వేసి ఒక నిమిషం పాటు ఆరబెట్టండి. ఈ విధంగా మనం రుచికరమైన మాల్పోవాలను గృహంలోనే తయారు చేసుకోవచ్చు.

**శ్రీకృష్ణునికి నివేదించిన ఆహారం కృష్ణామృతం, సకలపాప హరణం**



గోమాత ఓ కదిలే ఔషధాలయం! గోవునుండి ఉత్పన్నమయ్యే ఎన్నో పదార్థాలు మానవ జీవన గమనానికి ఎంతగానో తోడ్పడతాయి. గోమూత్రం సైతం ఎన్నో వ్యాధులను నయం చేయగలదని ఆయుర్వేద మొదలగు శాస్త్రాలు తెలుపుతుండగానే, నేటి ఆధునిక వివిధ శాస్త్రధ్యనాల్లో సైతం వెల్లడైంది. వ్యాధులను నివారిస్తూనే, మానవునికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో గోవు ఉత్పత్తులు ఎంతగా తోడ్పడగలవో అథర్వ వేదం, చరక సంహిత, రజని ఘుంటు, వ్రిధభగభత్, అమృతసాగర్, భావప్రకాష్, సుశ్రుత సంహిత, అష్టాంగ హృదయం మొదలగు ఎన్నో పురాతన గ్రంథాలు తెలియజేస్తున్నాయి

## విశిష్ట ఔషధ గుణాల భాండారం

# గోమూత్రం

గోమూత్రం ఆధారంగా 'కవ్ యూరిన్ థెరపి' మొదలగు వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయి. గోమూత్రంతో పొందు విశేష సత్ఫలితాలలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి –

1) గోమూత్రానికి విశేషమైన క్రిమి సంహారక శక్తి ఉండటంతో, క్రిములచే ఉత్పన్నమయ్యే వివిధ జబ్బులను నయం చేయగలదు.

2) సకల రోగాలకు కారణం శరీరంలోని వాత, కఫ, పిత్తాలనే త్రిదోషాలు సమతుల్య స్థితిలో లేకపోవడమేనని ఆయుర్వేదంలో చెప్పబడింది. గోమూత్రం వీటిని సమతుల్యంగా ఉంచగలదు.

3) కాలేయం సరిగ్గా పనిచేయడానికి గోమూత్రం దోహదపడుతుంది.

4) శరీరంలో ఉండే కొన్ని సూక్ష్మ పోషకాలు జీవశక్తి గమనానికి విశేషంగా తోడ్పడతాయి. ఇవి ఎంత త్వరగా మూత్రం ద్వారా విసర్జింపబడుతుండటాన్ని బట్టి అంత త్వరగా వృద్ధాప్యం సంక్రమిస్తుంది. గోమూత్రం ఈ పోషకాల లోటును పూరించి దీర్ఘ యవ్వనాన్ని ప్రసాదించడంలో తోడ్పడుతుంది.

5) గోమూత్రంలో రాగి, పసిడి గుణాలకు సంబంధించిన లవణాలు నిక్షిప్తమై ఉంటాయి. వివిధ కారణాల రీత్యా శరీరంలో సంభవించే పోషకలోపాన్ని ఈ లవణాలు పూరిస్తాయి.

6) గోమూత్రాన్ని మేధ్య మరియు హ్రుద్య అని కూడా అంటారు. అంటే మెదడుకు, హృదయానికి బలాన్ని చేకూర్చేది అని.



మానసిక ఆవేదనలు నాడీ వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తాయి. అలా నాడీ వ్యవస్థపై కలిగే దుష్పరిణామాలను గోమూత్రం నివారించగలదు.

7) మందులను మోతాదుకు మించి సేవించడం వల్ల కూడా వాటి అవశేషాలు




శరీరంలో మిగిలిపోయి వివిధ వ్యాధులకు తిరిగి కారణమవుతాయి. అటువంటి అవశేషాల విషప్రభావాన్ని గోమూత్రం తొలగిస్తుంది.

8) ప్రకృతిలో సహజంగా ఉండే కొన్ని విద్యుత్తరంగాలు మన శరీరం ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడతాయి. ఆ తరంగాలు అత్యంత స్వల్ప పరిమాణంలో మన శరీరంలో సహజంగా ఉండే రాగి మూలకం ద్వారా శరీరంలోనికి ఆకర్షించబడి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అలా శరీరానికి అవసరమయ్యే రాగి మూలకాన్ని గోమూత్రం ద్వారా పొందగలం.

9) సాత్వికత అన్నది మనస్సును స్వచ్ఛంగా ఉంచి సరైన ఆలోచనలతో జీవితాన్ని సుగమం చేసేందుకు ఉపక్రమిస్తుంది. గోమూత్రం సాత్విక గుణం కలదైన కారణంతో మనలో సత్త్వ గుణాన్ని పెంపొందిస్తుంది.

10) గతంలో చేసిన పాపాల ప్రతిఫలంగా కూడా ఒక్కోసారి వివిధ రకాల వ్యాధులు సంక్రమించగలవని కర్మ సిద్ధాంతం ద్వారా అర్థం చేసుకోవచ్చు. అయితే గోమూత్రంలో గంగాదేవి వసించి ఉంటుంది. గంగాజలం పాప ప్రక్షాళనకు ప్రసిద్ధి. కాబట్టి గోమూత్రం ద్వారా గంగను సైతం సేవించడం వల్ల గతంలోని పాప ప్రతిఫలాలను సైతం



అధిగమించవచ్చు.

11) సరైన మోతాదులో నిత్యం గోమూత్రాన్ని సేవించడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుంది.

12) 'సర్వే రోగా హి మందాగ్నౌ', అంటే సర్వ రోగాలు ఉదరంలోని జఠరాగ్ని మందగించడంతో ప్రారంభమవుతాయి అని. గోమూత్రం జఠరాగ్నిని సమస్థితిలో ఉంచుతుంది.

అలా గోవు మూత్రం, గోవు పేడ సేంద్రియ ఎరువులుగా, పంట పొలాలకు మరింత పౌష్టిక విలువలను చేకూరుస్తాయి. కాని నేటి రసాయన వాడకాల వల్ల వీటి వినియోగం తగ్గిపోయింది. నేడు వివిధ వ్యవసాయ శాస్త్రజ్ఞులు సైతం సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే మార్గాలలో గోవు అవశేషాల ప్రాధాన్యతను మళ్ళీ వెలికితీస్తున్నారు. భగవంతుడు పుష్కలంగా ప్రసాదించిన ఈ సహజ వనరులను సద్వినియోగ పరచుకోగలిగితే ఎన్నో వ్యాధులనుంచి ఉపశమనాన్ని పొందటమే కాక, ఖరీదైన చికిత్సా విధానాలకు అయ్యే వ్యయాలను అరికట్టవచ్చు.

'సర్వే జనాః సుఖినో భవంతు'.
హరే కృష్ణ.

**గమనిక: భక్తుల సౌలభ్యం కొరకు ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలను ఇక్కడ పొందుపరుస్తున్నాము. వైద్యున్ని సంప్రదించి ఉపయోగించగలరు**


శ్రీల ప్రభుపాదతో మధుర జ్ఞాపకాలు

# అదెలా చెడు వార్త అవుతుంది?

ప్రభుపాద ఆస్ట్రేలియా వచ్చే మునుపు, నేను వార్త పత్రికల వాళ్లకు ముందుగానే సమాచారం ఇచ్చి వాళ్ళతో పత్రికా సమావేశాలు ఏర్పాటు చేసేవాన్ని. రిపోర్టర్స్ ప్రభుపాదల వారిని ఎయిర్ పోర్ట్ నుంచి మందిరం వరకు అనుసరిస్తూ వెళ్ళేవారు. అక్కడ ప్రభుపాద మెల్ బోర్న్ ఏజ్ అనే అతి పెద్ద దినపత్రిక రిపోర్టర్ తో కొంతసమయం వెచ్చించారు. ప్రభుపాద రిపోర్టర్ తో వ్యక్తిగతంగానే ముఖాముఖిగా మాట్లాడేవారు. అందరితో కలిసి ముఖాముఖిగా మాట్లాడేవారు కాదు. ప్రభుపాద వాళ్ళను కూడా కృష్ణ చైతన్యులను చేయాలని ప్రయత్నించాడు. ఆ మెల్ బోర్న్ ఏజ్ దినపత్రిక రిపోర్టర్ పై ప్రభుపాదల వారు చాల కరుణను చూపెట్టారు. కాని తదుపరి రోజు ఆ వార్తాపత్రికలో ప్రభుపాద ఫోటోతో ఈ విధంగా ఒక శీర్షిక ప్రచురితమైంది. అది ఏమిటంటే " స్వామీజీ తన మరు జీవితములో జంతువుగా పుడుతారని." ఆ రిపోర్టర్ యొక్క తెలివితక్కువ తనానికి మరియు కృతజ్ఞాత బావానికి మేము చాల దిగ్భ్రాంతి చెందాము. " చూడండి ఇతడు ఏమి రాసాడో " అని దీన్ని మేము ప్రభుపాదల వారికి చూపించాము. ప్రభుపాదలవారు నవ్వుతూ ఇలా అన్నారు.

**ప్రభుపాద : చారు, ఎన్నిసార్లు కృష్ణ అని ఈ ఆర్టికల్ లో పేర్కొన్నారు?**
**రచయిత : ఎనమిది లేదా పదిసార్లు**
**ప్రభుపాద : ఆ పత్రిక సర్క్యులేషన్ ఎంత?**
**రచయిత : రెండు లేదా మూడు లక్షలు ఉంటుంది**
**ప్రభుపాద : ఎంత మంది ఆ ఆర్టికల్ చదివుంటారు?**
**రచయిత : దాదాపుగా కృష్ణ అనే పేరును ఈ ఆర్టికల్ మూలంగా పదిలక్షల మంది చదివుంటారు.**
**ప్రభుపాద : ఏ విధంగా ఇది చెడు అవుతుంది? "శ్రీకృష్ణ" నామాన్ని ఈ రోజు పదిలక్షలకు పైన ప్రజలు ఉచ్చరించారు. అదెలా చెడు వార్త అవుతుంది? చెడు వార్త కానే కాదు.**

**-సిద్ధాంత దాస**






ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథి శ్రీ బండారు దత్తాత్రేయ గారు




నార్సంగిలో నూతనంగా నిర్మితమైన వంటశాల

# అక్షయపాత్ర హైటెక్ కిచెన్

31 ఆగస్టు 2017 న మిత్సుబిషి యుఎఫ్ జె పైనాన్షియల్ గ్రూప్ వారి స్పాన్సర్ షిప్ తో మొదటి హైటెక్ కిచెన్ నార్సింగ్ లో ప్రారంభించబడింది. తెలంగాణాలోని 35,000 మంది బాలలకు ఈ కిచెన్ మధ్యాహ్న భోజనాన్ని అందించనుంది. కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ (స్వతంత్ర శాఖ) మాత్యులు శ్రీ బండారు దత్తాత్రేయ గారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంయుఎఫ్ జి భారతదేశ ప్రాంతీయ కార్యనిర్వాహక అధికారి రోయిచి శింకేలు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. అక్షయపాత్ర పౌండేషన్ అధ్యక్షులు శ్రీమాన్ మధు పండితదాస గారు మరియు తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ విభాగాల అక్షయపాత్ర అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస గార్లు కార్యక్రమాన్ని నిర్వహించారు.



అక్షయపాత్ర పౌండేషన్ అధ్యక్షులు శ్రీమాన్ మధు పండిత దాస ; తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ విభాగాల అక్షయపాత్ర అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్ర దాస గార్లతో ఎంయుఎఫ్ జి భారతదేశ ప్రాంతీయ కార్యనిర్వాహక అధికారి రోయిచి శింకే





వంట చేయడానికి సిద్ధంగా ఉన్న వంట పరికరాలు

## సంపాదకీయం

# అంతర్జాల (web) పూతన మరియు ఇతర భ్రమలు కృష్ణునిచే చంపబడుతాయి

పూతనలో మరియు కంసుడిలో ఒక సామాన్య విషయాన్ని గమనించవచ్చు. ఇద్దరు కూడా బాలల హంతకులే మరియు కృష్ణునిచే చంపబడ్డవారే. కృష్ణుడు బాలుడిగా ఉన్నప్పుడు, కంసుడు అతన్ని చంపేందుకు పూతనని పంపిస్తాడు. ఆమె కృష్ణుని చేతిలో చస్తుంది. కంసుడు తన చెల్లెలి చాలా సంతానాలను చంపాడు. చివరకు కృష్ణుని చేతిలో హతమయ్యాడు. అమాయకమైన చిన్న పిల్లల్ని చంపడం అనాగరికత.

అనాగరికమైన వ్యక్తి, తన ఇంద్రియ భోగం కోసం అమాయకమైన చిన్న పిల్లల్ని చంపడానికి కూడా సంకోచించడు. తప్పా? ఒప్పా? అని కూడా పట్టించుకోడు. తన స్వార్ధ ప్రయోజనం కోసం ఎంతటి క్రూరత్వానికైన పాల్పడుతాడు. దీనికి నిర్దిష్టమైన ఉదాహరణ, కంసుడు. ఎప్పుడైతే తన చెల్లి యొక్క 8వ సంతానం, కంసున్ని చంపుతుందని తెలుస్తుందో, అప్పుడే వివాహమైన తన చెల్లిని చంపడానికైన వెనకడుగు వేయలేదు.

వైదిక సంస్కృతి ప్రకారం చిన్న పిల్లల్ని, మహిళల్ని, ముసలివాళ్ళని, గోవులను బ్రాహ్మణులను/వైష్ణవులను ఎప్పుడూ శిక్షించరాదు, ఒకవేళ ఏమైనా తప్పులు చేసిన సరే. ఇలాంటి సంస్కృతే నిజమైన నాగరికతకి చిహ్నం. కానీ దురదుష్టవశాత్తు పై తెలుపబడ్డ వర్గాలన్నీ నిలువు దోపిడికి గురవుతున్నాయి. బాలల వేధింపులు, మహిళలపై అరాచకం, ముసలివారిపై నిర్లక్ష్య ధోరణి, బ్రాహ్మణులను మరియు వైష్ణవులను పట్టించుకోకపోవడం మొదలగునవి అన్ని కూడా అనాగరిక ప్రపంచానికి సంకేతాలు. ఇటీవల ఇంటర్నేషనల్ స్కూల్ కి వెళ్ళే బాలుడు, బస్సు కండక్టర్ చే హత్య చేయబడడం వినేవుంటారు.

ఇంతలో పిల్లల్ని చంపడానికి మరో హంతకుడు అంతర్జాలంలో (web) ప్రత్యక్షమయ్యాడు. ఈ చంపే ఆటే "ధ బ్లూ వేల్ చాలెంజ్ " – ఇదో కొత్త తరపు పూతనావతారం. చాలా మంది పిల్లలు మరియు యువత దీని చేతిలో వశమై తనువులు చాలిస్తున్నారు. ఈ చంపే ఆటను ఎంత నేర్పుగా కనుగొన్నారంటే, ఒకసారి కథనం మొదలెడితే, దాన్ని ఆపలేనంతగా! దీన్ని ఉహించని పిల్లలు, యువకులు ఈ రాక్షసి బారినపడి ప్రాణాలు విడిచిపెడుతున్నారు.

శ్రీకృష్ణుడు ఏ ప్రపంచంలోనైన ఆవిర్బవించి, తన భక్తులను రక్షించుకోగలుగుతాడు. 5000 సంవత్సరాల క్రితం పూతనను చంపి, పిల్లలను రక్షించాడు. అలానే పిల్లలైనా లేదా యువతైన లేదా మరెవరైనా శ్రీకృష్ణున్ని శరణుపొంది, భగవద్గీతలో తెలిపినట్లుగా అతన్ని ఆశ్రయిస్తే వారు నవతరపు అంతర్జాల పూతనలకు వ్యామోహం చెందక, నిగ్రహంగా ఉండగలుగుతారు.

చదువు అంటే పిల్లల్ని లేదా యువతని మాయను ఎదుర్కొని కృష్ణున్ని శరణాగతిని నేర్పే శిక్షణ. నిజమైన విద్య ప్రతీ ఒక్కరికి భగవంతుని భక్తులుగా అయ్యే అవకాశాన్ని కల్పించి, దుఖఃల నుండి రక్షించేది. ప్రతీ ఒక్కరిని శ్రీకృష్ణుడు లేదా నారాయణుని ఉత్తమ భక్తుడిగా మరల్చేదే నిజమైన రాజవిద్య.

అలాంటి విద్య లేకపోతే, ప్రజలు ఈ ప్రపంచంలో ఉన్న మిథ్యా వ్యామోహాలకు బానిసలవుతారు. వాళ్ళు మంచేదో, చెడేదో తెలుసుకోలేకపోతారు. కెప్టన్ లేని నావలో సముద్ర ప్రయాణం చేసినట్లు అవుతుంది. కృష్ణుడు వేలాది రాక్షసులను చంపి, తన భక్తులను రక్షిస్తాడు. అవసరమైతే అన్ని కొండలను పైకెత్తి అన్ని ప్రమాదాలనుండి భక్తులను రక్షిస్తాడు. ఇదే గోవర్ధన గిరి లీలలో చూపించాడు.

ఈ మాసంలో గోవర్ధన గిరి ఉత్సవాన్ని జరుపుతున్నాము. ఈ ఉతవల్లో భాగంగా గోపూజ,గోవర్ధన పూజలను జరుపుతాము. మీరు శ్రీకృష్ణ దేవాలయాన్ని దర్శించి ఈ ఉత్సవంలో పాల్గొని, భగవంతునిపై ఆప్యాయతను వృద్ధి చేసుకోండి.


పరిశుద్ధంగా కృష్ణున్ని సేవిద్దాం, ఆ శ్రీవారే అన్ని అపాయాలనుండి మనల్ని రక్షిస్తారు. హరేకృష్ణ!

**సత్య గౌర చంద్ర దాస** (M.Tech, IIT Chennai)
అధ్యక్షులు, హరే కృష్ణ మూవ్‌మెంట్ &
అక్షయ పాత్ర ఫౌండేషన్, హైదరాబాదు



# గ్రంథ సమీక్ష

## ఉత్తమ ప్రశ్నలు ఉత్తమ సమాధానాలు




**రచయిత: భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాద**

సాధారణంగా మనిషి మెదడులో ఎన్నో ప్రశ్నలు మెదలాడుతూంటాయి. ఆ ప్రశ్నలన్నీ కూడా మనం మన జీవిత సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలనే దాని మీదే ఆధారపడి వస్తూ ఉంటాయి. జీవితంలో సమస్యలు ఎందుకు వస్తున్నాయో అనేది తెలుసుకున్నప్పుడు మాత్రమే, వాటికి పరిష్కారం దొరుకుతుంది. అసలు ఈ భౌతిక ప్రపంచంలో జీవుల యొక్క నిజమైన సమస్యలు ( ప్రశ్నల రూపంలో ), వాటికి పరిష్కారాలు ( సమాధానాల రూపంలో ) ఈ పుస్తకం మనకు తెలియజేస్తుంది. ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారానే మన జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ఆధ్యాత్మిక జీవితాన్ని ఫలవంతంగా అన్వేషించడానికి కావలిసినంత జ్ఞానం, దానికి సంబంధించిన విజ్ఞానం ఈ గ్రంథం ద్వారా మనకు లభిస్తుంది. A.C భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారికి మరియు బాబ్ కోహెన్ అనే భౌతిక శాస్త్ర అధ్యాపకునికి మధ్య జరిగిన సంభాషణను "ఉత్తమ ప్రశ్నలు, ఉత్తమ సమాధానాలు" అనే పుస్తక రూపంలో పొందుపరుస్తున్నాము.

## మా వద్ద లభించు పలు ఇతర గ్రంథాలు

* భగవద్గీత యథాతథము
* ఈశోపనిషత్తు
* సంపూర్ణ శ్రీమద్భాగవతము (18 సంపుటములు)
* శ్రీ చైతన్య చరితామృతము (9 సంపుటములు)
* భక్తి రసామృతము
* కుంతీ మహారాణి ఉపదేశములు
* ఉత్తమ ప్రశ్నలు ఉత్తమ సమాధానాలు
* గ్రహాంతర సులభ యానం
* కృష్ణ చైతన్యమే సర్వోత్తమ యోగము
* ప్రకృతి నియమాలు
* జీవం నుండి జీవం
* రాజ విద్య
* యోగ పరిపూర్ణత
* జనన మరణాలకు అతీతంగా
* పునరావృత్తి
* కృష్ణ చైతన్య సాధన
* సనాతన ధర్మం
* హరే కృష్ణ సవాల్
* శ్రీ చైతన్య మహాప్రభు బోధామృతము
* ద్వితీయ అవకాశము
* కృష్ణ చైతన్యము అద్వితీయ వరప్రసాదము
* ఐక్యు, ఈక్యు, ఎస్క్యు (IQ, EQ, SQ)

పై పుస్తకాలను కావాలనుకున్న వారు క్రింది దూరవాణి సంఖ్యను సంప్రదించిగాని లేదా QR కోడ్‌ను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు.



9133107700

YES! I WISH TO SUBSCRIBE TO "HARE KRISHNA VANI" TELUGU MAGAZINE

Date: ______

| TICK | TERM | NO. OF ISSUES | PRICE (₹) |
|---|---|---|---|
| ☐ | 1 year | 12 | 300 |

**Please fill the form in CAPITAL LETTERS**

Name: ______

Address: ______

Pin Code: ☐☐☐☐☐☐

Mobile: ______ Ph. (Res.): ______

Email: ______

**If Cheque/DD, make your payment in favour of "HARE KRISHNA MOVEMENT HYDERABAD VANI"**

Payment Option: ☐ Paytm No. - **9133107700**

**or scan this code**

☐ DD/Cheque No. ______ Bank: ______

for ₹: ______ (In words ₹): ______

YOU MAY ALSO SUBSCRIBE THROUGH | CALL us / Whatsapp No. 91331 07700 | E-mail harekrishnavani@gmail.com

H.No. 8-2-684/250, Road # 12, MLA Colony, Banjara Hills, Hyderabad - 500034, Telangana

Follow us on: www.facebook.com/HareKrishnaMovementHyderabad

# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గల హరే కృష్ణ మూవ్‌మెంట్ కేంద్రాలు

**స్వయంభు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రం**
**శ్రీ నితాయ్ గౌరాంగ మందిరము**
హరే కృష్ణ మూవ్‌మెంట్, N.B.T. నగర్, MLA కాలని,
రోడ్ నెం. 12, బంజారా హిల్స్,
హైదరాబాదు - 500034, తెలంగాణ.
ఫోన్: 040-23326999 / 93917 72355

**శ్రీ రాధా శ్యామసుందర్ మందిరము**
హరే కృష్ణ మూవ్‌మెంట్,
కపిల తీర్థం రోడ్, నంది సర్కిల్,
తిరుపతి - 517501, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 81849 13970 / 9396935229

**శ్రీ నితాయ్ గౌరాంగ మందిరము**
హరే కృష్ణ మూవ్‌మెంట్, ప్లాట్ నెం. 212, డబల్ రోడ్,
MVP కాలని, సెక్టార్ 4,
విశాఖపట్నం - 530017, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 0891-2705295 / 96666 11108

**శ్రీ నితాయ్ గౌరాంగ మందిరము**
హరే కృష్ణ మూవ్‌మెంట్, ప్లాట్ నెం. 24,
డోర్ నెం. 40-9-89,
సాయి నగర్, బెంజ్ సర్కిల్ దగ్గర,
విజయవాడ - 520008, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 93425 25862

## వైష్ణవ ఉత్సవాలు

**అక్టోబర్ 2017**

| | | |
|---|---|---|
| 1 | ఆదివారం | పాశాంకుశ ఏకాదశి |
| 1 | ఆదివారం | శ్రీల రఘునాథ దాసుల తిరోభావం |
| 2 | సోమవారం | శ్రీల రఘునాథ భట్టుల తిరోభావం |
| 5 | గురువారం | నాల్గవ చాతుర్మాసం ప్రారంభం |
| 5 | గురువారం | కార్తీక మాసం ప్రారంభం |
| 10 | మంగళవారం | శ్రీల నరోత్తమ దాసుల తిరోభావం |
| 13 | శుక్రవారం | రాధా కుండ ఆవిర్భావం |
| 15 | ఆదివారం | రమ ఏకాదశి |
| 19 | గురువారం | దీపావళి |
| 20 | శుక్రవారం | గోవర్ధన పూజ, గో పూజ |
| 23 | సోమవారం | శ్రీల ప్రభుపాద తిరోభావం |
| 31 | మంగళవారం | ఉత్థాన ఏకాదశి |
| 31 | మంగళవారం | శ్రీల గౌర కిషోర దాస బాబాజి తిరోభావం |

HARE KRISHNA VANI, Vol. 1 Issue 5 October 2017. RNI Title Code: TELTEL01812




**Hare Krishna Movement-Hyderabad**
(Serving the mission of His Divine Grace A.C.Bhaktivedanta Swami Prabhupada)
Swayambhu Sri Lakshmi Narasimha Swamy Kshetram,
Hare Krishna Hill, Road # 12, Banjara Hills, Hyderabad - 34, Ph: 9391772355
E-mail: harekrishnavani@gmail.com ; www.facebook.com/HareKrishnaMovementHyderabad